# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఫిబ్రవరి 19, 2003

11వ శా. స. X స. వాల్యూం -- I నంబరు -- 2

శక సంవత్సరము - 1924, మాఘం - 30

**WEDNESDAY, THE 19th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- I No. - 2**

30 - MAGH , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )

## బుధవారము, ఫిబ్రవరి 19, 2003

## సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

**19.2.03**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సంతాప ప్రతిపాదన
7. ప్రకటన

శాసన సభ్యులు శ్రీ కృష్ణారావును హైదరాబాదు కారాగారమునకు తరలించుట గురించి

8. సభాసమక్షంలో ఉంచిన పత్రము

9. గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

----

## సభా కార్యక్రమము

MADAM SPEAKER: I have receivedAdjournment Motion given notice of by Sri M.Buddha Prasad and others regarding construction of bridge at Puligadda - Penumudi on Coastal National Highway. I have received another Adjournment Motion. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding diversion of originally planned coastal National Highway from Razole to Ongole connecting N.H.5 to different route resulting inconvenience to the public of that area. They have been disallowed.

శ్రీ ఎం .బుద్ధ ప్రసాద్(అవనిగడ్డ): అధ్యక్షా, చాలా ఇంపార్టెంటు ఇస్యూ

మేడమ్ స్పీకర్: ప్రసాద్‌గారు ఇంకో ఫామ్‌లో రండి నేను ఎలౌ చేస్తాను.

(INTERRUPTIONS)

SRI K.R.SURESH REDDY(Balkonda): It is a very important issue.

MADAM SPEAKER: If you come in another form, I will definitely allow you to discuss.

SRI K.R.SURESH REDDY: We always go by whatever you say.

(INTERRUPTIONS)

మేడమ్ స్పీకర్: మీ ప్రయారిటీస్ మీకు ఉన్నాయి కదా? మీ ప్రయారిటీస్ ప్రకారంగా 304 ఎప్పుడు వస్తుందో అప్పుడు ఇవ్వండి, నేను ఎలౌ చేస్తాను, ఈ నాడు 304 ఫినిష్ చేసుకోండి, టుమారో యువిల్ గెట్ ఆపర్ట్యూనిటి.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ప్రభుత్వ ఆసుపత్రులలో రేడియోలజిస్టు పదవుల భర్తీ

ప్రశ్న నెం .11 ( 6334)

సర్వశ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి (తంబళ్లపల్లి), ఎ. వివేకానందరెడ్డి(నెల్లూరు), ఎ.రామనారాయణరెడ్డి (రాపూరు)– గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) స్కానింగ్ పరికరాలను తగువిధంగా నిర్వహించడానికి ప్రభుత్వ అసుపత్రులలో రేడియోలాజిస్టులు లేని మాట వాస్తవమేనా:

ఆ) అయితే స్కానింగ్ యంత్రాలను నిర్వహించడానికి జిల్లా వారిగా ఖాళీగా వున్న రేడియోలాజిస్టుల పదవులు ఎన్ని?

ఇ) పదరు ఖాళీ పదవులను భర్తీచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):**

అ మరియు ఆ) జిల్లా ఆసుపత్రులలో 16 సివిల్ సర్జన్ స్పె షలిస్టులు (రేడియోలాజి) పదవులు, భోదనా ఆసుపత్రులలో 4 రేడియోలజీ ప్రొఫెసర్ల పదవులు, 12 రేడియోలాజి అసోషియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా వున్నాయి

ఇ) శాఖపరంగా పదోన్నతి సంఘాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సివిల్ సర్జన్ పోస్టులు (రేడియోలజి) భర్తీచేసేందుకు చర్య తీసుకోవడం జరుగుతున్నది. అయితే రేడియోలజి ప్రొఫెసర్లు, అసోషియేట్ ప్రొఫెసర్లకు సంబంధించిన కేసు గౌరవ సుప్రీం కోర్టులో పెండింగులో వున్నది. ఈ విషయంలో తుది నిర్ణయం పెండింగులో ఉండగా, ఈ పదవులను భర్తీచేయడానికి ప్రభుత్వాన్ని అనుమతించేందుకు గౌరవ సుప్రీం కోర్టులో ఒక తాత్కాలిక దరఖాస్తును దాఖలు చేయడం జరిగింది.

అదే విధంగా జిల్లాల వారిగా ఖాళీలు ఎక్కడ ఉన్నాయని గౌరవ సభ్యులు అడిగారు, ఎపివిపి ఆసుపత్రులలో అయితే 16 జిల్లాలో పదవులు ఖాళీగా ఉన్నాయి. అవి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, అనకాపల్లి , గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, మహబూబ్‌నగర్, కరీంమ్‌నగర్, రంగారెడ్డి, వరంగల్, అదిలాబాద్, నల్గొండ, నిజామాబాద్, మెదక్. అదే విధంగా టీచింగ్ ఆసుపత్రులలో ఖాళీలు, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైద్రాబాద్‌లో ప్రొఫెసర్ పోస్టు ఒకటి, అసోసియేట్ ప్రొఫెసర్సు రెండు పోస్టులు, గాంధీ మెడికల్ కాలేజి, హైద్రాబాదులో అసోసియేట్ ప్రొఫెసర్సు రెండు పోస్టులు, ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్టణం, ప్రొఫెసర్ పోస్టులు రెండు, అసోసియేట్ ప్రొఫెసర్సు రెండు పోస్టులు, గుంటూరు మెడికల్ కాలేజిలో ప్రొఫెసర్ పోస్టు ఒకటి, రెండు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, గవర్నమెంటు మెడికల్ కాలేజి, అనంతపురంలో ఒక అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టు, కర్నూలు మెడికల్ కాలేజిలో రెండు అసోసియేట్ ప్రొఫెసర్సు పోస్టులు, అదే విధంగా సిద్దార్ధా మెడికల్ కాలేజి, విజయవాడలో ఒక అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి:అధ్యక్షా, ఈ స్కానింగ్, ఎక్స్‌రే మిషన్సు ఈ మధ్య కాలంలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి తెప్పించడం జరిగింది. మా జిల్లాలో అయితే నెల్లూరు హెడ్ క్వార్టర్సులో ఉండే మెటర్నీటి ఆసుపత్రి, జూబిలి ఆసుపత్రికి 7 సంవత్సరాలకు పూర్వమే స్కానింగ్ మిషన్ వచ్చింది, తరువాత అల్ట్రా సౌండ్ మిషన్ వచ్చింది. అవి వచ్చిన తరువాత కూడా కనీసం టెక్నీషియన్సు లేరు. అదే విధంగా, కావాలి, గూడూరు, నెల్లూరు ఆసుపత్రులు నేషనల్ హైవే మీద ఉన్నాయి. అక్కడ ఎక్కువ యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. వారిలో ఎక్కువ మంది బిలో పావర్టీలైన్ మీద ఉన్న వాళ్లే ఉన్నారు. బయట స్కానింగ్ మిషన్ కోసం పోవాలంటే కనీసం 500 నుంచి 800 రూపాయలు ఖర్చు అవుతున్నది. వాటిని అరికట్టాలి, అక్కడ ఉండేటటువంటి డాక్టర్సు ఆబిస్ట్రెట్రిక్ మరియు గైనిక్ కేసులలో కొద్దిగా అప్పుడప్పుడు తీస్తున్నారు. అయినా కూడా వాడని దానికి వస్తువులు చెడిపోతున్నాయి. దానికి కారణం ఏమిటని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉన్న డాక్టర్సుకు ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఆర్డర్సు ఇచ్చారా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రంలో టెక్నీషియన్సు పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి. ఎప్పటి లోపల భర్తీ చేస్తారు? అల్ట్రాసౌండ్, స్కానింగ్, ఎక్స్‌రే మిషన్సు ఉంచుకొని లాభం ఏమిటి అని మీ ద్వారా వారిని అడుగుతున్నాను. ఈ స్కానింగ్ మిషన్సులో వాడకుండానేఅప్పుడప్పుడు రిపేర్సు వస్తున్నాయి, వాటి కోసం కేటాయించిన ఫిల్మిం కనపడడం లేదు ఆసుపత్రులలో అది మీ దృష్టికి వచ్చిందా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 16 జిల్లాల గురించి చెప్పారు. ఇంచుమించుగా కోస్తా జిల్లాలు, తెలంగాణా ప్రాంత జిల్లాలు అన్నీ కూడా చెప్పడం జరిగింది. 16 పోస్టులు భర్తీ చేయడానికి అలాగే 4 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయడానికి డిపార్టుమెంటల్ ప్రొమోషన్సు కమిటీ వేశాము వాళ్లు చేస్తారని అంటున్నారు. ఎప్పుడు ఈ ప్రమోషన్ కమిటి వేయడం జరిగింది. ఎప్పటి లోపల ఈ యొక్క పోస్టులు అన్నీ భర్తీ చేస్తారు? కోస్తా జిల్లా కేంద్రాలలోనే కాకుండా ఈ ఎక్విప్‌మెంటు కమ్యునిటి హెల్ సెంటర్సు ప్రతి నియోజకవర్గం హెడ్ క్వార్టర్సులో కూడా ఒక హెల్త్ సెంటర్సు పెట్టడం జరిగింది. వాటిలో కూడా ఎక్స్‌రే మిషన్సు ఉన్నాయి, టెక్నీషియన్సు లేక ఎక్‌రే మిషన్సు వాడకుండా అట్లాగే ఉన్నాయి. నా నియోజకవర్గంలో రాపూర్‌లో ఉన్నటువంటి కమ్యునిటి హెల్త్ సెంటర్లో కూడా ఈ పరిస్థితి వున్నది.

ఉ. 8.40

అక్కడున్న లోకల్ డాక్టర్ కూడా హాస్పిటల్లో ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నాడని హాస్పిటల్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగులో తెలుగు దేశం, కాంగ్రెసు ప్రతిపక్షాల వాళ్లంతా రిజల్యూషను పాస్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దాదాపు సంవత్సరం క్రితం అప్పుడు మంత్రిగా ఉన్న నాగం జనార్దనరెడ్డి గారికి కూడా రిప్రజెంట్ చేయడం జరిగింది. ఇప్పుడు మంత్రిగా ఉన్న శివప్రసాదరావు గారికి కూడా రిప్రజెంట్ చేయడం జరిగింది. ఇంతవరకూ ఆ డాక్టరు మీద ఏం చర్య తీసుకున్నారు? ఆ డాక్టరుకు బదులు వేరే డాక్టరును వేసే ఆలోచన ఉందా?

అలాగే మా నియోజకవర్గంలో తెలుగుగంగ ప్రాజెక్టులో 23 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. వాటిలో ఒక పిహెచ్‌సి కూడా ముంపుకు గురవుతోంది. కాబట్టి దానిని షిఫ్ట్ చేయాలని గతంలో ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి కూడా రిప్రజెంట్ చేశాము. తప్పనిసరిగా కొత్తది ఇస్తామని వారు హామీ ఇచ్చారు. కాబట్టి దానిని కూడా మంత్రి గారు ఆలోచించి, ముంపుకు గురవుతున్న ఆ పిహెచ్‌సిని ఆ గ్రామం నుంచి తరలించి, రాచూరు గ్రామంలో రిహాబిలిటేషను సెంటరులో ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

డా. కె. గణపతిరావు(పునుకూరు) :- అధ్యక్షా, వైజాగ్ కెజిహెచ్‌లో 24 మంది కార్డియాలజిస్టు పోస్టులు ఉంటే 3-4 మంది స్పెషలిస్టులు పని చేస్తున్నారు. మిగిలినవాళ్లు గైనకాలజిస్టులు, డెర్మటాలజిస్టులు. ఆ రకమైన విధానం ఉంటే ఉత్తరాంధ్రలో పేద ప్రజానీకం కేజిహెచ్ సదుపాయాలను వినియోగించుకోలేకపోతున్నారు. దయచేసి ఆరోగ్య శాఖామంత్రి గారిని కోరేదేమిటంటే, ఆ పోస్టులను కనీసం మెడికల్ ఎండి, స్పెషలిస్టులతోనైనా భర్తీ చేయాలని కోరుతున్నాను. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో కూడా గైనకాలజిస్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా నింపాలని కోరుతున్నాను. అలాగే ఎక్విప్‌మెంటు ఇస్తున్నారు. ఒక సంవత్సరం వారంటీతో వాటిని కొనడం వల్ల , అవి పనిచేసే విధానం లేక ఆగిపోతున్నాయి. కాబట్టి వాటిని 5 లేక 7 సంవత్సరాల వారంటీతో కొనుగోలు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రేంసింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, ఇది వాస్తవం. నేను డీప్‌గా వెళ్లకుండా అడుగుతున్నాను. హైదరాబాదు నగరంలో ఉస్మానియా హాస్పిటల్ లో మోడరన్ ఎక్విప్‌మెంటుతో మెషిన్స్ ఉన్నాయి. కాని వాటిని సంవత్సరాల తరబడి వాడటం లేదు. దానికి కారణం కార్పొరేట్ హాస్పిటల్ డాక్టర్సు కుమ్మక్కై ఉన్నారు. దయచేసి సరైన పద్ధతిలో డాక్టర్సును పెడితే, ఆ మెషిన్సును వాడుకోవచ్చు. అలాగే ఎమ్మెల్యేలను హాస్పిటల్ డెవలప్ కమిటీలలో మెంబర్సుగా వేస్తారా?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- అధ్యక్షా, మంత్రి గారిని మీ ద్వారా అడిగేది, 16 జిల్లాలలో రేడియాలజిస్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిలో మా ఖమ్మం జిల్లా పేరు లేదు. మా భద్రాచలంలో జిల్లా నలుమూలల నుంచి గిరిజనులు, వేలాది ఇతర పేదలు వస్తారు. 1997లో అక్కడ స్కానింగ్ యంత్రం ఇచ్చారు. అప్పటి నుంచి రేడియాలజిస్టు లేకపోవడం వల్ల అది మూతపడే పరిస్థితి ఉంది. ఖమ్మం పోవాలంటే మారుమూల ప్రాంతాల వారు 200 లేక 300 కిలోమీటర్లు పోయి శ్కానింగు తీయించుకోవాలంటే చాలా ఇబ్బంది అవుతోంది. 1997లో ఏర్పాటు చేసిన శ్కానింగు యంత్రానికి రేడియాలజిస్టు పోస్టును భర్తీ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. నర్రేకల్ నియోజకవర్గ కేంద్రంలో 3 ఏళ్లనాడు అప్పటి గౌ. ముఖ్యమంత్రి గారు స్కానింగు ఏర్పాటు చేశారు. అక్కడి పోస్టు కూడా వేకెంటుగా ఉంది. భద్రాచలం ఏజెన్సీ హాస్పిటల్‌లో ఆప్తాల్మాలజిస్టు గానీ, ఇఎన్‌టి డాక్టరు గానీ, ఆర్థోపెడిక్ డాక్టరు గానీ ఈ పోస్టులన్నీ భర్తీ కాకుండా వేకెంట్‌గా ఉన్నాయి. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) :- మేడమ్ స్పీకర్, మంత్రి గారు సమాధానమిస్తూ 16 జిల్లాలలో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. హైదరాబాదులో అతి పెద్ద హాస్పిటల్స్ ఉస్మానియాలో , గాంధీలో కూడా వేకెన్సీలున్నాయని మంత్రి గారంటున్నారు. అంతకు ముందు నాగం జనార్ధనరెడ్డి గారు మంత్రిగా ఉన్నపుడు సి.టి. స్కానింగు పెట్టించారు. దురదృష్టవశాత్తు, దానిని ఇప్పటివరకూ వాడటం లేదు. ప్రేం సింగ్ గారు చెప్పినట్లు , సిటి స్కానింగు విషయంలో ప్రైవేటు వాళ్లతో కుమ్మక్కు కావడం వల్ల, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రోగులు సైతం రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు బిల్లు కట్టవలసి వస్తున్నది. కాబట్టి మంత్రి గారిని కోరేది, ఎం అండ్ జె కేన్సర్ హాస్పిటల్ లో కూడా ఇదే ప్రాబ్లెం ఉంది. నీలోఫర్‌లోనూ, నాంపల్లిలోనూ కూడా ఇదే ప్రాబ్లెం ఉంది. దీనిని అధిగమించడానికి ఈ వేకెన్సీలను ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? ప్రత్యేకంగా హైదరాబాదు సిటీలో ఉస్మానియా, గాంధీ హాస్పిటల్సుకి దూర ప్రాంతాల నుంచి వస్తూవుంటారు. రాష్ట్రం నలు మూలల నుంచి వస్తారు. కాబట్టి ఈ హాస్పిటల్సులో ప్రత్యేకంగా ఉస్మానియాలో రేడియాలజిస్టు, యూరాలజిస్టు, కార్డియాలజిస్టుల పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

డా. జి. ఉమ (తెనాలి):- అధ్యక్షా, వ్యాధి నిర్ధారణకి స్కానర్సు, రేడియాలజిస్టుల అవసరం ఎంతో ఉంది. ఈ వేకెన్సీలు ఎక్కడెక్కడున్నాయో ముఖ్యంగా పట్టణాలలో ఉండటం కోసం ఇతర స్పెషలిస్టులకు సంబంధించిన వారు రేడియాలజిస్టు పోస్టులలో ఉంటున్నారు. కమిటీ నిర్ణయం చేసే వరకూ, కాంట్రాక్టు బేసిస్‌లో రేడియాలజిస్టులను త్వరగా భర్తీ చేస్తే వ్యాధి నిర్ధారణ చేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే శ్కానర్సును నూతనంగా నిర్మించిన భవనాలకు ఇచ్చారు. తెనాలిలో శ్కానరును ఇచ్చినప్పటికీ ఇన్‌స్టాల్ చేయడానికి కంపెనీ వాళ్లు అన్ని జిల్లాలకు ఒకేసారి వస్తారని కొన్ని నెలలుగా అక్కడ పెట్టి ఉంచారు. అనేకసార్లు హాస్పిటల్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగ్సులో చెప్పడం జరిగింది. తగిన చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. ఈ విషయంలో మంత్రి గారు తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, ఈ విషయంలో రెండు విభాగాలున్నాయి. రేడియాలజిస్ట్‌లు మరియు రేడియాలజీ టెక్నీషియన్సు. మంత్రి గారు చెప్పేది, 16 జిల్లాలలో ఖాళీలున్నాయని అన్నారు. ఏ ఖాళీలు? ప్రొఫెసర్సా, అసిస్టెంట్ ప్రొఫెసర్సా? రేడియాలజీ టెక్నీషియన్సా? విభజన చెప్పాలి. ఏది ఏమయినా, ఈ 16 జిల్లాలతో బాటు చిత్తూరు జిల్లా హాస్పిటల్లో కూడా ఖాళీలున్నాయని అంటున్నారు. చాలా మంది డాక్టర్సు రేడియాలజీ కోర్సు, డిప్లమా చేసినవాళ్లు ఉన్నారు. కాంట్రాక్టు బేసిస్‌లో ఆ డాక్టర్సును, నర్సులను, టెక్నీషియెన్సును తీసుకునే పరిస్థితి ఉంది. ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు మంత్రి గారు ఎందుకు ముందుకు రావడం లేదు? కండెన్సెడ్ కోర్సెల్లాగా ఒకే సబ్జెక్ట్ లో టెక్నీషియన్సును తయారు చేయడానికి అవకాశం ఉంది. ఆ విధంగా టెక్నీషియన్సుకి ట్రైనింగు 6 నెలలో, 3 నెలలో చాలు. రేడియాలజిస్టు ప్లాంటును ఆపరేట్ చేయడానికి టెక్నీషియన్సును తయారు చేయడానికి టెంపరరీ బేసిస్‌లోనైనా కాంట్రాక్టు పద్ధతిలో వారిని తయారు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) :- అధ్యక్షా, మీద్వారా మంత్రి గారిని కోరేది, 30 పడకల ఆసుపత్రులున్న జిల్లా కేంద్రాలైన శ్రీకాకుళం, విజయనగరం వంటి చోట్ల ఎక్స్‌రే ప్లాంట్సును పంపించారు. వాటి ఒక్కొక్కదాని కాస్టు రూ.20 లక్షలంటున్నారు. 8 మాసాలు అక్కడ ఉంచి, సీలు కూడా ఓపెన్ చేయకుండా మళ్లీ రిటరన్ తీసుకుపోయారు. మళ్లీ ఇప్పటివరకూ తేలేదు. ఎరెక్టు చేయలేదు. మరి 9 మాసాలు ఉంచి ఎందుకు తీసుకుపోయారో తెలియదు. వెనుకబడిన జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం లలో ఎక్స్‌రే ప్లాంట్సు అవసరం చాలా ఉంది. దయచేసి, ఎప్పటిలోగా వాటిని పంపించి మళ్లీ ఏర్పాటు చేస్తారు?

ఉ.8.50

SRI YOUNIS SULTAN(Khammam): Some of the hospitals are having more than 20-25 years old machines and every year due to maintenance problem, they are becoming defunct. I would like to know as to whether the Government has any proposal to have cut off date and replace the 10 year old machines. In Khammam District Hospital, there are two machines and many a time they are getting defunct because of maintenance problem. Madam Speaker, through you, I would like to ask the Hon'ble Minister as to whether there is any proposal with the Government for upgrading these machines.

డా. కోడెల శివ ప్రసాద రావుః అధ్యక్షా, గౌ.సభ్యులు దాదాపు పది మంది చాలా విషయాలు అడిగారు. ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్‌లో 16 వేకెన్సీలున్నాయి. అవన్నీ సివిల్ సర్జన్ పోస్టులే. వాటి కోసం ఈ నెల ఆరవ తేదీన డీపీసీ జరగవలసివుండింది. కాని అది ఈ నెలాఖరుకు వాయిదా పడింది. ఈ డీపీసీ అవగానే మరియు సుప్రీమ్ కోర్టులో పెండింగ్ వున్న ప్రమోషన్స్ కేసుకు సంబంధించి మేము కోరిన మేరకు సుప్రీమ్ కోర్టు నుండి మధ్యంతర వుత్తర్వులు రాగానే ప్రమోషన్లు వస్తాయి కాబట్టి అప్పుడు వాటిని ఫిలప్ చేస్తాము. ఇక రేడియాలజిస్టులనేవి డాక్టర్ పోస్టులు. ఎక్స్‌రే ప్లాంట్‌ను ఆపరేట్ చేసేవారు రేడియోగ్రాఫర్లు. అందులో ఫిల్ముల‌ను డెవలప్ చేసేవారు డార్క్ రూమ్ అసిస్టెంట్లు. ఇక అల్ట్రా సోనోగ్రఫీని నిర్వహించే వారిని సోనాలజిస్టు పేరుతో రేడియాలజిస్టులే నిర్వహిస్తారు. అల్ట్రా సౌండ్ ఎక్విప్‌మెంట్‌ను ఆపరేట్ చేయడానికి రేడియాలజిస్టులు లేని చోట్ల గ్యాప్ లేకుండా వుండేవిధంగ ఆ గైనకాలజిస్టులు/అబ్‌స్ట్రెటీషియన్ 3 లేదా 6 నెలల ట్రయినింగ్ ఇచ్చి వారితో నిర్వహించడం జరుగుతుంది. ఇది కంటిన్యువస్‌గా జరిగే విధానం. ఆవిధంగా ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ పరిధిలో 180 మందికి ఆవిధంగా ట్రయినింగ్ ఇచ్చాము. ఇక ప్రయిమరి హెల్త్ డైరెక్టరేట్‌లో వున్న ఎక్స్‌రే ప్లాంట్స్ 91. అందులో 68 పని చేస్తుండగా 23 పని చేయడం లేదు. అయితే అందులో ఒకటి మాత్రం రిపేరీలో వుండగా మిగిలిన వాటిని కండెమ్ చేసి కొత్తవాటిని సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నాము. ప్రయిమరి హెల్త్ డైరెక్టరేట్‌లో వున్న 78 రేడియోగ్రాఫర్ల పోస్టులకు గాను 12 ఖాళీలున్నాయి. డార్క్ రూమ్ అసిస్టెంటు పోస్టులు 86 కుగాను 19 ఖాళీలున్నాయి.ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్‌పరిధిలో ఎక్స్‌రే ప్లాంట్సు 356 వున్నాయి. అల్ట్రాసౌండ్ ఎక్విప్‌మెంట్స్ 95 వుండగా అందులో 10 మాత్రమే పని చేయడం లేదు. రేడియోగ్రాఫర్స్ పోస్టులు215 వుండగా అందులో 41 ఖాళీలున్నాయి. డార్క్ రూమ్ అసిస్టెంట్లు 209 కి గాను 100 ఖాళీలున్నాయి. డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని టీచింగ్ హాస్పిటల్స్‌లో 78 ఎక్స్‌రే ప్లాంట్స్‌కు గాను 48 పని చేస్తుండగా 30 పని చేయడం లేదు. 8 టీచింగ్ హాస్పిటల్స్ లోని అన్నిసీటీ స్కాన్స్ కూడా పని చేస్తున్నాయి. ఎక్కడ వేకెన్సీలున్నా వాటిని గ్యాప్ లేకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద ఫిలప్ చేసుకునే ఫ్లెక్సిబిలిటీని హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీలకు కల్పించడం జరిగింది.

ఇకపోతే కొన్ని చోట్ల స్పెషలిస్ట్ పోస్టులకు సంబంధించి మిస్-మ్యాచింగ్ జరిగిన మాట వాస్తవం. అంటే ఒక స్పెసలిస్ట్ వేకెన్సీలో ఇంకొక స్పెషలిస్ట్ వుండడం జరిగింది. అన్ని పోస్టులను ఫిలప్ చేసేటప్పుడు ఈ పొరపాటును సరిదిద్దడం జరుగుతుంది. ఇకపోతే డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసుకు సంబంధించిన విషయం మా

దృష్టికి వచ్చింది. దానిని అరికట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఎక్స్‌రే ఫిల్ముల సప్లయ్‌లో ఎటువంటి కొరతా లేదు. We are supplying films regularly.ఎక్కడైనా సమస్య వున్నట్లయితే స్పెసిఫిక్‌గా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MADAM SPEAKER: Question No.12 (5905(E) is postponed at the request of the Member.

## హైదరాబాదు నగరంలో చెత్తను తొలగించు కేంద్రాలు

ప్రశ్న నెం. 13(5971)

డా. కె. లక్ష్మణ్.(ముషీరాబాద్) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) హైదరాబాదు నగరంలోని చెత్తను తొలగించడంలో ప్రైవేటు కాంట్రాక్టర్లు విఫలమైన విషయం వాస్తవమేనా?
ఆ) అనేక చెత్తకుప్పలు కాలనీల మధ్యలో ఉన్నందున ప్రజల ఆరోగ్యం పాడవుతున్న విషయం వాస్తవమేనా?
ఇ) అనేక ఎంసిహెచ్ వాహనాలు నెంబర్ ప్లేట్లు లేకుండా నడుస్తున్న విషయం, ఆ వాహనాలు ఎలాంటి మూత లేకుండా బహిరంగంగా చెత్తను తీసుకెళుతున్న విషయం వాస్తవమేనా?
ఈ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలనా , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి( శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి):**

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) లేదండీ
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

డా. కె. లక్ష్మణ్: మేడమ్ స్పీకర్, ఇది చాలా అన్యాయం . గతంలో మున్సిపల్ మంత్రిగా వున్న ఫరూక్‌గారు కనీసం సగమైనా సత్యాలు చెప్పేవారు. కాని ప్రస్తుత మంత్రి మోహన్‌రెడ్డిగారు చాలా అన్యాయంగా అన్నింటికీ లేదంటూ దాటవేశారు. ఎంసిహెచ్ పరిధిలో దాదాపు ఏడు సర్కిల్స్, 55 వార్డులలోని చెత్త గంధంగూడ, ఆటోనగర్‌కు తరలించబడుతోంది. కాని ఈ చెత్త తరలింపులో అనేక అవకతవకలు, అవినీతి చోటు చేసుకోవడం తోపాటునగరమంతటా కాలుష్యం వెదజల్లబడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మేడమ్ స్పీకర్, నేను ఒకటే సూటిగా అడుగుతున్నాను. ఈ చెత్తను తరలించడంలో ప్రైవేటుగా ఎన్ని లారీలు ఎంగేజ్ చేశారు? కార్పోరేషన్ వెహికల్స్ ఎన్ని వున్నాయి? ప్రైవేటు లారీలు రోజుకు రెండు ట్రిపులు కొట్టాల్సి వుండగా ఒక ట్రిప్పు మాత్రమే కొట్టి కార్పోరేషన్‌కు తప్పుడు లెక్కలు చూపించి లక్షల రూపాయలు నష్టం తెస్తున్న విషయం వాస్తవం కాదా? అదే విధంగా శాస్త్రీయ పద్ధతుల్లో ల్యాండ్ ఫిల్ ద్వారా ఈ చెత్తను భూమి ఉపరితలంలో వేసి గ్రీనరీ డెవలప్ చేస్తామని గతంలో చెప్పారు. ఇంతవరకు దాన్ని అమలు చేయలేదు. ఈ చెత్తను నిర్మూలించడంలో ప్రైవేటైజేషన్ సిస్టం తీసుకొచ్చి దాదాపు 150 టన్నుల చెత్తను ప్రాసెస్ చేసి 50 టన్నుల బ్రికెట్స్ తయారు చేస్తామన్నారు. అది ఇంతవరకు చేయలేదు. ఈవిధంగా ప్రాసెస్ చేసి బ్రికెట్స్ తయారీకి అవసరమైన పవర్ ప్లాంటు ఏర్పాటు చేసి దాన్ని ఇప్పటికైనా తయారుచేస్తారా? గతంలో ఇంద్రసేనారెడ్డిగారు ఈ అంశాన్ని ప్రస్తావించినపుడు తమరి చొరవతో నగరంలోని కొంతమంది ఎంఎల్‌ఏలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి పదిహేను రోజులచెత్త డంపింగ్ యార్డ్స్‌ను వికేంద్రీకరించి లోపల 11 ప్రాంతాలలో ఈ చెత్తను డంపింగ్ చేయడానికి డంపింగ్ యార్డ్సును ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. కాని అది ఇంతవరకు అమలు జరుగలేదు. కాబట్టి దాన్ని ఎపుడు ఏర్పాటు చేస్తారు?

సిటీలోని చెత్తను తదితర వ్యర్థ పదార్థాలను పారవేయడానికి మూడు రకాలైన మూడు రంగులతో కూడినచెత్త కుండీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు, ఇది ఏమేరకు అమలు చేశారు?

శ్రీ బి. వి. మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎంసిహెచ్ పరిధిలోని శానిటేషన్‌కు సంబంధించి 75 శాతం ప్రైవేటుపరంగానూ, 25 శాతం ఎంసిహెచ్‌పరంగానూ చేయడం జరుగుతుంది. ప్రైవేటు ఏజన్సీలు 174 వున్నాయి. అందులో పగలు 147, రాత్రి 27 ఈ పనులలో పాల్గొంటున్నాయి. దాదాపు ఆరువేల మంది శానిటేషన్ పనులు చేస్తున్నారు. మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించి 2200 మంది శానిటేషన్ పని చేస్తున్నారు. 52 మంది శానిటేషన్ సూపర్‌వైజర్స్, ఏడుగురు అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్స్, చీఫ్ మెడికల్ ఆఫీసర్, అడిషనల్ కమీషనర్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. రాత్రి పూట పని చేసే 27 ఏజన్సీల పనులను పర్యవేక్షించడానికి ఎక్స్‌సర్వీస్‌మెన్ సేవలను కూడా వినియోగించుకోవడం జరుగుతున్నది.నగరంలోని దాదాపు 3800 చోట్ల నుండి 2200 మెట్రిక్ టన్నుల చెత్తనుతొలగించడం జరిగింది. అదేవిధంగా పగలు 2750 కిలోమీటర్లు, రాత్రి 250 కిలోమీటర్ల మేజర్ రోడ్లను ఈ శానిటేషన్ కింద కవర్ చేస్తున్నారు.
ఉ.9.00

ఈ విధంగా పెద్దఎత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నాము. దీనికి రు.60 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ప్రైవేటు కాంట్రాక్టర్లకు రు.20 కోట్లు, మునిసిపల్ కార్మికులకు రు.40 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతోంది. అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగారు. దాదాపు 50 లక్షల మంది జనాభా వున్న సిటీ ఇది. అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు వుండవచ్చు. దాదాపుగా 3000 కి.మీ. పొడవునా ప్రతి నిత్యమూ ఈ కార్యక్రమం చేపడుతున్నాము. ఈ కార్యక్రమం చాలా చక్కగా వుందని 'హడ్కో' సంస్థ వారు క్లీన్ సిటీ అవార్డును నాలుగు సార్లు ఇవ్వడం జరిగింది.

భారత దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన అనేక కార్పొరేషన్ల వారు వచ్చి చూసి వెళుతున్నారు. జైపూరు, అహమ్మదాబాదు, భిలాయ్, త్రివేండ్రమ్, ముంబయ్, ఢిల్లీ, పాట్నా కార్పొరేషన్ల వారు వచ్చి చూసి వెళుతున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి గారు వచ్చి మన దగ్గర అమలవుతున్న కార్యక్రమాన్ని మెచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎక్కడా అవినీతి కనపడదు.

నా దగ్గర వున్న సమాచారం ప్రకారం, దాదాపుగా ఇక్కడ 469 వెహికిల్స్ తిరుగుతున్నాయి. అందులో 361 సొంత వెహికిల్స్ కాగా, ప్రైవేటు వెహికిల్స్ 118 వున్నాయి. గతంలో లక్ష్మణ్ గారు చెప్పడం జరిగింది, వెంటనే నేను కమీషనర్ గారిని పిలిపించి మూడు సార్లు మీటింగ్స్ పెట్టి, సరిగ్గా పని చేయని నలుగురు కాంట్రాక్టర్లను తీసివేయడం జరిగింది. అదే విధంగా కాంట్రాక్టర్లు వర్కర్లకు డబ్బులు సరిగ్గా ఇవ్వడం లేదని లాస్ట్ టైమ్ లక్ష్మణ్ గారు నాకు చెబితే, భారత దేశంలో ఇంతకు ముందు ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా చెక్ రూపంలో అమౌంట్స్‌ను ఇచ్చే సిస్టమ్‌ను మన కార్పొరేషన్‌లో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ట్రాన్స్‌పరెన్సీ వుండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్నాము, అందుకనే మనకు చాలా మంచి పేరు వచ్చింది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)ః అధ్యక్షా, చప్పట్లు ఎందుకు కొడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. మొత్తం 469 వెహికిల్స్ వున్నాయని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారిని చెప్పమనండి. ఇంతకు ముందు ఇదే హౌజ్‌లో సబితా ఇంద్రారెడ్డి గారు, మేము ఇదే విషయాన్ని రెయిజ్ చేసినపుడు చెత్త ఎక్కడ వేయాలి అనే విషయంలో మీటింగ్స్ పెట్టాలంటే మీటింగ్స్ పెట్టారు. కాని మీటింగ్స్ పెడితే సరిపోతుందా, తరువాత పనేమైనా చేసారా ? 469 వెహికిల్స్ ఒక్కొక్కటి రోజుకి 6 ట్రిప్స్ చొప్పున మొత్తం 2700 ట్రిప్స్ అయ్యాయి. ఇన్ని ట్రిప్పుల చెత్త ఎక్కడ పోస్తున్నారు ?

దీనికోసం ప్లేసెస్ ఐడెంటిఫై చేస్తామని చెప్పారు, ఆ విధంగా చేసారా లేదా. హయత్‌నగర్‌లో చూస్తే అక్కడ ఎవరూ వుండే పరిస్థితి లేదు. మంత్రి గారిని అక్కడకు తీసుకెళితే, ముక్కు మూసుకుని వాంతి చేసుకుని వచ్చారు, ఆ విషయం అందరికీ తెలుసు. కాబట్టి ఆ చెత్తను తీసుకెళ్లి ఎక్కడ పోస్తున్నారు? 17 ప్లేసెస్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను తీసుకెళ్లి ఐడెంటిఫై చేస్తామని అన్నారు. ఆ ప్లేసెస్ సంగతి ఏమైంది ? ఆ ప్లేసెస్‌లో ఎందుకు డిస్పోజ్ చేయడం లేదు.

మేము అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము, మాకు క్లీన్ సిటీ అవార్డ్ వచ్చిందని అంటున్నారు. ప్రస్తుతం వున్న సెంట్రల్ సిస్టమ్‌ను డివైడ్ చేసి 17 ప్లేసెస్‌గా చేస్తామని చెప్పారు. ఆ ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేసారా లేదా ? లక్ష్మణ్ గారు అడిగిన దానికి మంత్రిగారు సమాధానమే చెప్పలేదు.

MADAM SPEAKER: He will get the answer.

శ్రీ డి.నాగేందర్ : అధ్యక్షా, మంత్రిగారు చాలా బాగా రీహార్సల్ చేసుకుని వస్తారు. మధ్యలో ఏదో పేపర్ వస్తే డిస్టర్బ్ అయిపోతారు.

మేడమ్ స్పీక ర్ : మీరు క్వశ్చన్ అడగండి, I am giving you the opportunity.

శ్రీ డి.నాగేందర్ : గార్బేజ్ విషయంలో గతంలో కూడా ఒక క్వశ్చన్ వచ్చింది. ఒక పవర్ ప్లాంట్‌ను పెడుతున్నామని, దానికి ఈ గార్బేజ్‌ను వాడతామని స్వయంగా మంత్రిగారే చెప్పారు. మరి పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసారా అనేది మంత్రి గారు చెప్పాలి. అదే విధంగా మేజర్ హాస్పిటల్స్, కార్పొరేట్ హాస్పిటల్స్ వాళ్ల డిస్పోజబుల్స్, గార్బేజ్‌ను ఎక్కడ పడితే అక్కడే వేసేస్తున్నారు. క్లీన్ సిటీ అవార్డ్ వచ్చింది మీరు చేసిన కష్టానికి కాదు, కార్పొరేషన్ చేసిన కష్టానికే కదా. మంత్రిగారిని అడిగితే, ఈ గార్బేజ్ విషయంలో 77% ప్రైవేటు వారికి ఇచ్చి చేస్తున్నామని చెప్పారు. నేను తమరి ద్వారా కోరేదేమంటే, 77% ప్రైవేటు వారికి ఇస్తున్నపుడు దానికి ఎంత ఖర్చు వచ్చిందో చెప్పమని కోరుతున్నాను.

అదే విధంగా 6000 మంది వర్కర్స్ వున్నారని చెబుతున్నారు. వారి విషయంలో మీరు సెక్యూరిటీ మెజర్స్ ఏమి తీసుకున్నారు ? వారు డే అండ్ నైట్ రోడ్ల మీద స్వీప్ చేస్తున్నారు. వారికి కావలసిన సెక్యూరిటీ మెజర్స్ తీసుకున్నారా లేదా. ఎన్నో యాక్సిడెంట్స్ అవుతుంటాయి రోడ్ల మీద.

మేడమ్ స్పీకర్ : మీరు క్వశ్చన్ వేయండి.

SRI D.NAGENDER: It is very relevant. I am not deviating. మీరు ప్రిపేర్ అయి వచ్చిందే చెప్పకండి, ఈ గార్బేజ్ షిఫ్టింగ్ విషయంలో ఏమి చేసారో చెప్పండి.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : ఇంతకు ముందు గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు లేవనెత్తిన విషయాలు వాస్తవం, నేను ఒప్పుకుంటున్నాను. మేము కొన్ని సైట్స్ చూస్తున్నాము, పెద్ద సైట్ కావాలని అన్వేషిస్తున్నాము కాబట్టి కొంచం ఆలస్యం అవుతోంది, దాని మీద త్వరలోనే అంటే ఒక నెల రోజులలోపునే క్షుణ్ణంగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటాము. త్వరలోనే ప్లేసెస్‌ను నిర్ణయించబోతున్నాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : గతంలో మంత్రిగారు 17 ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేసారు.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : చేసారు కాని, అక్కడ పరిస్థితులను గురించి కొంచం ఆలోచించుకుని మంచి ప్లేసెస్‌ను సెలక్ట్ చేద్దామని అనుకుంటున్నాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఎక్రాస్ ది టేబుల్ కూర్చుని ఇంతకు ముందు ఐడెంటిఫై చేసారు.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అది వాస్తవం, దాని గురించే కొంచం ఆలోచిస్తున్నాము. ఒక నెల రోజుల లోపల మిమ్మల్ని కూడా పిలిపించి డిసైడ్ చేస్తాము. మరి గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అడిగారు, తప్పు చేసిన నలుగురు కాంట్రాక్టర్లను తీసివేయడం జరిగింది. ట్రాన్స్‌పరెన్సీ వుండాలనే ఉద్దేశ్యంతో డబ్బు రూపంలో వారికి ఇవ్వకుండా చెక్ రూపంలో ఇస్తున్నాము. అందువల్ల ఎవరు ఏమి చేసినా తెలిసిపోతుంది. మన దగ్గర కార్యక్రమాలు చాలా చక్కగా జరుగుతున్నాయని బయట వ్యక్తులు వచ్చి చూసి మెచ్చుకుంటున్నారు. దాదాపు 50 లక్షల మంది జనాభా వున్న ఈ ట్విన్ సిటీస్‌లో చిన్న చిన్న లోపాలు వుంటాయి. 100% కరెక్ట్‌గా వుందని నేను అనడం లేదు. ప్రైవేటు పనివారికి రు.20 కోట్లు, మునిసిపల్ కార్మికులకు రు.40 కోట్లు ఖర్చు పెడుతున్నామని మీ ద్వారా నాగేందర్ గారికి తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI(Charminar): I would like to thank the Hon'ble Minister for saying that MCH is working very nicely. I would like to say that the Standing Committee is being controlled by MIM and Congress. I would like to know as to how many times garbage is being lifted in twin cities. Secondly, the Hon'ble Minister while he was Minister for Municipal Administration 4,5 years ago, had mentioned that Australian technology and Netherlands technology will be used to dispose of the garbage. Madam Speaker, through you I request the Hon'ble Minister to reply to this.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం గురించి తప్పకుండా ఆలోచిస్తామని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

MADAM SPEAKER: Question No.14(5995) is postponed at the request of the Member.

## స్త్రీలలో అక్షరాస్యతను పెంపొందించుటకు చర్యలు

ప్రశ్న నెం.15(6297-ఎస్)

సర్వశ్రీ కె.వెంకటరెడ్డి(నల్గొండ), ఆనం వివేకానంద రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి - గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా :

అ) ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలలో అక్షరాస్యతను అధికం చేయడానికి వివిధ చర్యలు తీసుకుంటున్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే ఈ విషయంలో ఒక నిపుణుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేసిన విషయం కూడా వాస్తవమేనా ?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి (శ్రీ ఎం . వెంకటేశ్వర రావు):**

అ)	అవునండి. ప్రభుత్వం రాష్ట్రంలో అక్షరాస్యతను అధికం చేయడానికి " అక్షర సంక్రాంతి" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నది. అక్షర సంక్రాంతి కార్యక్రమం మొదటి దశలో మహిళా స్వయం సహాయ గ్రూప్‌లపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ మహిళా అక్షరాస్యతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడమైంది. రెండవ మూడవ దశలలో కూడా ఎక్కువ భాగం మహిళలే నమోదయ్యారు.

<u>మొదటి దశ :</u>

| | | |
|---|---|---|
| మొత్తం నమోదయిన వారు | ... | 5323064 |
| మహిళలు | ... | 4411118 |
| మహిళల నమోదు | ... | 82.87 శాతం |

<u>రెండవ దశ :</u>

| | | |
|---|---|---|
| మొత్తం నమోదయిన వారు | ... | 3822731 |
| మహిళలు | ... | 2576332 |
| మహిళల నమోదు | ... | 67.39 శాతం |

<u>మూడవ దశ :</u>

| | | |
|---|---|---|
| మొత్తం నమోదయిన వారు | ... | 2691645 |
| మహిళలు | ... | 1776502 |
| మహిళల నమోదు | ... | 66 శాతం |

(ఆ)	మహిళల అక్షరాస్యతపై ప్రత్యేకమైన అధ్యయన కమిటీ ఏదీ లేదు. అయితే 2005 నాటికి 95 శాతం అక్షరాస్యతను సాధించడానికి వీలుగా ప్రక్రియ, విధాన రచన, దాని అమలులో సూచనలను ఇవ్వడానికి ప్రముఖ విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, పరిపాలకులు, సామాజిక కార్యకర్తలు, ఎన్.జి.ఒ.ల ప్రతినిధులతో కూడిన " ఎడ్యుకేషన్ ఫర్ ఆల్" అనే మిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఉ. 9.10

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, ఈనాడు మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో అక్షర సంక్రాంతి అన్నారు. మిగతా సంక్రాంతులు, పండుగలు, అక్షర పండుగలు, వయోజన విద్య – ఈ స్కీములన్నీ రద్దయిపోయినట్టుగా మేము అనుకోవాలా అని అడుగుతున్నాను. అదేవిధంగా మొదటి దశలో 82.87 పర్సెంట్, రెండవ దశలో 67.39 శాతం అన్నారు. మూడవ దశ వచ్చేసరికి 66 శాతం వచ్చింది. ఈ పర్సెంటేజ్ చూస్తుంటే మహిళల నమోదు కార్యక్రమం మొదటి దశ నుంచి మూడవ దశలోకి వచ్చేసరికి తగ్గిపోయింది. దీనికి కారణాలు ఏమిటని తమద్వారా అడుగుతున్నాను. అక్షరాస్యత పెరిగిందని చెప్పడానికి సరైన ప్రమాణాలు వుండవలసిన అవసరం ఉంది. అలాంటి ప్రమాణాలను మీరు ఏమైనా పాటిస్తున్నారా? కేవలం సంతకం చేయడం వస్తేనే అక్షరాస్య తను సాధించామన్న భావం మీలో ఉందనే నేను అభిప్రాయపడుతున్నాను. అంతేకాదు, గతంలో 25 సంవత్సరాల క్రితం వుండిన నైట్ స్కూల్స్ నేడు లేకుండా పోయాయి. 12 సంవత్సరాల క్రితం రామారావుగారి హయాములో తీసుకొన్న మెజర్స్‌వల్ల మనం ఎంతో అభివృద్ధిని సాధించాం . అలాంటి దానిని కూడా మనం ఈనాడు పూర్తి చేసుకోలేకపోయాం. టెక్నాలజీ ఇంప్రూవ్ అయిన తరువాత కూడా అక్షరాస్యత ఎందుకు వృద్ధి కావడంలేదని నేను అడుగుతున్నాను. అంతేకాక గతంలో ఈ అడ్వర్‌టైజ్‌మెంట్లుగాని, జాతరలుగాని లేనటువంటి రోజులలో రిజల్ట్స్ బాగా వచ్చాయి. ఈరోజు కూడా సెంట్రల్ గవర్నమెంట్ టార్గెట్స్, స్టేట్ గవర్నమెంట్ టార్గెట్స్ పెట్టి ఇదొక టార్గెట్ల ప్రోగామ్‌గా మారిపోయింది. అంతేకాని పర్సెంటేజ్ ఎంత వుంటోందనేది మీరు క్యాలిక్యులేట్ చేయడం లేదు. మీరు కేవలం అధికారులు ఇచ్చిన క్యాలిక్యులేషన్స్‌నే చెపుతున్నారు తప్ప సరైన క్యాలిక్యులేషన్స్ దీనిలో లేవు. అదేవిధంగా ఈనాడు గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చింది, ఇంటర్నెట్ సౌకర్యం వచ్చింది, అయినా ఏమీ

జరగడంలేదు.  ముఖ్యంగా ఈనాడు జన్మభూమి కార్యక్రమం అంటున్నారు, మైక్రో ప్లానింగ్ అంటున్నారు, మధ్యాన్న భోజన పథకం పెట్టి వారిని వంటలు వండమంటున్నారు. ఒక వైపు ఓటర్స్ లిస్ట్ వారితో చేయిస్తున్నారు, వారితో వంటలు వండిస్తున్నారు....

మేడమ్ స్పీకర్ : ఇవన్నీ డిమాండ్‌లో మాట్లాడండి.....

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : ఓ.కె. కాని నేను చెప్పేది ఏమిటంటే ఒకవైపు ఓటర్స్ లిస్ట్ తయారు చేయడంవంటి పనుల భారం అధికారులపై పెడితే వారుదానితోనే సతమతమౌతోంటే మహిళలకు కూడా పాఠాలు చెప్పమంటే ఏవిధంగా ఇన్ని పనులు చేయగలుగుతారు? మహిళా సంఘాలను, డ్వాక్రా గ్రూపులను మాత్రం ఇందులో ఇన్‌వాల్వ్ చేయాలని కోరుతున్నాను. మనం వాస్తవాలను, వైఫల్యాలను ఒప్పుకొంటేనే విజయాలను సాధించగలుగుతాము తప్ప వాస్తవాలను ఒప్పుకోకపోతే, వైఫల్యాలను కప్పిపుచ్చుకొంటే విజయాలను సాధించలేము. అందుకే ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. లు వున్న ప్రాంతాలలోనే ఎక్కువగా ఈ అక్షరాస్యత కార్యక్రమాన్ని చేయవలసిన బాధ్యత ఉంది. అందుకు మీరు ఏమైనా ప్రణాళికను తయారుచేసారా అని అడుగుతున్నాను. అసలు అక్షరాస్యత అన్న దానికి మీ దగ్గర వున్న ప్రమాణం ఏమిటి? వేలి ముద్ర మానివేసి సంతకం చేయడం నేర్చుకొన్నంత మాత్రాన అక్షరాస్యతను సాధించినట్లా తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈనాడు ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ – మూడు దశలలో అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం . ఇప్పుడు మనం థర్డ్ ఫేజ్‌లో ఉన్నాం. ఫస్ట్ ఫేజ్‌లో ఈ కార్యక్రమానికి ఇచ్చినంత ప్రాధాన్యత థర్డ్ ఫేజ్‌లో ఇవ్వలేదనే విషయం మాత్రం వాస్తవం. ఎందుకంటే ఫస్ట్ ఫేజ్ జరిగినప్పుడు రైట్ ఫ్రం ఛీఫ్ మినిస్టర్ టు లోకల్ ఎం.ఎల్.ఏ. వరకు దీనిని రెవ్యూ చేసారు. కాని ఇప్పుడు అలా రెవ్యూ జరగలేదు. థర్డ్ ఫేజ్ వచ్చేసరికి డిస్ట్రిక్ట్స్ అడ్మినిస్ట్రేషన్‌చే కూడా రెవ్యూ చేయబడని జిల్లాలు చాలా ఉన్నాయి. బహుషా మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో తెలియదు కాని నెల్లూరు జిల్లా విషయం తీసుకొంటే థర్డ్ ఫేజ్ అక్టోబరులో స్టార్ట్ అవుతే ఇప్పటివరకూ రెవ్యూ జరగలేదు, ఇప్పటివరకు ఎంత మంది జాయిన్ అయ్యారో, ఎంత మంది పాల్గొంటున్నారో , మొదటి వాచకం పూర్తి అయిందో లేదో రెవ్యూ జరగలేదు. నేను ఇక్కడికి రావడానికి నాలుగు రోజులముందు మా నియోజకవర్గంలో రెవ్యూ జరిగితే ఇప్పటికి మొదటి వాచకం కూడా పూర్తి కాలేదు. మార్చ్ 31 వ తారీఖునాటికి రెండవ వాచకం కూడా పూర్తి కావలసి ఉంది. ఈ అక్షర సంక్రాంతిలో ఇప్పటివరకూ మొదటి వాచకమే పూర్తికాకుండా వుంటే ఇక రెండవ వాచకం ఎప్పుడు పూర్తి చేస్తారు? కేవలం ఒక టార్గెట్ పెట్టుకొని అయిపోయింది, చేసాం అనడం తప్ప నిజంగా రిజల్ట్ ఓరియంటెడ్‌గా లేకుండా పోతోంది ఈ అక్షర సంక్రాంతి ప్రోగ్రాం అని మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ సందర్భంలో మంత్రిగారిని అడిగేది ఏమిటంటే ఫస్ట్ ఫేజ్‌లో సక్సెస్ రేటు ఎంత? సెకండ్ స్టేజ్‌లో సక్సెస్ రేటు ఎంత? ఇక థర్డ్ ఫేజ్ వచ్చేసరికి 40 నుంచి 50 శాతానికి పడిపోయింది. సక్సెస్ రేట్ ఎందుకు ఇంత డౌన్ ఫాల్ అయిపోయిందో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. అదేవిధంగా మనం వలంటీర్స్‌ను పెట్టి అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని నడుపుతున్నాం . గ్రామాలలో వలంటీర్స్‌ను పెట్టి అక్షర సంక్రాంతి, అక్షర జ్యోతి కార్యక్రమాలను రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య సమయంలో నడుపుతున్నాం . అయితే రాత్రి పూట పాఠశాలను నడపాలంటే ఇప్పుడు వున్న పరిస్థితులలో పాఠశాలలను ఎలక్ట్రిఫై చేయడం లేదు, కనీసం లోకల్ వలంటీర్స్‌కు ఒక బల్బు కూడా ఇవ్వడంలేదు. అలాంటప్పుడు ఏవిధంగా అక్షర సంక్రాంతి కార్యక్రమం సక్సెస్ అవుతుందో ఒకసారి ఆలోచన చేయాలి. దానికి ఫండ్స్ ప్రొవైడ్ చేయాలని అక్కడ వున్న వలంటీర్స్ అడుగుతున్నారు. అందుకు ప్రభుత్వం ఏమైన ఆలోచనచేస్తుందా? ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి సీజనల్ కండిషన్స్‌ను బట్టి అక్టోబర్ మాసం నుంచి వ్యవసాయ పనులు ప్రారంభమైతే పగలంతా వ్యవసాయం చేసివచ్చిన వారు సాయంత్రం అక్షర సంక్రాంతి కార్యక్రమంలో పాల్గొనాలంటే ఎక్కువ మంది అందులో పాల్గొనడానికి అవకాశం లేకుండా పోతోంది. అందువల్ల ఆయా జిల్లాలలోని సీజనల్ కండిషన్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకొని ఏ సమయంలో ఏ జిల్లాలోని రైతులు ఖాళీగా వుంటారో ఆ సమయంలో కార్యక్రమాన్ని చేపట్టాలని అడుగుతున్నారు. అదేవిధంగా ఈ ప్రోగ్రామ్ నిజంగా సక్సెస్ కావాలంటే విద్యా వలంటీర్స్‌ను ఎలాంటి రెమ్యునరేషన్

లేకుండా పెట్టుకొన్నాం, వారికి రెమ్యునరేషన్ ఇవ్వాలి . లేకుంటే స్థానిక ఐ.సి.డి.ఎస్. సెంటర్స్ ఉన్నాయి, అలాగే వెలుగు కొఆర్డినేషన్ కమిటీస్ వున్నాయి, గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో విద్యా వలంటీర్స్‌ను పెట్టి అక్షం సంక్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం వుందేమో మీరు ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఉ. 9.20

శ్రీ జి . రామకృష్ణారెడ్డి (పెదపల్లి)ః- ఫేజ్ 1,2,3 లో నమోదు అయిన సంఖ్యను చూస్తే, మొదటి ఫేజ్‌లో ఎక్కువ సంఖ్య నమోదు అయినప్పటికీ, ఈనాడు అక్షర్యాత పెరిగినా, రెండవ దశలో తగ్గింది . గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో వున్న మహిళల అక్షరాస్యతా శాతం ముందు ఎన్నడూ లేని విధంగా గణనీయంగా ఇతర రాష్ట్రాలకంటె పెరగడం అందరూ గమనించిన విషయమే . అలాగే, కేవలం సంతకాలకు పరిమితమా? అక్షరాస్యత పెంపొంధించిన తరువాత వచ్చినటువంటి మార్పులు రాలేదు . ఒక్క మహరాష్ట్రను ఆదర్శంగా తీసుకుని గమనిస్తున్నారు . గ్రామీణ మహిళలకు నైట్ స్కూల్సు ఏర్పాటుచేస్తే బాగా వుంటుందని కోరుతున్నాను . అటువంటి ఆలోచన ఏమైనా ప్రభుత్వం చేస్తుందా? ఈ కార్యక్రమంలో నమోదు అ్నయిన మహిళలు ముందుకు తీసుకురావడానికి ఏ విధమైన చర్య ప్రభుత్వ పరంగా తీసుకుంటున్నారు?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః- అధ్యక్షా, ఒక ప్రశ్న అడుగుతున్నాను . అక్షర సంక్రాంతి కింద గ్రామాల్లో నిరుద్యోగులకు రెమ్యునరేషన్ ఇచ్చి అప్పాయింటు చేయాలి . మంత్రిగారు ఇవ్వడం లేదు . మంత్రిగారికి కొంత ఉదాత్తత వుండాలి .

శ్రీమతి సునితా లక్ష్మా రెడ్డి(నర్సపూర్)ః- అధ్యక్షా, అక్షర సంక్రాంతి కార్యక్రమం మన రాష్ట్రంలో ప్రారంభించి ,దాదాపు మూడు మాసాలు అయినప్పటికీ కూడా ఏ ఒక్క సెంటరులో కూడా బుక్స్ సరిగా లేవు . వుమెన్ లిటరెసి పెంచడానికి కమిటి లేదని కూడా సమాధానం ఇవ్వడం జరిగింది . డ్వాక్రా గ్రూపులో లేడీస్ వున్నారు . వారికి కనుక ఈ కార్యక్రమం అప్పగించినట్లయితే, ఇతర కార్యక్రమాలతోపాటు అక్షర సంక్రాంతి కార్యక్రమం తీసుకుని ఎక్కువ లిటరెసి పెంచడానవికి అవకాశం వుంటుంది . కాబట్టి, అటువంటి కార్యక్రమలు తీసుకోవాలని కోరుతున్నాను . వాలంటీర్స్‌ను ఉచితంగా చెప్పమని అంటున్నారు . వారి మాటను ఎవరు వినడం లేదు . కాబట్టి, వారికి ఏదో కొంత మొత్తం ఇచ్చినట్లయితే వారికి కొంత ఉపాధి లభిస్తుంది . అన్ ఎంప్లాయిడ్ యూత్‌కు ఎంప్లాయిమెంటు కల్పించడం జరుగుతుంది . అటువంటి కార్యక్రమం చేపట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీమతి ఆర్ . శోభ (మదనపల్లి)ః- ఈ అక్షర సంక్రాంతి కార్యక్రమం గ్రామీణ ప్రాంతంలో చాలా ఎఫెక్టివ్‌గా జరుగుతన్నది . కాని, స్లమ్ ఏరియాలలో సెల్ఫ్ హెల్పు గ్రూప్స్ వాటి మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం జరగాలి . అందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీమతి హైమవతీ దేవి, శోభా (శృంగవరపుకోట)ః- అధ్యక్షా, అక్షర సంక్రాంతి కార్యక్రమం ద్వారా ఈరోజు డ్వాక్రా మహిళల్లో చక్కటి చైతన్యం వచ్చింది . ఎన్నో విషయాలు తెలుసుకోవడానికి అవకాశం వచ్చింది . అక్షర సంక్రాంతి మొదలు పెట్టక ముందు వుమెన్ లిటరెసి రేటు ఎంత? ఈరోజు వున్న రేటు ఎంత? గిరిజన మహిళల్లో ఇంకా పూర్తిగా దీనిపై అవగాహన లేదు . గిరిజన ప్రాంతాల మహిళల్లో ఇంకా 8 శాతం లిటరెసి మాత్రమే వుంది . గిరిజన మహిళల్లో అక్షరాస్యత పెరగడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారా? మంత్రిగారు సమాధానం చెప్పాలి .

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియచేసినట్లుగా, గతంలో కూడా టోటల్ లిటరెసి ప్రొగ్రామ్ వుండేది . దాని ద్వారా చాలావరకు కూడా లిటరెసి తేవడం జరిగింది . వివేకానందరెడ్డిగారు చెప్పారు , లిటరెసి ప్రొగ్రాము వాస్తవాన్ని ఒప్పుకున్నందుకు సంతోషం . 1961లో 21.19 శాతం మాత్రమే లిటరెసి వుండేది . తరువాత దశాబ్దంలో కూడా 1971లో ఆరు శాతం పెరిగింది . 1981 ప్రాంతంలో 29.94 మాత్రమే వుండేది . కాని, 1991 లో అప్పుడు ప్రభుత్వం తీసుకున్న చొరవ ల్ల 14.15 శాతం గణనీయంగా పెరిగింది . 2001లో 61.11 శాతం పెరిగింది అంటె, ఒక్క దశాబ్దంలోనే 17 శాతం పెరిగింది . 2001 నుంచి 2002 వరకు అక్షర సంక్రాంతి, మిగతా కార్యక్రమాలు చేయడం వల్ల 7.62 శాతం పెరిగింది . ఈరోజు దాదాపు 68.23 శాతం వుంది . ప్రత్యేకంగా మహిళల గురించి అడిగారు . గతంలో 1961లో 12.03 వుంది . 1971లో 15.75 వుంది . 1981లో 20.39 వుంది . 1991లో 32.72 వుంది . 2001 నుంచి 51.17 శాతం వుంటె, ప్రస్తుతం అక్షర సంక్రాంతిలో మహిళలను ఎక్కువ ఇన్‌వాల్వుచేయడం వల్ల ఈరోజు 12.2 శాతం పెరిగింది . ఈరోజు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం వల్ల పెరిగింది . అధికారులే సరిగా చెప్పరని , ప్రతి జిల్లాలో సర్వే చేయడం వల్ల 71 శాతం కరెక్టు అని రిపోర్టు ఇచ్చారు . కొన్ని జిల్లాలలో చాలా తక్కువ వుందని ఇచ్చారు . ప్రత్యేకించి నెల్లూరు జిల్లా విషయం నాకు అర్థం అయింది . మీ దగ్గర చాలా తక్కువ వచ్చింది . 19.1 పర్సెంటు వచ్చింది . దీనిని సీరియస్‌గా తీసుకుని రెవ్యూ మీటింగులో మాట్లాడడం జరిగింది . రిపీట్‌కాకుండా వుండడానికి ఆదేశాలు ఇచ్చాము . ప్రత్యేకంగా, ఈ గతంలోలాగా కాకుండా విస్తారంగా తీసుకోవడం వల్ల సక్సెస్ అయింది . ఫస్టు ఫేజ్ , సెకండ్ ఫేజ్‌లో బాగా ముందుకు వచ్చారు . మూడవ ఫేజ్‌లో కొంత స్లాగింగు వచ్చిన మాట వాస్తవం . దానిని పూరించడానికి మిగతావారిని భాగస్వాములు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము . ఈ అక్ష ర సంక్రాంతిని కంటిన్యూ చేయడం జరుగుతుంది . ఇంకా పకడ్బంధిగా చేయడానికి ముందుకు తీసుకెళ్లడానికి చర్యలు తీసుకుంటున్నాము . వాలంటీర్స్‌కు కొంత సపోర్టు ఇచ్చేవింగా ఆలోచన చేయడం జరుగుతా వుంది . ప్రమాణాల గురించిచెప్పడం జరిగింది . ఎవరు అయితే చదవడం, వ్రాయడం వచ్చే దానిని మొత్తంగా లిటరెసిగా తీసుకోవడం లేదు . ప్రైమరిగా తీసుకున్నాము . కంటిన్యూగా చేస్తున్నాము . శ్రీమతి సునితా లక్ష్మారెడ్డిగారు బుక్సు లేవని చెప్పారు . అటువంటి కంప్లయింటు మాకు రాలేదు . అన్ని జిల్లాలలో అందుబాటు చేస్తాము . ఫండ్సుకు ఇబ్బంధి లేదు . పర్యవేక్షణ విషయంలో మహిళలను కూడా కమిటిలో వేశాము . మీరు కూడా పార్టిసిపేట్ అయి మిగతావారిని మోటివేట్ చేయాల్సిన అవసరం వుంది . ఈ ప్రొగ్రామ్ అఫిషియల్ ప్రొగ్రాము కాకుండా సామాజిక ప్రొగ్రాముకావాలని చేస్తున్నాము . కొన్ని జిల్లాలలో ఇప్పటికే వాలంటీర్స్‌ను తీసుకున్నాము . మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 15 వేల మందిని ఐడెంటిఫై చేసి తీసుకున్నాము .

ఉ.9.30

ఇటువంటి పరిస్థితిని అన్ని జిల్లాలలో తీసుకురావడానికి మీరు కూడా యాక్టివేట్ చెయ్యాలి. కలెక్టర్స్‌కు ఆ విధంగా ఆదేశాలు ఇచ్చాము. రామనారాయణరెడ్డిగారు చెప్పారు. అక్షర సంక్రాంతి సంక్రాంతి టైంలో అయితే కొన్ని జిల్లాలలో ఇబ్బంది వస్తుందన్నారు. వారి సూచనలు పరిగణనలోకి తీసుకుని, ఆయా జిల్లాల పరిస్థితులకు అనుగుణంగా, ఈ కార్యక్రమాన్ని డిజైన్ చెయ్యడం జరుగుతుంది. అర్బన్ ఏరియాస్ గురించి చెప్పారు. అర్బన్ ఏరియాస్‌లో ఇబ్బంది రాకూడదు. అదే విధంగా ఎన్.జి.వొలు, లిటరేట్స్ చాలా మంది ఉంటారు. సభ్యులు చెప్పింది పరిగణనలోకి తీసుకుని, తప్పకుండా యాడ్ చేసి,ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తాము. అన్ని వివరాలు కరెక్ట్‌గా ఇస్తారో, లేదోనని, గ్రామ సభలలో సర్పంచ్‌ను, మిగతా వారిని భాగస్వాములుగా చేసి, సోషల్ ఆడిట్ చేయించాము. ఏ గ్రామంలో ఎంత మంది లిటరేట్స్ ఉన్నారనేది పేర్లతో సహా తెప్పించాము. ఆ లిస్ట్ మా వద్ద గల ఇవాల్యుయేషన్ లిస్ట్ దాదాపు కొంత తేడాతో ఒకే రకంగా ఉంది. ఇంకా స్ట్రెంగ్తెన్ చెయ్యాలనే సూచనతో ఏకీభవిస్తూ, ప్రభుత్వం ఆ దృష్టితో ప్రయాణం చేసి, టోటల్ లిటరసీని పూర్తిచేస్తుంది.

మేడమ్ స్పీకర్: గౌ. సభ్యుని కోరిక మేరకు 16(5907) ప్రశ్నను వాయిదా వేస్తున్నాను.

## ఉర్దూ మాధ్యమ డి.ఐ.ఇ.టి. కళాశాలలను ప్రారంభించుట

ప్రశ్న నెం.17 (5905-ఎం)

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ సయ్యద్ సజ్జాద్ (కార్వాన్)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రస్తుతం వున్న తెలుగు మీడియం కళాశాలల్లో రోషిణి ప్యాకేజి కార్యక్రమం క్రింద అదిలాబాదు, నెల్లురు, కరీంనగర్, మెదక్‌లలోని నాలు ఉర్దూ మీడియం డైట్ కళాశాలలను ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, పై కళాశాలలను ఇంత వరకు ప్రారంభించలేకపోవడానికి గల కారణాలేమిటి?

**శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:**

అ) ఆ) అదిలాబాదు, నెల్లూరు, కరీంనగర్, మెదక్ జిల్లాలలో 4డైట్స్‌లలో ఉర్దూ మీడియంలో సమాంతర సెక్షన్‌లను ప్రారంభించడానికి 3.8.2002 తేదీ గల విద్య (ట్రైనింగ్) శాఖ ఎంఎస్. నెం67 జి.ఒలో ఉత్తర్వులు జారీ చెయ్యడమయింది. సకాలంలో వాటి గుర్తింపు కోసం డైట్ యొక్కా సంబంధిత ప్రిన్సిపాళ్లు ఎన్.సి.టి.ఇ కి ప్రతిపాదనలు అందచేశారు. ఎన్.సి.టి .ఇ నుండి ఉత్తర్వులు అందవలసి ఉంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this announcement was made by the Hon'ble Chief Minister on the opening of DIET in Medak and also in other places at the time of Assembly by-elections. This announcement was made some six months ago and the Government is still awaiting for the orders of NCTE.

I would like to know from the Hon'ble Minister about the steps being taken to ensure that these DIETs are started in the coming academic year itself. Secondly, is it a fact that in the eight DIET colleges which are working there are thirty two vacant posts and because of which the students are suffering at large?

Thirdly, seats in the DIET colleges have been increased from the present forty to fifty. Is it a fact that in every district atleast minimum fifty seats are lying vacant for want of applications? I request the Hon'ble Minister to kindly increase the present strength in eight DIET colleges from fifty to eighty and ensure that these thirty two vacancies are filled up immediately. I also request the Minister to ensure that the proposed DIET colleges are started in the coming academic year itself.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు: గౌరవ సభ్యులు చెప్పారు. ఈ నాలుగు కాలేజీలలో పార్లల్ సెక్షన్స్ ఓపెన్ చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారన్నట్లు ఇది ఎలక్షన్స్ కోసం ఇచ్చింది కాదు. ప్రభుత్వం మంజూరు చెయ్యడంతో పాటు ఎన్.సి.టి.ఇకి అప్లయ్ చెయ్యడం జరిగింది. వారు కూడా ఈ సంవత్సరం పర్మిషన్ ఇచ్చేలా పర్స్యూ చేస్తున్నాము. ఈ ఎకడమిక్ ఇయర్‌కి పర్మిషన్ వస్తుందని అనుకుంటున్నాము. We hope that they will accord permission in this academic year itself and we will start parallel Urdu DIET Colleges in the four districts. The Hon'ble Member raised about the vacancy position. We are taking steps to fill up the vacant posts. We are also taking steps to fill up posts in the proposed new colleges also, despite the fact that these vacancies have to be filled by the Public Service Commission. We are planning to fill the vacancies on deputation for the existing colleges and by next academic year we will fill up the posts in the proposed new colleges also.

## నెల్లూరులోని చారిత్రాత్మక కలక్టరేటు భవన పరిరక్షణ

ప్రశ్న నెం.18( 6274 )

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) బ్రిటిష్ కాలం నాటి చారిత్రాత్మిక భవనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నద్టా

ఆ) నెల్లూరు లోని బ్రిటిష్ కాలం నాటి కలెక్టర్ కార్యాలయ భవనాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ( శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్):**

అ) చారిత్రాత్మక, శిల్పకళా ప్రాముఖ్యత గల బ్రిటిష్ కాలం నాటి వాటితో సహా ప్రాచీన స్థలాలు,స్మారక చిహ్నాలు, భవనాలననీంటినీ 1960 ఆంధ్రప్రదేశ్ ప్రాచీన, చారిత్రాత్మక స్మారక చిహ్నాలు, పురావస్తు సంబంధ స్థలాలు, అవశేషాల చట్టం ద్వారా పరిరక్షించడం జరుగ తున్నది. వీటిని ఈ శాఖ నిర్వహిస్తున్నది.

ఆ) ఈ భవనాన్ని పురావస్తు, మ్యూజియంల శాఖ రక్షిత స్మారక చిహ్నాల జాబితాలో చేర్చలేదు. అందు వలన ఈ చట్టం క్రింద పరిరక్షించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, నెల్లూరులో కలెక్టర్ బిల్డింగ్ ఉంది. 1906లో నిర్మాణం అయింది. మెకనైజ్డ్ బ్రిక్స్‌తో కట్టారు. అదే ఆవరణలో కోర్టు భవనాలు, ట్రెజరీ భవనం, డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీసు అదే స్ట్రక్చర్‌తో వచ్చాయి.బి.ఇడి కాలేజీ కూడా అదే స్ట్రక్చర్. 1906,1904, 1902 సంవత్సరాలలో కట్టారు. అటువంటి భవనాలు ఇంత వరకూ ఆర్ అండ్ బి కానీ ఎవరూ కూడా పట్టించుకోలేదు. అక్కడి కలెక్టర్ బిల్డింగ్ గోడల మీద చెట్లు మొలుస్తున్నాయి. ఆ తరువాత చాలా బిల్డింగ్స్ వచ్చాయి. చాలా ఇరుకుగా కట్టారు. ప్రీవియెస్‌గా కలెక్టర్ భవనానికి వెనకాల టాయిలెట్స్ కోసం గుంటలు త్రవ్వారు. అప్పుడు రెండు విగ్రహాలు దొరికాయి. ఒక దానిని ఆర్కిలాజికల్ డిపార్ట్‌మెంట్ వారు తీసుకుపోయారు. దండు వారి వీధిలో ఒక దేవస్థానంలో మరొకటి పెట్టారు. వాటిని పరిరక్షించుకోవలసిన అవసరం వుంది. కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉంది. ఇది కూడా బ్రిటిష్ వారి కాలంలో కట్టారు. మెద్రాస్ గవర్నర్‌గారు ఆ రోజులలో దానిని ప్రారంభించారు. ముందు ఉన్న చెట్లన్నీ నరికేసి, షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. కోఆపరేటివ్ బ్యాంక్ బయటకు కనబడే ప్రశ్నే లేదు. లోపల చెట్లు నరికి దీరూభాయ్ అంబానీ వారికి రిలయన్స్ టవర్స్‌కు పర్మిషన్ ఇచ్చారు. ప్రభుత్వ భవనాల స్థలంలో ప్రైవేటు వారికి ఏ విధంగా ఇస్తున్నారు? గత 10 సంవత్సరాలలో కట్టిన భవనాలు నామరూపాలు లేకుండా పోయాయి. వంద సంవత్సరాలకు పైబడిన భవనాలను రక్షించుకోవలసిన అవసరం ఉందా. ఆ కట్టుబడి చూసయినా, ఇప్పటి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లలో కొస్తయినా మార్పు వస్తుందేమోననే భావంతో అడుగుతున్నాను. నెల్లూరు కలెక్టరేట్ భవనం, ట్రెజరీ భవనం, కోర్టు భవనం, ఆఫీసు భవనాలు, కోఆపరేటివ్ బ్యాంకు, బి.ఇడి కాలేజీ, డి.పి.వొలను ఆర్కిలాజికల్ మాన్యుమెంట్స్‌గా డిక్లేర్ చేసే అవకాశం ఉందా? లేదనుకున్నా, ఇప్పుడయినా సరే సర్వే చేసి మళ్లీ ఒకసారి చూసి,ఆర్కిలాజికల్ మాన్యుమెంట్స్‌గా డిక్లేర్ చెయ్యాలని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా హెరిటేజ్ బిల్డింగ్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రాచీన, చారిత్రాత్మక స్మారక చిహ్నాలు, పురావస్తు సంబంధ స్థలాలు, అవశేషాల చట్టం ద్వారా పరిరక్షించడం జరుగుతున్నది. ఈ రాష్ట్రంలో సుమారు 506 కట్టడాలను రాష్ట్ర వ్యాప్తంగా రక్షిత స్మారక చిహ్నాలుగా

గుర్తించడం జరిగింది.  వారు చెప్పినట్లుగా కలెక్టరు కార్యాలయ భవనం గురించి చెప్పారు.  నెల్లూరు జిల్లా కలెక్టరు భవనాన్ని బ్రిటిష్ వారు కట్టినప్పటికీ ఆర్కియలాజికల్ చట్టం 1960 ప్రకారం ఉండవలసిన నాలుగు లక్షణాలు ఆ భవనానికి లేనందున దానిని రక్షిత కట్టడంగా పరిగణించడానికి వీల్లేదు.  నెల్లూరు జిల్లాలో కొన్ని దేవాలయాలను ప్రొటెక్టెడ్ మాన్యుమెంటల్స్‌గా గుర్తించడం జరిగింది. వాటిలో ఎంకాళమ్మ దేవాలయం, పెరుమాళ్ల సిద్దేశ్వరస్వామి టెంపుల్, ప్రభాకర టెంపుల్, అచ్యుతా స్వామి టెంపుల్...............

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :  అమ్మా, దేవాలయాలు గురించి చెపుతారెందుకు?  నేను వేసిన క్వశ్చన్ ఏమిటి , వారు చెపుతున్నది ఏమిటి?  దేవాలయాలను మీరు ప్రొటెక్ట్ చేయడం ఏమిటి? అవి ఏమి అక్కర్లేదు కాని నేను చెప్పిన కార్యాలయాల భవనాల గురించి చెప్పండి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ : అధ్యక్షా, మీ అందరికీ తెలుసు.  పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో గల హెరిటేజ్ బిల్డింగ్స్ అన్నిటిని ప్రొటెక్ట్ చేయడానికి, వాటిని మేయిన్‌టేయిన్ చేయడానికి తప్పకుండా మేము ప్రయత్నం చేస్తున్నాం .  అదే విధంగా వారు మూడు అంశాల గురించి చెప్పారు.  వాటి గురించి తప్పకుండా నేను సర్వే చేయిస్తాను అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నేను చెప్పిన అన్ని బిల్డింగ్స్ అని చెప్పమనండమ్మా . ప్లీజ్...... మీరు ఆయనతో చెప్పించడమ్మా .  లేకపోతే ఆ బిల్డింగ్స్ అన్నిటి మీద చెట్లు మొలుస్తున్నాయి.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ :  అధ్యక్షా, వారు చెప్పిన బిల్డింగ్స్ అన్నింటిని తప్పకుండా సర్వే చేయిస్తాను.  కావాలంటే వారిని ఒక లెటర్ పెట్టమనండి, నేను ఒక నెల రోజుల లోపల రిపోర్టు తెప్పించుకుని ఏమేమి చేపట్టబోతున్నామో తెలియచేస్తాను.  దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు.

## విశాఖ పట్టణ నగరానికి త్రాగునీటి పరిమాణాన్ని పెంచుట

ప్రశ్న నెం – 19(6405)

శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం), శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం)– గౌ. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విశాఖ పట్టణానికి త్రాగునీటిని సరఫరా చేస్తున్న రిజర్వాయర్లు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా వాటిలో పూడికను తొలగించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ ) విశాఖపట్టణం నగరంలో అనేక త్రాగునీటి బోరుబావులు పనిచేయడం లేని మాట కూడా వాస్తవమేనా?

ఇ ) విశాఖపట్టణం నగరానికి త్రాగునీటి పరిమాణాన్ని పెంచేందుకు గాను ఏదైనా ఇతర ప్రత్యామ్నాయ చర్యలు పరిశీలనలో ఉన్నాయా?

ఈ ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ బి. వి. మోహన్ రెడ్డి :**

అ) ముడిసర్లోవ రిజర్వాయరు అనే ఒకే ఒక రిజర్వాయరులో మాత్రమే పూడిక తీసే పని జరుగుతున్నది.

ఆ ) లేదండీ

ఇ) గోదావరి నది, విజయనగరంలోని జంజావతి రిజర్వాయరు నుండి నీటిని తీసుకొనే, తాటిపూడి రిజర్వాయరు నుండి అదనపు పరిమాణాలలో నీటిని తీసుకు వచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. విశాఖపట్టణం నగరంలో త్రాగునీటి సరఫరాల కోసం శాశ్వత పరిష్కారాలను కనుగొనేందుకు గాను రైవాడ కాలువ లైనింగ్ పనిని చేపట్టే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ ) బోరుబావుల డ్రిల్లింగ్, ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణా చేయడం మొదలైన వాటిని ఉద్దేశించడంతోపాటు విశాఖపట్టణం మున్సిపల్ ప్రాంతంలో ఆటంకం లేకుండా నీటి సరఫరాలు జరిగేటట్లు చూసేందుకు గాను త్రాగు నీటిని నియంత్రించి సరఫరా చేయడమవుతున్నది.

శ్రీ మతి పి. వరలక్ష్మి : అధ్యక్షా, వర్షాభావం వల్ల విశాఖ జిల్లాలో ఇటీవల తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. అటు సాగునీటి లేక రైతులు, ఇటు త్రాగు నీటి లేక విశాఖ నగర ప్రజలు విల విలలాడే పరిస్థితి నెలకొంది. అయితే దీనికి శాశ్వత పరిష్కారం గోదావరి జలాలను విశాఖపట్టణానికి రప్పించడమే అని నిపుణులు నిర్ధారించారు. అలాగే ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిగారికి ఒక విజ్ఞాపన పత్రం కూడ ఇవ్వడం జరిగింది. దానిపై ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి మొన్న జనవరిలో జరిగిన జన్మభూమి సందర్భంగా విశాఖపట్టణానికి వచ్చినపుడు, పత్రికా విలేఖరుల సమక్షంలో విశాఖపట్టణానికి తప్పకుండా గోదావరి జలాలను తీసుకొని వస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఇచ్చిన హామీ మేరకు, నిన్ననే ముఖ్యమంత్రిగారు విశాఖపట్టణం జిల్లా ఎల్.ఏ.లు అందరినీ పిలిపించి, ఈ ప్రాజెక్టు ఫైనలైజ్ అయింది, తొందరలోనే గ్రౌండ్ చేయబోతున్నట్లుగా చెప్పారు. ఆ విధంగా ఈ ముఖ్యమంత్రిగారు మాయమాటలు చెప్పి, ప్రజలను మెప్పించే వ్యక్తి కాదు అని, చేతలతో ప్రజల అభిమానాన్ని చూరగొనే వ్యక్తి అని మరొక్కసారి నిరూపించుకున్నారు. విశాఖపట్టణం ప్రజల తరఫున నేను ముఖ్యమంత్రిగారికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే ఈ సమస్య ఎప్పటి నుండో చాల తీవ్రంగా ఉంది. దీనికి ముఖ్యమంత్రిగారు దానిని పరిశీలించేందుకు శ్రీకారం చుట్టడం మాకెంతో ఆనందానిస్తున్నది. అదే విధంగా గోదావరి జలాలను విశాఖపట్టణానికి తేవడంలో మున్సిపల్ శాఖ మంత్రిగారు కూడ చాల కీలకమైన పాత్ర వహించారు. వారికి కూడ ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. ముఖ్యంగా విశాఖపట్టణానికి గోదావరి జలాలను తరలించే ప్రాజెక్టు చేపడతామన్నందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అయితే దానిని ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయబోతున్నారు? అది ఎప్పటిలోగా వస్తుంది అని చెప్పేసి మీ ద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. అంతేకాకుండా ఏలేరు కెనాల్ ద్వారా మనకు ఇప్పటివరకు వాటర్ ఇస్తుండేవారు. దానిని ఇక ముందు కూడ కొనసాగిస్తారా? దాని నుండి డ్రికింగ్ వాటర్ పర్పస్ కొరకు ఎంత ఏర్పాటు చేయబోతున్నారో కూడ తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా ఇరిగేషన్ డిపార్టుమెంట్ సహకారంతో రైవాడ, మేఘాద్రిగడ్డ, తాటిపూడి, గంభీర గడ్డ రిజర్వాయర్లో పూడికలు తీసేందుకు ఏమైన చర్యలు చేపడుతున్నారా? అంతేకాకుండా, విశాఖపట్టణంలో కొంత మంది 300 మీటర్ల లోతు వరకు బోరు బావులు వేసి, అందులో నుండి నీటిని డ్రా చేసి, కమర్షియల్‌గా అమ్ముకుంటున్నారు. దానిని అరికట్టి, ఆ నీటిని విశాఖ నగర ప్రజలకు మున్సిపల్ కార్పోరేషన్ ద్వారా సరఫరా చేసేందుకు ఏమైన చర్యలు చేపట్టడానికి అవకాశం ఉందా? అంతేకాకుండా టెంపరరీ మెజర్స్ ఏమైన తీసుకొంటున్నారా లేదా కూడ తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజున వర్షాలు లేకపోవడం వల్ల, ప్రకృతి వైపరీత్యం వల్ల భారతదేశంలోని అనేక రాష్ట్రాలతోబాటు, మన రాష్ట్రంలో కూడ తీవ్ర మంచి నీటి ఎద్దడి ఏర్పడి చాల ఇబ్బంది కర పరిస్థితులు ఏర్పడ్డాయి. విశాఖపట్టణానికి సంబంధించి, నేను ఆ జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌ను. మొన్ననే డిడిఆర్‌సి మీటింగ్‌లో రెండు గంటలపాటు దీని మీద చర్చ జరిగింది. ముడిసర్లోవ రిజర్వాయర్‌లోని పూడికను తీసే కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పోరేషన్ చేపట్టడం జరిగింది. అందులో పూడిక తీసే పనిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెప్పడం అయింది. దీనిని పెద్దఎత్తున చేపడుతున్నాం . గౌరవ

సభ్యురాలు బోరు బావుల గురించి చెప్పారు. విశాఖ నగరంలో మొత్తం 3212 బోరు బావులున్నాయి . అందులో పనిచేసేవి 2595, తక్కువ నీటితో పనిచేస్తున్నవి 446, ఎండిపోయిన బోరు బావులు 171. జనవరి, 2003 నుండి ఈ రోజు వరకు శాంక్షన్ అయిన బోరుబావులు 250. ప్రస్తుతం విశాఖ నగరానికి 19 ఎంజిడిల నీటిని సరఫరా చేస్తున్నాం . పరిశ్రమలకు 12 ఎంజిడిలు, ప్రజలకు 7 ఎంజిడిలు ఇస్తున్నాం . ముడిసర్లోవ లో 0.4 ఎంజిడిలకు గాను అది పూర్తిగా ఎండిపోయింది. గంభీరం గడ్డ రిజర్వాయర్ 1.8 ఎంజిడిలకు గాను అది కూడ పూర్తిగా ఎండిపోయింది. గోస్తని నదిలో 3.6 ఎ ఎం జిడి నీటి సామర్థ్యం ఉండగా, అది కూడ పూర్తిగా ఎండిపోయింది. ఇక ఏలేరు కెనాల్‌లో 12 ఎంజిడిలకు గాను అది కూడ పూర్తిగా ఎండిపోయింది. ప్రస్తుతం మేఘాద్రిగడ్డ రిజర్వాయర్ నుండి 9 ఎంజిడిలకు గాను 4 ఎంజిడిలు, తాటిపూడి రిజర్వాయర్ నుండి 9 ఎంజిడిలకు గాను 8 ఎంజిడిలు, రైవాడ రిజర్వాయర్ లోని 15 ఎంజిడిలకు గాను 7 ఎం జిడిలు -- ఈ విధంగా మొత్తం 19 ఎంజిడిల నీటిని విశాఖ నగరానికి ప్రస్తుతం సరఫరా చేయడం జరుగుతున్నది. తాత్కాలిక చర్యలు ఏమి తీసుకొంటున్నారని గౌ.సభ్యురాలు అడిగారు. ప్రస్తుతం పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిలో 40 శాతం తగ్గించడం జరిగింది. .........

డా. కె. హరిబాబు : రోజు విడిచి రోజు నీళ్లు ఇస్తున్నారా లేదా చెప్పండి. అసలు గంట అయినా నీళ్లు ఇస్తారా లేదా కనీసం అరగంటైనా ఇస్తారా లేదా చెప్పండి.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : హరిబాబుగారు అన్నీ చెపుతాను కూర్చోండి. గౌ.సభ్యురాలు తాత్కాలిక చర్యలు ఏమి తీసుకొంటున్నారని అడిగితే చెపుతున్నాను. ఏలేరు కెనాల్ ద్వారా 12 ఎంజిడిల నీటిని తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం బోరు బావులు వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 20 ఏపెన్ బోరు బావులు త్రవ్వించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విధంగా అనేక చర్యలు తీసుకొంటున్నాం . మొన్న డిడిఆర్‌సిలో తీసుకున్న నిర్ణయం మేరకు 12 ప్రయివేట్ ట్యాంకర్ల ద్వారా నగరంలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా చేయడం జరుగుతున్నది.
ఉ.9.50

ఎవరు ఏ యిబ్బందులు వున్నా, బోర్ రిపెయిర్ వున్నా, కుళాయిల రిపెయిర్స్ వున్నా కాల్ సెంటర్‌కు ఫోన్ చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. కమిషనర్ గారి ఆధ్వర్యంలో ఒక టీమ్ వేశాము. ఆయన ఆధ్వర్యంలో ఆటీమ్ పనిచేస్తుంది. గౌరవసభ్యురాలు గోదావరి జలాలను గురించి అడిగారు. గోదావరి నీటి పంపింగ్ ద్వారా ఏలేరు నీటి పథకానికి 15 రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేస్తున్నారని సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది దాదాపు 60కిలో మీటర్లు పైప్ లైన్ ద్వారా పంపింగ్ ఏలేరుకు చేయవలసి వుంటుంది. ఈ నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ క్రింద రు. 240 కోట్లు, యన్‌టిపిసి క్రింద రు. 50 కోట్లు, మునిసిపల్ కార్పొరేషన్ క్రింద రు. 60 కోట్లు వాటా వుంది. మొత్తం రు. 340 కోట్లతో టై అప్ చేసి , 15 రోజుల్లో ఈ కార్యక్రమానికి శంకుస్థాపన చేయబోతున్నారు. 20 సంవత్సరాలుగా విశాఖ ప్రజలు ఎదురు చూస్తున్న స్కీమ్‌కు శంకుస్థాపన చేయడానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి డెసిషన్ తీసుకున్నందుకు , డిడిఆర్‌సి చైర్మన్‌గా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, నమస్కారాలు తెలియజేస్తున్నాను. నేను మునిసిపల్ మినిష్టర్‌గా వుండగా ఈ గోదావరి నదీ జలాల పథకం రావడం నాకు గర్వకారణంగా వుంది. హైదరాబాదు నగరానికి కూడా వస్తున్నాయి. 2004 మార్చికి పూర్తి కావాలని ప్లాన్ చేశాము. నవంబర్ 30 నాటికి యుద్ధ ప్రాతిపదిక మీద టెండర్స్ పిలుస్తున్నాము. 15 రోజుల్లో ఈ స్కీమ్‌కు ముఖ్యమంత్రి ఫౌండేషన్ వేయబోతున్నారు. గోదావరి జలాలను తెచ్చి రోజుకు 24 గంటలు నీరు యివ్వడానికి ప్లాన్ చేయబోతున్నామని తమ ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.20( 5904 A) is postponed at the request of the Members. Short Notice Question No.20-A(7612-J) is also postponed at the request of the Member.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ఇది కడప జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు. ఇంతకు ముందు సెషన్‌లో కూడా యిదే ప్రశ్నను పోస్ట్‌పోన్ చేశారు. పోస్ట్‌పోన్ చేయడానికి ప్రత్యేక కారణాలు ఏవయినా వున్నాయా? మేము తెలుసుకోవాలి కదా అధ్యక్షా.

MADAM SPEAKER: Postponed at the request of the Members.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: తెలుగుదేశం శాసనసభ్యులకు తమ నియోజకవర్గాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి, ముఖ్యంగా యిరిగేషన్ ప్రాజెక్టులను గురించి అడగకూడదని డైరెక్షన్స్ ఏమయినా యిచ్చారా?

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

1988 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి యన్. టి. రామారావు గారు దీనికి పునాది రాయి వేశారు. ఈ ప్రశ్న వేసిన సభ్యులు యింతకుముందు కూడా సభలో కనబడ్డారు. ఎందుకు పోస్ట్‌పోన్ చేశారు? క్వశ్చన్ వేయడం ఎందుకు? పోస్ట్‌పోన్ చేయడం ఎందుకు? లెజిస్లేచర్ పార్టీ మీటింగ్‌లోనే మీ, మీ ప్రాంతాలకు చెందిన అభివృద్ధి పథకాలకు సంబంధించి, యిరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అసలు ప్రశ్నలే వేయకూడదని డైరెక్షన్ యిస్తే సరిపోతుంది కదా.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఈ పద్ధతి ఏమిటి? ఏయ్, ఏయ్ అనడం ఏమిటి? మేము మనుషుల్లా కాకుండా పశువుల్లా కనబడుతున్నామా? ఏమి పద్ధతి ఇది? మేము మిమ్ములను అడిగాము. మధ్యలో వారు ఏయ్ అనడం ఏమిటి? మేము మనుషుల్లా కాకుండా పశువుల్లా కనబడుతున్నామా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I would like to make a submission through you. The questions are asked by Members. The Ministers earlier used to ask postponement. It is deemed that such practice is not fair. Therefore, Ministers' asking permission for postponement was withdrawn by the Chair. Ministers have to definitely answer to the Members' questions. Ministers are not over-riding the Members' rights. But if the Leader of Opposition is over-riding the Members' rights. I think it is a sad day for Democracy.

## రాష్ట్రంలోని జిల్లాలన్నింటిలోను రక్షక్ పోలీసు వాహనాలను సమకూర్చుట

ప్రశ్న నెం . 20-బి (7611(వి)

శ్రీ టి. జి. వెంకటేష్ (కర్నూలు)– హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రస్తుతం హైదరాబాదులో పోలీసు శాఖకు సమకూర్చిన '' రక్షక్'' వాహనాలను జిల్లాలకు కూడా సమకూరుస్తారా?
ఆ) అయినచో, వాటిని ఎప్పటిలోగా సమకూరుస్తారు? ఒక్కొక్క జిల్లాకు ఎన్ని వాహనాలను సమకూరుస్తారు?
ఇ) రక్షక్ వాహనాలను సమకూర్చిన తరువాత హైదరాబాదులో నేరాలను అదుపు చేయడంలో సాధించిన ప్రగతి ఏమిటి?

**హోం శాఖా మంత్రి( శ్రీ టి. దేవేందర్ గౌడ్):**

అ) అవునండీ.
ఆ) మార్చి 2003 చివరి నాటికి జిల్లాలన్నింటిలో 65 రక్షక్ వాహనాలను ఉపయోగించడం జరుగుతుంది.
ఇ) నగరంలో ఒక్కొక్క రక్షక్ రోజుకు సగటున 18 నుండి 25 సంఘటనలకు హాజరవుతుంది. రక్షక్‌ను ప్రవేశపెట్టడానికి ముందు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి సగటున పట్టే 25 నుండి 40 నిముషాల సమయంతో పోల్చి చూస్తే ఇప్పుడు 4 నుండి 12 నిముషాలే పడుతున్నది. ఆపదలో వున్నట్లుగా పౌరుల నుండి వచ్చే పిలుపులకు సత్వరమే స్పందించడం వల్ల నేర నివారణ, ప్రజల విశ్వాసాన్ని పెంచడంపై మంచి ప్రభావాన్ని చూపింది.

## జీరో అవర్

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి బీడీ కార్మికుల వేతన ఒప్పందానికి సంబంధించిన అంశం . కార్మిక శాఖ మంత్రిగారు సభలో వుంటే బాగుంటుంది. రాష్ట్రంలో వున్నటువంటి సుమారు 8 లక్షలమంది బీడీ కార్మికులకు సంబంధించి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందం జరగవలసి వుండగా సుమారు 34 నెలలుగా ఆ వేతన ఒప్పందం జరగలేదు. కార్మిక శాఖలో యిప్పటికి ముగ్గురు మంత్రులు మారినా , వారి దృష్టికి సమస్యను తీసుకువెళ్లినా వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం జరిగింది. ఈనాటి పరిస్థితుల దృష్ట్యా కనీస వేతనాలను వారు పొందవలసి వుండగా , పెరుగుతున్న ధరల దృష్ట్యా వారు మినిమం వేజెస్ పొందవలసి వుండగా , ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ప్రభుత్వం యొక్క అధికారుల యొక్క నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్స్ మినిమం వేజెస్ యింప్లిమెంట్ చేయడం లేదు. నిజామాబాద్, మెదక్, వరంగల్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో సుమారు 5,6 లక్షలమంది బీడీ కార్మికులు వుండగా, మిగతా జిల్లాలలో రెండు లక్షలమంది బీడీ కార్మికులు వున్నారు. వారికి రావలసిన మినిమం వేజెస్ గురించి ప్రస్తావించినా, ప్రభుత్వం దాటవేయడం వల్ల వారికి ఎంతో యిబ్బంది కలుగుతోంది. వారికి కనీస వసతులు, వైద్య సౌకర్యాలు, గృహ సౌకర్యాలు లేవు. వారి పిల్లల కొరకు ప్రత్యేక పాఠశాలలు లేవు. గతంలో కృష్ణయాదవ్ గారు కార్మిక శాఖ మంత్రిగా వుండగా కొన్ని హామీలు యిచ్చినప్పటికీ నెరవేరలేదు. మన ముఖ్యమంత్రిగారేమో ''స్వర్ణాంధ్ర'' అంటున్నారు. 8 లక్షలమంది కార్మికులు అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నా పట్టించుకోలేని నిస్సహాయ స్థితిలో , నిద్రావస్థలో కార్మిక శాఖ , ప్రభుత్వం వుండడం శోచనీయం . నేను తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు రెక్కాడితే తప్ప డొక్కాడదు. అటువంటి వారికి యివ్వవలసిన కనీస వేతనాలకు సంబంధించి వెంటనే ఒప్పందం చేసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతోంది. ఇప్పటికైనా కార్మిక శాఖ మంత్రిగారు కళ్లు తెరిచి వెంటనే వేతన ఒప్పందం చేయడానికి పూనుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. ఇప్పటికి సుమారు 8,10 సార్లు కార్మిక ప్రతినిధులు ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కలవడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వ విధానం యాజమాన్యాన్ని ప్రోత్సహించే విధంగా వుంది. అంతేకాకుండా 2001 ఏప్రిల్ నెలలో ఒప్పుకున్న డిమాండ్స్‌ను అమలు

జరుపవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా వెంటనే వేతన ఒప్పందం జరపాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని, కార్మిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యస్. చంద్రమోహన్ రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి సమాచారం అందజేస్తాను.

డాక్టర్ యం .యస్. పార్థసారథి(కదిరి): అధ్యక్షా, ఈరోజు అనంతపురం జిల్లాలో, రాయలసీమ ప్రాంతంలో పంట నష్ట పరిహారం క్రింద ఒక్కొక్కరికి రు. 2,500 చొప్పున సబ్సిడీ యివ్వడం జరిగింది. అయితే దురదృష్ట వశాత్తు యిన్సూరెన్స్ కట్టని వారికి ఆ బెనిఫిట్ కూడా రాని పరిస్థితి వుంది.
ఉ.10.00

వ్యవసాయ శాఖా మంత్రి గారికి మరియు ముఖ్యమంత్రి గారికి కూడా దయచేసి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మామూలుగా ఇన్‌పుట్ సబ్సిడీ అక్కడ పంట రాలేదనే ఉద్దేశంతో రు.2500 లు ఇచ్చారు. వెంటనే ఇన్సూరెన్స్ కొరకు రు.300 లు బ్యాంక్‌లో చెల్లించినా, ఇన్సూరెన్స్ చట్టంలో ఉన్నటువంటి లోపాల కారణంగా రు.300 లు కాదు కదా, మూడు రూపాయలు కూడా రాని పరిస్థితిలో రు.2500 లకు సమానంగా అయినా వారికి ఇన్సూరెన్సు కావాలని గత అసెంబ్లీలో చర్చించడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఇప్పుడు కూడా జీరో పర్సెంట్ వచ్చిన కొన్ని మండలాల్లో మాత్రమే ఆ రు.2500 ల వరకు ఇన్సూరెన్సు చెల్లించడం జరిగింది. కొన్ని కొన్ని చోట్ల ఎక్కడైతే రు.2500 ల కంటే తక్కువ వచ్చిందో కనీసం ఆ వచ్చిన స్థాయివరకు అక్కడున్న రైతాంగానికి ఇన్సూరెన్సు చెల్లించినట్లయితే ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగం ఖచ్చితంగా లబ్ధి పొందే అవకాశం ఉంది. ఈరోజు ఉన్నటువంటి ఈ క్షామ పరిస్థితులలో మినిమమ్ సపోర్ట్ ఇవ్వకుండా ఏమీ చెల్లించనటువంటి వారికి రు.2500 లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని ఈ రు.2500 లకు ఆల్‌రెడీ రు.300 లు మేము కట్టాము, కట్టిన వారికి కూడా రాలేదు అనే ఆలోచనా విధానం రైతాంగంలో ఉంది కాబట్టి తప్పనసరిగా ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖా మంత్రి గారు వెంటనే స్పందించి చొరవ తీసుకుని రు.2500 లు ప్రతి ఒక్క రైతుకు లబ్ధి చేకూరేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకుంటాము.

SRI K.R.SURESH REDDY: Madam Speaker, the subject matter relates to the Power Minister. This primarily relates to power. ఇక్కడ పవర్ మినిస్టర్ గారు లేకపోయినా నేను కోరినట్లు పవర్ ఇచ్చినా సరిపోతుంది. రాబోయే మార్చి నెలలో పిల్లలందరికీ ఎగ్జామినేషన్స్ సమయం. ఈ సమయంలో 24 గంటలు సింగిల్ ఫేజ్ పవర్ ఇస్తామని ప్రామిస్ చేసినా కూడా చాలా చోట్ల పవర్ లేనందున పిల్లలకు చాలా ఇబ్బందికరంగా ఉంది. I request the Government to ensure un-interrupted power supply during examinations' time. అదీ కాకుండా ఇప్పుడు వరల్డ్ క్రికెట్ నడుస్తున్నది. ఎలాగూ రైతులకు కరెంటు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. రైతులు పని లేక ఇంటిలోనే ఉంటున్నారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌ను ఉత్సాహ పరచేందుకు చీర్ చేయవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి యువకులకు క్రికెట్ అంటే చాలా ఇంటరెస్ట్ ఉంది. ఎట్‌లీస్ట్ ఇండియా టీమ్ క్రికెట్ ఆడే సమయంలో అయినా కరెంటు ఇవ్వమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో సింగిల్ ఫేజ్ కరెంటు చాలా తక్కువ ఉంది. At least whenever India is playing ఆ సమయంలోనైనా కరెంటు ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మ్యాచ్ చూసే అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What the Hon'ble Member requests is un-interrupted power supply during the time of cricket match as also during examinations' time. We try to see that 24 hours power supply is available during examinations' time.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this is relating to the Hon'ble Minister for Municipal Administration. Unfortunately, he is not present in the House. Huda issued a Draft Master Plan wherein they proposed to widen the Inner-ring Road from 45 Mts. to 60 Mts. More than ten years ago, 45 Mts. Ring Road was formed. Out of that only 25 Mts. Road is bei utilised now. After the formation of 45 Mts. Ring Road, several middle-class people constructed residential complexes, houses and shops along side the Ring Road. Huda now intends to widen it to 60 Mts. I request the Government through you to stop this action. In big metropolitan cities like Bombay, Chennai and Calcutta there is only 45 Mts Ring Road and this can serve the purpose for 20-25 years. There is no need to widen it to 60 Mts. The Old Bombay High-way is also being proposed to increase to 60 Mts where there is an heritage building also. It is already 30 Mts. National High-way. 45 Mts. is good enough. If the present Draft Plan is implemented, thousands of people will lose crores of rupees. We had objected when Sri Arjuna Rao was there. I request the Hon'ble Minister to convene an All-Party Meeting so that we will give our opinion.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this is relating to the Hon'ble Minister for Municipal Administration. Unfortunately, he is not present in the House. Huda issued a Draft Master Plan wherein they proposed to widen the Inner-ring Road from 45 Mts. to 60 Mts. More than ten years ago, 45 Mts. Ring Road was formed. Out of that only 25 Mts. Road is bei utilised now. After the formation of 45 Mts. Ring Road, several middle-class people constructed residential complexes, houses and shops along side the Ring Road. Huda now intends to widen it to 60 Mts. I request the Government through you to stop this action. In big metropolitan cities like Bombay, Chennai and Calcutta there is only 45 Mts Ring Road and this can serve the purpose for 20-25 years. There is no need to widen it to 60 Mts. The Old Bombay High-way is also being proposed to increase to 60 Mts where there is an heritage building also. It is already 30 Mts. National High-way. 45 Mts. is good enough. If the present Draft Plan is implemented, thousands of people will lose crores of rupees. We had objected when Sri Arjuna Rao was there. I request the Hon'ble Minister to convene an All-Party Meeting so that we will give our opinion.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this is relating to the Hon'ble Minister for Municipal Administration. Unfortunately, he is not present in the House. Huda issued a Draft Master Plan wherein they proposed to widen the Inner-ring Road from 45 Mts. to 60 Mts. More than ten years ago, 45 Mts. Ring Road was formed. Out of that only 25 Mts. Road is bei utilised now. After the formation of 45 Mts. Ring Road, several middle-class people constructed residential complexes, houses and shops along side the Ring Road. Huda now intends to widen it to 60 Mts. I request the Government through you to stop this action. In big metropolitan cities like Bombay, Chennai and Calcutta there is only 45 Mts Ring Road and this can serve the purpose for 20-25 years. There is no need to widen it to 60 Mts. The Old Bombay High-way is also being proposed to increase to 60 Mts where there is an heritage building also. It is already 30 Mts. National High-way. 45 Mts. is good enough. If the present Draft Plan is implemented, thousands of people will lose crores of rupees. We had objected when Sri Arjuna Rao was there. I request the Hon'ble Minister to convene an All-Party Meeting so that we will give our opinion.

SRI T. DEVENDER GOUD: I have noted that point. There is an opportunity even now for the Members to give their objections.

SRI D. NAGENDER: We have already given our objections.

SRI T. DEVENDER GOUD: I will inform the concerned Minister.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ):- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించిన విషయం. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో గత 30 సంవత్సరాల నుంచీ మేము ఎప్పుడూ చూడని విధంగా తాగునీటి సమస్య వచ్చింది. నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు వదిలే పరిస్థితి వచ్చింది. గ్రామాలలో బోర్స్ డ్రై అయిపోయి పొలాలకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. కాబట్టి ఇరిగేషన్ మంత్రి గారిని మీ ద్వారా కోరేది మాకు కెసి కెనాల్ ద్వారా కొంత నీటిని వదిలితే కాలువ వెంట ఉండే విలేజెస్ ఏవైతే బోర్స్ డ్రై అయ్యాయో అవన్నీ రీఛార్జ్ అవుతాయి. చెరువులు ఉన్నాయి కాబట్టి నింపుకోవచ్చు. తుంగభద్రా డ్యామ్‌లో 4 టిఎమ్‌సిల వాటర్ మాత్రం కర్నూలు జిల్లా తాగునీటి సమస్య కోసం అని పెట్టిన వాటర్ కూడా ఉంది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని మాకు కెసి కెనాల్ ద్వారా నీటిని వదలమని అదే విధంగా తెలుగు గంగకు సంబంధించి వెలుగోడు రిజర్వాయర్ నుంచి కూడా కొంత వాటర్ వదిలితే చెరువులు, కుంటలు నింపుకుని ఈ సంవత్సరం తాగునీటి సమస్య నుంచి బయట పడే అవకాశం ఉంది కాబట్టి మంత్రి గారు ఇది జీరో అవర్, నోట్ చేసుకున్నాము అని చెప్పకుండా దయచేసి మాకు సానుకూలంగా స్పందించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తదుపరి చర్యలు తీసుకుంటాము.

SRI KONDABALA KOTESWARA RAO(Madhira): I would like to draw the attention of the Hon'ble Minister for Home. చాలా చోట్ల చాలా జిల్లాల్లో టిడిపి కార్యకర్తల మీద కాంగ్రెస్ వారు చాలా దాడులు చేస్తున్నారు. అలాగే ఖమ్మం జిల్లాలో ఏనుకూరు మండలంలో బురద రాఘవపురం గ్రామంలో బాసుంగలపాటి సత్యనారాయణ, మండల్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మీద అమానుషంగా దాడి చేయడం జరిగింది. అంతేకాకుండా అతనిని ఇంటికి తీసుకు వచ్చి అతని ఇంటి ముందు ఉన్న కరెంటు స్థంభానికి రాత్రి అంతా ఉదయం 5.45 గంటల వరకు అలాగే కట్టేసి అక్కడే ఉంచిన సంఘటన ఇది. పోలీసులకు సకాలంలో ఇంటిమేషన్ అందినా స్టాఫ్ సరిగా లేరన్న నెపంతో వారు కూడా రాని విషయం ఉంది. తెల్లవారి ఉదయం టిడిపి కార్యకర్తలంతా వచ్చిన తరువాత అతనిని వదిలిపెట్టడం జరిగింది. ఇది చాలా అమానుషం. రాత్రి అంతా కరెంటు స్తంభానికి కట్టేసి ఉంచడమే కాకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టిన సంఘటన ఇది. అందుకని నేను హోం మినిస్టర్ గారిని కోరుతున్నాను. I request to take speedy and stesu action against the culprits. అందుకని వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఇటువంటివి భవిష్యత్తులో ఎక్కడా రిపీట్ కాకుండా గట్టిగా యాక్షన్ తీసుకోవాలని I want to suggest to the Government Madam.

ఉ.10.10

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్ గౌరవసభ్యులు చెప్పినట్లు ఆ సంఘటనపై తప్పకుండా ఎప్రాప్రియేట్ యాక్షన్ తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

ASADUDDIN OWAISI: Madam this petition is regarding Huda's Master Plan.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఆర్. శ్రీనివాసు(మిర్యాలగుడ): అధ్యక్షా, ఇది పవర్ మినిస్టర్‌కు సంబంధించిన విషయం. వేలాది, కోట్లాది రూపాయల విలువైన రైస్‌మిల్లుల రాష్ట్రంలో ఉన్నాయి. ఆ మిల్లులు నడవనప్పటికీ కరెంట్ బిల్లులు కట్టాల్సి వస్తోంది. ఈ విషయమై పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

## సంతాప ప్రతిపాదన

మేడమ్ స్పీకర్: " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ కె. సుబ్బారావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నది".

శ్రీ సుబ్బారావుగారు 1972-78 సంవత్సరంలో కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు మునిసిపల్ కౌన్సిలర్‌గా, మద్రాసు యూనివర్సిటీ సెనేట్ మెంబర్‌గా, ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి విశేష కృషి చేశారు. వీరు 2003, ఫిబ్రవరి 8వ తేదీన మరణించారు. వీరి వయసు 70 సంవత్సరములు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది)

## ప్రకటన
## శ్రీ జె.కృష్ణారావును హైదరాబాదు కారాగారమునకు తరలించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the Special Mobile Court Magistrate I Class has ordered that Sri J Krishna Rao, MLA, Kollapur constituency be shifted from District Prison, Mahabubnagar to Central Prison, Hyderabad and the prison authorities of Central Prison shall take the MLA to the A.P.Legislative Assembly daily whenever there is a session till the sessions are concluded. After the conclusion of sessions, he shall be again shifted to District Prison, Mahabubnagar.

Now tea break for ten minutes.

(The House then adjourned at 10.13 a.m. for tea break.)

(టీ విరామానంతరం సమావేశం తిరిగి 10 . 30 లకు ప్రారంభమయింది )

( గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR. DEPUTY SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

A copy of the 25th Annual Report of Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2001-2002, as required under section 619(A) of the Companies Act, 1956.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, ఇంతకుముందు సమావేశాలలో ఒక ప్రివిలేజ్ మోషన్ తేజ టివి మీద ఇవ్వడం జరిగింది . నా పర్సనల్ కారక్యర్ అసాసినేషన్ చేస్తూ, తేజ టివి ప్రసారం చేసిన దానిమీద ఇదే హౌస్‌లో ఇచ్చాను . కమిటీ ముందుకు ఆ సబ్జక్టు రాలేదని అన్నారు . నేను ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ స్పీకర్‌గారు ఆ కమిటీకి పంపారా లేదా ? ఎప్పుడు వస్తుంది ? ఉందా లేదా ? ఎందుకంటే ఎవరు పడితే వారు ఏదయినా రాయవచ్చు, ఏదయినా చేయవచ్చు, ఏదయినా చూపించవచ్చు అని బిహేవ్ చేశారు . దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః అది స్పీకర్‌గారి పరిశీలనలో ఉంది .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః మీరు వెంటనే ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయండి . వారు రాలేదని అన్నారు .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః పరిశీలించిన తరువాత పంపుతాము .

శ్రీ డి నాగేందర్ ః అధ్యక్షా, ఈ హైదరాబాద్ సిటి మంచినీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యకాలంలో మౌలానా హుస్సేన్ సాబ్, చిన్న జియ్యర్ స్వామి గార్లు ప్రార్థనలు, పూజలు చేయడం జరిగింది . దానివలన ఒక అరగంట, పావుగంట వర్షం పడింది .

مولانا حمید الدین عاقل حسامی صاحب کا میں شکریہ ادا کرتا ہوں۔

చిన జియ్యర్ స్వామిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . కనీసం ఇటువంటి స్వచ్ఛందసంస్థలు ముందుకువచ్చి పూజలు చేస్తే హైదరాబాద్ సిటీకి మంచినీరు వస్తుంది అని ఆశిస్తూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు , ఇక దేవుడే దిక్కు కనుక దేవుడయినా కరుణించాలనిప్రార్థిస్తున్నాను .

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవసభ్యులు కృష్ణారావుగారు స్పీకర్‌గారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ తెలుపుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది . స్పీకర్‌గారు అవకాశం ఇస్తానని మాట ఇచ్చారు . దయచేసి కృష్ణారావుగారికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చే అవకాశం కలిగించాలని కోరుతున్నాను .

శ్రీ జె కృష్ణారావు (కొల్లాపూర్)ః అధ్యక్షా, నిన్న 304 నిబంధన ద్వారా ఏదయితే ఈ రోజు సభముందుకు తేవాలని నిర్ణయించారో, ఆ జరిగిన సందర్భం నేను సభలో లేని సమయంలో ప్రస్తావించబడింది . దానిపై వాస్తవాలను చెప్పవలసిన అవసరం ఉంది . మొన్న 8వ తేదీన కనగండ్ల పల్లి మండలానికి ఈ కరువు సందర్భంగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం కొరకు అక్కడ వున్న మండల హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లి ఎంఆర్‌వో, ఎండివో తదితర అధికారులను తీసుకుని రైతుల సమస్యలను పరిస్థితులను వివరంగా తెలుసుకున్నాము . అధికారుల ముందుకు ఆ గ్రామానికి సంబంధించిన రైతులు వచ్చి , మేము కరువులో పంటలు పండక అప్పుచేసి నానా అవస్థల పాలవుతున్న ఇటువంటి పరిస్థితిలో బావుల్లో కొంచెం నీళ్లు ఉంటే తోడుకుని పంటలు పండించుకోడానికి ప్రయత్నం చేస్తుంటే, పాత బకాయిలు కట్టలేదని అక్కడవున్న ఎ . ఇ ఖాసిం దౌర్జన్యం చేసి

స్టార్టర్లను, సర్వీసు వైర్లను బలవంతంగా తసుకుని వెళ్లి స్టోర్‌రూంలో పెట్టడమే కాకుండా అడిగినా ఇవ్వడంలేదనే వాస్తవాలను రైతులు మా దృష్టికి తెస్తే అప్పటికప్పుడు అక్కడనుండి ఎండివో ఆఫీసు నుండి ఎ . ఇ గారికి ఫోన్ చేసి కరువుకాలంలో బలవంతంగా స్టార్టర్లు, సర్వీసు వైర్లు తీసుకుని పోవడం ఎందుకు చేస్తున్నారు, పంటలు చేతికి వచ్చే పరిస్థితిలో పంటలు కాపాడాల్సిన బాధ్యత ఉంది కాబట్టి వెంటనే వచ్చి సర్వీసు వైర్లు వేసి వారి స్టార్టర్లను ఇవ్వాలని కోరతే వస్తానని అతను చెప్పాడు . అతని గురించి సాయంత్రం వరకు ఎదురుచూస్తే రాలేదు . స్టార్టర్లు తీసుకుని వెళ్లి దాదాపు 10 రోజులు అయింది . పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంది . అతను ఏ జనరల్ బాడీ మీటింగ్ జరిగినా హాజరు అయ్యేవాడు కాదు . పంటలు కాపాడాల్సిన బాధ్యత ఉంది కాబట్టి సాయత్రం వరకు రాకపోతే మరురోజు ఉదయం 6 గంటలకు ఏ ఇ ఇంటికి వెళ్లడం జరిగింది . ఇంకా ఆలస్యం చేస్తే పంటలు చేతికి రాకుండా పోతుంది కాబట్టి మీరు వస్తారా అంటే వెహికల్ లేదు అంటే నా వెహికల్‌లో తేవడం జరిగింది . వాపనగండ్ల ప్రాపర్‌కు వచ్చిన తరువాత రైతులు మమ్ములను చూచి అడగడం జరిగింది . వాస్తవంగా ఏమి జరిగింది అంటే రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు . బలవంతంగా స్టార్టర్లు తీసుకుని పోయారు, ఆ విధంగా సుమారు 200 స్టార్టర్లు తీసుకుని వెళ్లి స్టోర్‌రూంలో పెట్టడం జరిగింది . కొందరు రైతులు ఎంత అడిగినా, కాళ్ల, వేళ్ల పడినా వినడంలేదు, మాకు కనీసం వారం రోజులు టైం ఇవ్వండి మేము కడతామని అంటే అతను వినకుండా బలవంతంగా స్టార్టర్లు, సర్వీసు వైర్లు కట్ చేశారని అక్కడి రైతులందరూ అతని ముందు చెప్పడం జరిగింది . ఒక హరిజన మీసాల రాముడు భార్యతో కలిసి వలస వెళ్లాడు . వారు పంట పండించుకునే పరిస్థితి లేక వలస వెళ్లారు . ఎ ఇ తన సిబ్బందిని తీసుకుని ఆ గ్రామానికి వెళ్లి 8వ తరగతి చదువుకునే అతని కుమారుడు నిరంజన్‌ను బిల్లు కడతావా లేదా అంటే, మా తల్లిదండ్రులు వచ్చిన తరువాత కడతారు అని చెబితే, ఆ పిల్లవాడిని బలవంతంగా జీప్ ఎక్కించుకుని , నిన్ను పోలీసుస్టేషన్‌లో పెడితే వాళ్లువచ్చి బిల్లు కడతారని అతనిని పోలీసుస్టేషన్లో పెట్టారు . ఆ రోజు ఆ పిల్లవాడు స్కూలులో పరీక్ష రాయవలసి ఉంది . నేను పరీక్ష రాయవలసి ఉంది వదలండి అని అతను ఎంత చెప్పినా వదలలేదు . ఆ గ్రామానికి చెందిన పత్రికా విలేఖరి ఉండి విషయం మిగతా వారికి చెప్పగా అప్పుడు పత్రికా విలేఖరులు పోలీసుస్టేషన్‌కు వెళ్లి బిల్లు రు 2500 లంటే పెనాల్టీ రు 1200 కలిపి మొత్తం బిల్లు కడితే అప్పుడు ఆ పిల్లవాడిని విడిచిపెట్టారు . ఇంకొక రైతు 65 సంవత్సరాల వయస్సు గల అతను డబ్బులు లేవని బిల్లు కట్టలేదు .
ఉ.10.40

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am on a Point of Order. I draw the attention of the House to Rule 284 under which the Member has been accorded permission for his personal explanation. It says, 'Member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House. But in this case no debatable matter may be brought forward and no debate shall arise.' Besides this, I also draw the attention of the House to Page No.413 of Kaul and Shakdhar. According to which, the Member should not introduce any further controversial or debatable matter. It is very clear that the opportunity given for personal explanation by any Member with the permission of the Chair is subject to these conditions. Despite this, the Member is introducing the debatable matter. His personal explanation should confine to what has been alleged in the House in his absence. He is free to clarify it. He cannot re-open leading to the debate which he is precisely doing now. He may be directed to dis-continue.

SRI K.R. SURESH REDDY: The Member is very clear in his explanation. He is not raising any debatable matter. He is giving his explanation of the sequence of events which took place. Yesterday some thing was alleged against him in the House. He now wants to clarify. He may be allowed to continue. Let him give his explanation. Nextly, the Hon'ble Minister may not kindly intervene and waste the valuable time of the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః బ్రీఫ్‌గా చెప్పాలి కదా. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అంటూ మొత్తం చెబుతున్నారు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజుః అధ్యక్షా, నిన్న కొన్ని ఇష్యూస్ రెయిజ్ అయ్యాయి. ఆ ఇష్యూస్‌కు సంబంధించి గౌరవ సభ్యుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవచ్చు. అయితే రెయిజ్ చేయని ఇష్యూస్ గురించి, కొత్తకొత్త ఇష్యూను తీసుకొచ్చి డిబేట్ చేయడం It is not a personal explanation according to our rules. దీన్ని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం) ః నిన్న మీరంతా హౌస్‌లో ఏమి మాట్లాడారు? ఏవిధమైన ఆరోపణలు చేశారో తెలుసా?

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్)ః నిన్న జరిగిన ఇష్యూలో కృష్ణారావు గారి మీద ఆరోపణలు చేశారు, దానికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి స్పీకర్‌గారు అనుమతి ఇచ్చారు కాబట్టి చెప్పుకోవాలి కదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః డీటెయిల్‌గా చెప్పనవసరం లేదు, అలిగేషన్స్ కు సంబంధించి మాట్లాడితే సరిపోతుంది.

శ్రీ జె. కృష్ణారావుః అధ్యక్షా, ఆదూరయ్య అనే దళిత రైతు వెంకటరెడ్డి అనే రైతు దగ్గర 14 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని పంట పండించుకుంటుంటే అతను కరెంటు బకాయిలు కట్టలేదని ఆ ఎ.ఇ. తన సిబ్బందితో బావి దగ్గరకు వచ్చి....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః విషయానికి కన్‌ఫైన్ కండి, డీటెయిల్‌గా చెప్పనవసరం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, ఇప్పుడు ఒక విషయం చెబుతాను. నిన్న ఆయన ఇక్కడ వుండి వుంటే సంతోషంగా వుండేది. Here is a case where the Legislator has been involved. A case has been booked against him.

(Interruption by Sri N.Janardhan Reddy)

జనార్థర్‌రెడ్డిగారూ, దయచేసి మీరు మంత్రిగా బిహేవ్ చేయడం నేర్చుకోండి. జరిగిన వ్యవహారాలు ఈ పరిస్థితికి ఏవిధంగా దారి తీశాయో, , ఒక లెజిస్లేటర్ మీద కేసు బుక్ చేయడం వల్ల వారం రోజుల పాటు ఆయన జైళులో కంటిన్యూ అయ్యే పరిస్థితి రావడానికి ఏ కారణాలైతే వున్నాయో వాటిని narrate చేసే అవకాశం ఇవ్వకపోతే It amounts to doing injustice to the Member. This House has already done some injustice to him. At least let him take an opportunity to explain the reasons in toto. ఈ పరిస్థితి రావడానికి ఏఏ వ్యవహారాలు దారితీశాయో అవి మాత్రమే చెబుతారు. ఆయన ఆబ్సెన్స్‌లో, సహచర శాసనసభ్యుడు జైళులో వున్నాడనే కనీస అవగాహన లేకుండా, కనీస మర్యాదతో మాట్లాడాలనే భావన లేకుండా ఇష్టం వచ్చినట్లు నిన్న మీరంతా మాట్లాడారు. Let him continue to give his explanation.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అంటే డిబేట్ అక్కర్లేదు.

శ్రీ జె. కృష్ణారావుః అధ్యక్షా, ఆదూరయ్య అనే దళిత రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని పంట పండించుకుంటుంటే అతను కరెంటు బకాయిలు కట్టలేదని చెప్పి..........................

SRI P. ASHOK GAJAPATHI RAJU: What the Hon'ble Member raising is sub judice. It is a case coming up in the Court. The merits of the case are being discussed here. నిన్న గౌరవ సభ్యుని మీద కొన్ని పర్సనల్ ఆరోపణలు చేసిన మాట నూటికి నూరు పాళ్లు వాస్తవం . సదరు గౌరవ సభ్యున్ని స్పీకర్‌గారు అనుమతించారు కాబట్టి

రూల్ 284 కు కన్‌ఫైన్ అయి మాట్లాడవచ్చు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలనుకుంటే ఇవ్వవచ్చు. స్పీకర్ అనుమతితో ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నారు కూడా. ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వకుండా extraneous matters తీసుకొచ్చి సబ్‌జుడీస్ అయ్యేలా మెరిట్స్‌లోకి వెళ్లారు. ఆయన మీద వ్యక్తిగత ఆరోపణలు వచ్చాయి, నిజమే. మేము కూడా నిన్న హౌస్‌లో వున్నాం . దానికి కన్‌ఫైన్ అయి మాట్లాడితే బాగుంటుంది, అలాగాకుండా మొత్తం డిబేట్ చేస్తూ ఇష్యూను రీఓపెన్ చేస్తే This is incorrect. దయచేసి మీరు ఒక డైరెక్షన్ ఇవ్వండి.

శ్రీ జె. కృష్ణారావుః అధ్యక్షా, దళిత రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటుంటే, అతను పాత బకాయిలు కట్టలేదని చెప్పి బావి దగ్గర వున్న స్టార్టర్‌ను తీసుకెడుతుంటే , మీకు కాలువలున్నాయి బోర్లున్నాయి, మాకు మాత్రం ఈ బావులే జీవనాధారం, దయచేసి స్టార్టర్‌ను తీసుకెళ్లవద్దని కాళ్లా వేళ్లా పడి బ్రతిమాలినా వినకుండా స్టార్టర్‌ను ఎ.ఇ. సమక్షంలోనే బావిలో పడేశారు. ఎ.ఇ. ఖాశిం ఒంగోలు కు చెందిన వ్యక్తి.

(అంతరాయం)

తర్వాత విషయం తెలిసి నేను ఆ ఎ.ఇ.ను, ట్రాన్స్‌కో సిబ్బందిని, రైతులను వెంట బెట్టుకుని ఆ బావి దగ్గరకు వెళ్లి చూస్తే స్టార్టర్ బావిలో పడి వుంది. ట్రాన్స్‌కో కు చెందిన సిబ్బందిలో ఒకరు స్టార్టర్‌ను బావి నుంచి తీయడానికి దిగుతుంటే, క్రింద పడితే కష్టమని అతన్ని వద్దని, అక్కడ వున్న రైతుల్లో ఒకరిని రిక్వెస్ట్ చేసి ఆయన ద్వారా బావిలో వున్న స్టార్టర్‌ను బయటకు తీయించాను.

(అంతరాయం)

ఆ తర్వాత వీపనగండ్లకు వచ్చి రైతులను, విద్యుత్ శాఖ సిబ్బందిని స్టోర్ రూము దగ్గరకు తీసుకెళ్లి రైతుల సమక్షంలోనే తీసుకెళ్లిన ఇతర స్టార్టర్స్‌ను ఇవ్వాలని కోరగా...........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కృష్ణారావు గారూ, జరిగిన ఇన్సిడెంట్ గురించి, టోటల్ ఇన్సిడెంట్ గురించి చెప్పనక్కర్లేదు, మీమీద చేసిన అలిగేషన్స్ కు సంబంధించి చెప్పండి.

శ్రీ జె. కృష్ణారావుః సార్, ఎలా జరిగిందో చెప్పవలసిన అవసరం వుంది. విద్యుత్ శాఖ సిబ్బందిని, రైతులను స్టోర్ రూముకు తీసుకెళ్లిన తర్వాత, అందులో వున్న స్టాటర్లను రైతులకు తిరిగి ఇచ్చేయాలని ఎ.ఇ. కోరడం జరిగింది. తన దగ్గర తాళాలు లేవని ముందు చెప్పారు. అయితే అదే ఎ.ఇ. తర్వాత తన స్టాఫ్ ద్వారానే తాళాలు పగులగొట్టి తలుపులు తీయించారు. అందులో దాదాపు 250 స్టార్టర్స్, సర్వీసు వైర్లు వున్నాయి. ఆ ఎ.ఇ. ,విద్యుత్ సిబ్బందికి చట్ట ప్రకారం ఎటువంటి అధికారం లేకున్నా చట్టాన్ని అతిక్రమించి గూండాలు, రౌడీలుగా ప్రవర్తించారు.
ఉ.10.50

దళిత రైతులని చూడకుండా, మహిళా రైతులని చూడకుండా అన్యాయం చేస్తుంటే, అతను తీసుకెళ్లిన స్టార్టర్స్‌ని అతని సమక్షంలోనే రైతులకు నేను ఇప్పించడం జరిగిందే తప్ప అతని నెత్తిపై పెట్టి మోయించామని చెప్పడం అబద్ధం. అటువంటిది చేయలేదు. ఆ అధికారి చట్టాన్ని అతిక్రమించి తప్పుచేసి, రైతులను అష్టకష్టాలపాలు చేస్తుంటే ప్రజాప్రతినిదులుగా ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అదీ ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగానే అధికారిని నిలదీశాము. ఈ రోజే కాదు, రేపు, ఎప్పుడు వారు (అధికారులు) ఆ విధంగా చేసినా తప్పకుండా వారిని నిలదీస్తాము. మేము చట్టాన్ని అతిక్రమించలేదు. అతను చేసిన తప్పుడు పనులను, అన్యాయాలను ఎదుర్కొన్నాము. ప్రభుత్వం చేయాల్సిన బాధ్యతను,

ట్రాన్స్‌కో చేయాల్సిన బాధ్యతను, వారి ఉద్యోగ ధర్మాన్ని వారు నిర్వర్తించకపోయినందుకు, వారి ఉద్యోగ ధర్మాన్ని జ్ఞాపకం చేసి రైతులకు న్యాయం చేసే విధంగా చేశాము. అంతే కానీ మేము ఎక్కడా తప్పు చేయలేదు. ఇంకా, ముఖ్యమంత్రి గారు చొక్కాపట్టుకొని లాగండని అన్నారు. మేము చొక్కాపట్టుకొని లాగలేదు. మాకు సివిక్ సెన్స్ ఉంది. ఆ మాత్రం నిజాయితీ, మానవత్వం విలువలు ఉన్నాయి. ఈ ఏ.ఇ. కొల్లాపూర్ తాలుకాకి వచ్చి సంవత్సర కాలం అయింది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కృష్ణారావుగారు చరిత్ర అంతా ఎందుకు.

శ్రీ జె.కృష్ణారావు :- 22 మంది రైతుల యొక్క స్టార్టర్లను తీసుకొని వెళ్లి, లైన్ డిస్‌కనెక్ట్ చేశారు. వీపనగండ్ల గ్రామంలో 17 మంది స్టార్టర్లు తీసుకువెళ్లారు. వారివి అక్రమ కనెక్షన్స్ కావు. చట్టరీత్యా బిల్స్ చెల్లించగా ఇచ్చిన కనక్షన్సే. అక్రమంగా, బలవంతముగా డిస్ కనెక్ట్ చేసి స్టార్టర్లను తీసుకువెళ్లారు. ఎ.ఇ. ఖాసీమ్ ఎంత నీతిపరుడంటే వచ్చిన సంవత్సరం లోపే సంగినేనిపల్లిలో మూలబాలస్వామి అనే దళితుని వద్ద 9 వేల రూపాయలు, అదే విధంగా ఆరు వేల రూపాయాలు తీసుకొని సాంక్షన్ లేకుండానే పోల్స్ ఇస్తామని చెప్పి డబ్బు వసూలు చేసుకొన్నారు. ఒంటిమిట్ట తండాకు చెందిన హనుమంతు దగ్గర నుండి సాంక్షన్ లేకుండానే పదివేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వీరి పైనా వారి పైనా ఆరోపణలు అక్కరలేదు. పర్సనల్‌గా ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ జె.కృష్ణారావు :-తెలంగాణాకు ఏ విధంగా అన్యాయం జరుగుతందో చూడండి. మన్నెం కొండ అనే లైన్ ఇన్‌స్పెక్టర్ వేలాది రూపాయలు వసూలు చేసి స్థంబాలు, వైర్లు ఇప్పించారు. గోవర్ధనగిరి అనే గ్రామంలో కరెంటు బిల్స్ కట్టలేదని అక్కడ ఉన్న 11కె.వి. లైన్‌ని డిస్ కనెక్ట్ చేసి 5 రోజుల పాటు గ్రామానికి కరెంటు లేకుండా చేశారు. అదే ఎ.ఇ.కి 5వేల రూపాయలు ఇస్తే ఆ గ్రామానికి విద్యుత్ సరఫరానీ రెస్టోర్ చేశారు. ప్రతి మండలంలో ఎక్కడ చూసిన......

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కృష్ణారావుగారు వినండి. సభలో నిన్న మీ పేరు తీసుకొన్న విషయమై చెప్పండి. అక్కడ జరిగిన చరిత్ర చెప్పకండి.

శ్రీ జె.కృష్ణారావు:- వాస్తవాలు చెపుతుంటే, మంత్రి గారు వెనకేసుకొని వస్తున్నారు. అందులో వారికి వాటా ఉందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభలో మీరు లేనప్పుడు మీ పేరు తీసుకొన్నారు. కాబట్టి దానిపై మీరు రూల్ ప్రకారంగా వివరణ ఇవ్వండి.

శ్రీ జె.కృష్ణారావు:- ఈ సంఘటన ఎందుకు జరిగిందో చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటకు విలును ఇవ్వకుండా వారు.....

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ పి.అశోక గజపతిరాజు :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. తమరి అనుమతితో రూల్ 284 క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ పైన గౌరవ సభ్యులు లేచి మాట్లాడుతూ, అలిగేషన్స్ చేస్తున్నారు. కౌల్ అండ్ షక్దర్ నుండి నేను చదివి వినిపిస్తాను.
I would like to draw your attention to page 917 of Kaul and Shakdher.

"It was against the rules of Parliamentary deabate and decorum to make defamatory statements or allegations of incriminatory nature against any person and the position was rather worse if such allegations were made against persons who were not in a position to defend themselves on the Floor of the House. The House should not be made a forum where the conduct and character of persons should be brought into disrepute, as the person against whom the allegations were made had no remedy against a speech made on the Floor of the House which was privileged. In order to safeguard the honour of the people generally it was imperative that the Members applied voluntary restraint and resort to making allegations in cases of extreme necessity where there was an element of public interest. Even in such cases, it was necessary that reasonable opportunity should be given to the Minister concerned to investigate into the matter and to produce, if necessary, defends, on behalf of the person concerned. అధ్యక్షా, తమరు ఎలిగేషన్స్ పెట్టే అవకాశం ఇస్తే మంత్రి గార్కి అవకాశం ఇవ్వాలి. ఇన్‌వెస్టిగేషన్‌కి సమయం ఇవ్వాలి. ఆయన రిపోర్టు ఈ హౌజ్‌లో చదవవచ్చు. అనుమతించినప్పుడు తెలుసుకోవచ్చు. గానీ, అనుమతి లేకుండా ఇట్లా అప్రజాస్వామికంగా రూల్ 284 నెపంతో ఆయనపై వచ్చే ఒక్క ఎలిగేషన్‌ని రెఫ్యూట్ చేయకుండా, ఇంకా ఇతరులపైన ఎలిగేషన్స్ చేస్తే this is nothing but misuse of Rule 284. I request you to safeguard Parliamentary traditions. Direct the Member to discontinue.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- కృష్ణారావు గారు మీరు సభలో లేనప్పుడు మీ పేరు ప్రస్తావనకు వచ్చింది. దీనిపైన ఎక్సప్లనేషన్ ఇవ్వండి. గానీ టోటల్ చరిత్ర చెప్పవద్దు. రూల్ 284ని చూడండి. పర్సనల్ ఎలిగేషన్స్ ఏవైనే చేస్తే వాటిపైనే మాట్లాడాలి. మొత్తం అక్కడ జరిగిన చరిత్ర అంతా చెపితే ఎట్లా.
ఉ.11.00

SRI K.R.SURESH REDDY: I am on a Point of Order.

MR.DEPUTY SPEAKER: Yes, under what rule?

SRI K.R.SURESH REDDY: I would like to quote page 412 of Kaul and Shakdher.

Personal explanation may therefore be defined as a statement made by a Member with the previous permission of the Speaker explaining his conduct in regard to a particular question or occasion, replying to an accusation made by another Member, or correcting an alleged misrepresentation. నిన్న జరిగిన డిబేట్‌లో చెప్పినవన్నీ వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. He is only representing the facts before the House. This is what he is trying to say. I would appreciate if the Hon'ble Members from the Treasury Benches and the Ministers observe some restraint.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః- వినండి. నిన్న దాని మీద డిబేట్ జరగలేదు. 304 మీద డిబేట్ జరిగింది అందులో అతని పేరు వచ్చింది కాబట్టి దానికి సంబంధించి వారు ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి అంతేగానీ అక్కడ జరిగిన దాని గురించి పూర్తిగా చెప్పవలసిన అవసరం లేదు. No, that is not correct. నిన్న సభలో 304 చర్చ జరిగింది. అందులో ఆయన పేరు కోట్

చేశారు. కాబట్టి వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. సభలో లేనప్పుడు మీ పేరు వచ్చింది కాబట్టి దాని గురించి మీరు చెప్పుకోవాలి మొత్తం చరిత్ర చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, వారు ఇప్పుడు రూల్ పొజిషన్ చాలా స్పష్టంగా చెప్పారు క్లారిఫై చేశారు. ఒక శాసన సభ్యునిపై కేసులు బుక్ అయ్యాయి. దౌర్జన్యం జరిగింది. జైల్లో పెట్టారు. మరి ఆయన వచ్చి అక్కడ జరిగిన కారణాలను చెప్పుకునే అర్హత లేకుండా పోతే ఇక శాసన సభ్యత్వం ఎందుకు? As an elected Representative he was performing his duties. ప్రజాభీష్టానికి ఆయన స్పందించి , వారి అవసరాలను తీర్చడానికి వారు ప్రయత్నం చేస్తూ వుంటే వారిపై కేసులు బుక్ చేయడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో అతను జరిగిన దానిని చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వక పోతే ఎలాగు? రేపు ప్రతి ఒక్కరిపైనా, ప్రతి ఎమ్ఎల్ఏ పైనా ఒక్కొక్క ఎల్‌డిసి కంప్లైంట్ ఇస్తాడు. వారిని తీసుకుని పోయి జైల్లో పెడితే అప్పుడు తెలుస్తుంది. మనం ఇంత దౌర్జన్యంగా వ్యవహారం చేస్తున్నాం. మనం కూడా శాసన సభ్యులం అన్న మాట మరచిపోయి ఈ విధంగా వ్యవహారం చేయడం మంచిది కాదు. I am requesting the Treasury Benches, especially, the Ministers to kindly hear as to what the Hon'ble Member says. ఆయన తప్పు చేసి వుంటే మంచిదే, మీరు వెరిఫై చేసుకోండి. You are supposed to be our custodian. మా స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత మీకు ఉంది. రెవెన్యూ మంత్రి గారు అంటున్నారు, ' మాకు ఎలాగూ లేదండి, కనీసం మీకు అయినా ఉండాలండీ ' అని ఏమిటో వుండేది అది నాకు తెలియదు. కానీ దయచేసి ఆయన ఎఫెండ్ అయిన వ్యక్తి. ఆయనకు అవకాశం ఇవ్వండి. All the Members should appreciate. తర్వాత ఆయన తప్పు చెబితే మీరు ఎంక్వైరీ చేసుకుని ఏమి చేయదలచుకున్నారో అది చేయండి.. చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వకపోతే , శాసన సభ్యులను మీరు ప్రొటెక్ట్ చేయకపోతే, మీ ప్రభుత్వం యాటిట్యూడ్ ఈ విధంగా వుంటే ఇక మేము ఎవరికి చెప్పుకోవాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు వినండి. నిన్న వారు సభలో లేరు. వారిని గురించి చర్చ వచ్చింది. కనుక నేడు ఆయన పర్సనల్ ఎలిగేషన్స్ మీద చెప్పాలి. అంతేగానీ ఎ.ఇ చరిత్ర, అక్కడి చరిత్ర చెబుతూ ఇలా సమయాన్ని వృధా చేయకూడదు. అక్కడ జరిగిన సంఘటన గురించి చెప్పమనండి. అక్కడ ఎ.ఇ ఏమి చేశారో, అతను ఏమి సంపాదించాడన్న దాని గురించి చెప్పనవసరంలేదు.

శ్రీ జె. కృష్ణా రావు :- అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ ఒక అధికారి తప్పు చేస్తే డిడిఆర్‌సి మీటింగులో మాట్లాడవచ్చు అన్నారు. డిడిఆర్‌సి ఉంది అన్నారు.

డా. ఎన్.జనార్దన్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు వెనుక వేసుకుని వస్తున్నారంటున్నారు. మేము ఆ ఎ.ఇ. ని వెనుకేసుకుని రాలేదు. డిడిఆర్‌సిలో కూడా ఎమ్ఎల్ఏ లు చెప్పవచ్చు అన్నాము. ఆ ఎమ్ఎల్ఏ గారు జైలుకు వెళ్లినందుకు మేము కూడా మా బాధను వ్యక్తం చేశాము.

తేదీ. 7 న ఎస్.ఇ కి ఫోను చేస్తే , ఆయన మరుసటి రోజు ఇప్పిస్తామన్నది వాస్తవం అవునా కాదా? పర్సనల్ ఎలిగేషన్ అనడం కాదు ఎ.ఇ. గారు ఒక వేళ ఏమైనా తప్పు చేసి వుంటే దీనిని వారు డైవర్ట్ చేస్తున్నారు. ఆయన తప్పు చేసి వుంటే కంప్లైంట్స్ ఇచ్చారా? కలెక్టరుకు ఫిర్యాదు చేశారా? ఎస్.ఇ. కి ఫిర్యాదు చేశారా? ఏమీ చేయలేదు. కానీ ఇప్పుడు వారు అనవసరంగా సభను తప్పుదోవ పట్టించేందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ పేరుతో వారికి అవకాశం

ఇస్తే ,ఆయన చేసిన పొరపాటును ఈ విధంగా చెబుతున్నారు. ఇదంతా ఒక డ్రామా. ప్రజల్లో డ్రామాలో ఆఖరి అంకంగా వుంది. మళ్లీ అసెంబ్లీలో ఇలా చెబుతున్నారు.

శ్రీ జె.కృష్ణారావు :- అధ్యక్షా, అధికారులు డిడిఆర్‌సి మీటింగులో పై అధికారులకు చెప్పవచ్చు అన్నారు. ఈ ట్రాన్స్‌కో లీలలు చూస్తే ఇప్పుడు కాదు 3 సంవత్సరాల క్రితమే కనీసం ప్రతి డిడిఆర్‌సి మీటింగులో కూడా ముఖ్యంగా ఎస్.సి లకు , ఎస్.సి కార్పొరేషన్ ద్వారా ఎస్.సి లకు ఇచ్చిన బావులకు సంబంధించిన ఎలక్ట్రిఫికేషన్ గురించి చూసినట్లైతే ఎలక్ట్రిసిటీ బోర్డు బావులకు కనెక్షన్స్ ఇచ్చాము అని రిపోర్టులో వారు చూపించారు. అది వాస్తవం కాదు. ఎస్.సి కార్పొరేషన్ వారు వెల్ టు వెల్ టోటల్ ఇనిస్పెక్షన్ చేసి ఎస్.సి. కార్పొరేషన్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. అందులో ఏ మాత్రం ఇంప్లిమెంట్ చేశారో చూడండి. కనీసం 20 శాతం కూడా ఇంప్లిమెంట్ చేయబడలేదు. వారి రిపోర్టు అంతా పూర్తి తప్పుల తడకగా వుంది. ఎస్.సి. బావులకు కరెంట్ కనెక్షన్స్ ఇవ్వకుండా ఇచ్చినట్లుగా రికార్డులు చూపుతున్నారు. ఇది వున్న వాస్తవం .

గ తంలో కూడా వనపర్తి ఎ.ఇ. ఆఫీసు వద్ద నిరాహార దీక్ష చేయడం జరిగింది. తాండాలకు గానీ , ఎస్.సి, బి.సి.లకు గానీ కరెంటు ఇవ్వవలసిందిగా మూడున్నర సంవత్సరాల క్రితం ట్రాన్స్‌కోను అడిగినప్పటికీ .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కృష్ణా రావు గారూ ఈవిషయాలను గురించి మీరు ఎలక్ట్రిసిటీ డిమాండ్స్‌లో చెప్పాలి. ట్రాన్స్‌కోకు సంబంధించి ఇప్పుడు మొత్తం చెబుతున్నారు. నోనో ....

శ్రీ జె.కృష్ణారావు :- ట్రాన్స్‌కో వారి రిపోర్టు పూర్తిగా తప్పు గా వుంది. మీరు ఒకసారి ట్రాన్స్‌కో వారు యిచ్చిన రికార్డులను పరిశీలించండి. ఆ విధంగా పరిశీలించిన తర్వాత వాళ్ల రికార్డుల ప్రకారం అన్ని వున్నట్లైతే , కనీసం 50 శాతం సరిగా వున్నాసరే ఈ రోజు నేను నా పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. లేక పోతే వారిని చేయమనండి. ఇక్కడ రికార్డులు ఒకటి చూపుతున్నాయి. రికార్డులకు వాస్తవాలకు పొంతన లేదు. ఈ విషయమై డిపార్ట్‌మెంట్ వారికి చెప్పిచెప్పి విసిగి వేసారిపోయి, రైతుల పంటలను కాపాడడానికై ఆ అధికారిని నిలదీసి, వారి స్టార్టర్స్‌ను వారికి ఇప్పించడం జరిగింది. ప్రజా ప్రతినిధిగా అది నా బాధ్యత. వారు ట్రాన్స్‌ఫారాలను అమ్ముకున్నారు, పోల్స్‌ను, వైర్స్‌ను అమ్ముకున్నారు. ట్రాన్స్‌కో వారి పరిస్థితి ఆ విధంగా వుంది. అది అవినీతికి ఆలవాలం . అవినీతికి నిలయం .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కృష్ణా రావుగారూ మీరు ట్రాన్స్‌కో గురించి మాట్లాడుతున్నారు. మీరు మీకిచ్చిన అవకాశం ఎక్స్‌ప్లనేషన్ చెప్పడానికి మాత్రమే.

శ్రీ జె.కృష్ణా రావు :- రైతులకు శాంక్షను చేయబడిన కరెంటు గురించి అధికారులు చేసిన విధానానికి వారికి తీసుకు వెళ్లిన స్టార్టర్స్ తిరిగి ఇప్పించడం జరిగింది. దానిని వారు రైతులు దొంగతనం చేశారంటూ కేసులు పెట్టారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు పర్సనల్ ఎలిగేషన్ గురించి చెప్పండి. ట్రాన్స్‌కో చరిత్ర గూర్చికాదు.

శ్రీ జె.కృష్ణారావు :- ఈ విషయం ఒక వేపనగండ్ల గ్రామానికి సంబంధించింది కాదు. వారు మొత్తం రాష్ట్రంలో, చాలా గ్రామాలలో నిర్బంధంగా స్టార్టర్స్, వైర్స్, మోటార్స్, సర్వీస్ వైర్స్‌ను కట్ చేయడం జరిగింది. దాని మూలంగా రైతులు లక్షలాది రూపాయలను నష్టపోయారు. ఈ విధంగా చేసిన వారిపైన కేసులు పెట్టకుండా నిజాయతీగా , రైతులకు న్యాయం చేయాలని నేను ప్రయత్నం చేస్తే అది తప్పు అయింది. అవినీతి అధికారులను తమరు వెనుకేసుకుని వస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– మీరు 304 కు సంబంధించి మాట్లాడాలి.

ఉ.11.10

నిన్న అసెంబ్లీలో దయాకరరెడ్డిగారు, మంత్రి జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ గతంలో కూడా ఈ ఎంఎల్ఏ ఎంఆర్ఓపైన దుర్భాషలాడి ట్రాన్సఫర్‌చేసి పంపించారు అన్నారు. వాస్తవం ఏమంటే, విఠల్ అనే ఎంఆర్ఓ కోడేరు మండలం ఆఫీసులో జన్మభూమికి వెళ్లేముందు పత్రికా విలేఖరుల ముందుట, అందరి ముందట , మీరు జన్మభూమికి వెళ్లి ఏమి హామీ ఇస్తారు, ఏమి నెరవేరుస్తారు అంటే '' మాకు అధికారం ఎక్కడ, నిధులు ఎక్కడ, మేము ఏమి చేస్తాము, వాళ్ల చెప్పింది చేస్తాము, మా చేతుల్లో ఏమివుందని అన్నారు.'' మీ చేతులో లేనిది ఎట్లాగు చేయలేరు కనీసం మీరు నిజాయితీగా పనిచేసినా బాగుంటుంది, కనీసం అది అన్నా మీ చేతుల్లో వుందిగా ఆ పని చేయండి అంటే, ఆ ఎంఆర్ఓ మాట్లాడుతూ రైతులు ముందట, విలేఖురుల ముందట, నోడల్ ఆఫీసర్ ముందట నిజాయితీ ఎక్కడ వుంది దేవుని దగ్గరే అవినీతి వుంది, రాజకీయ నాయకుల దగ్గర అవినీతి వుంది, నేను తింటే తప్పు ఏమిటి అని ఒక ఎంఆర్ఓ అందరి సమక్షంలో మాట్లాడితే అప్పటికప్పుడు బాహాటంగా నిస్సిగ్గుగా అవినీతి గురించి మాట్లాడుతున్నావు మీలాంటి అవినీతి అధికారులవల్ల ప్రజలకు ఎట్లా న్యాయం జరుగుతుంది, ఇది మాట్లాడడం తప్పు కదా అంటే అతను ఆర్గ్యుమెంటుకు దిగారు. అప్పటికప్పుడు ప్రినిపల్ సెక్రటరీగారికి ఫోను చేస్తే అతని పైన విచారణ చేసి అతన్ని ట్రాన్సుఫర్ చేశారు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఏమి చెబుతారండి, సమయం వృధా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అంటే ఏమి చెబుతున్నారండీ, సభా సమయం వృధా చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ జె.కృష్ణారావు:అధ్యక్షా, మంత్రిగారు వ్యక్తిగతంగా నాపైన లేనిపోని అభండాలు వేశారు. మంత్రి నాగం జనార్ధనరెడ్డిగారి స్వభావం ఏమిటో వ్యక్తిత్వం ఏమిటో, వారి నిజాయితీ ఏమిటో ప్రజలకు మొత్తం తెలుసు.

(అంతరాయం)

మరికల్లులో పనిచేయకుండా బియ్యాన్ని పట్టిఇస్తే బియ్యం దొంగలని వెనుకవేసుకొచ్చిన మంత్రి ఈ మంత్రిగారు.

(షేమ్, షేమ్ అని కాంగ్రేస్ శాసన సభ్యులు అన్నారు)

నిన్న చిక్కేపల్లిలో పని చేయకుండా దొంగతనంగా బియ్యం రవాణా చేస్తూవున్న లారీని పట్టుకొంటే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యకర్తలపైన నాన్‌బైల్‌బుల్ వారెంటు ఇస్యూ చేస్తే వాళ్లను వెనక వేసుకొచ్చిన మంత్రిగారు ఈ మంత్రిగారు.

(షేమ్, షేమ్ అని కాంగ్రేస్ శాసన సభ్యులు అన్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కృష్ణారావుగారు మీకు పర్మిషన్ ఇచ్చింది మీకు పర్శనల్‌గా నిన్న డ్యామేజి అయిన దాని మీద ఇవ్వడం జరిగింది. మీరు మంత్రిగారి మీద మాట్లాడడానికి ఇంకా చాలా వేదిక వుంది. ఇది సమయం కాదు.

శ్రీ జె.కృష్ణారావు:అధ్యక్షా, కేవలం రైతుల పక్షాన నిజయితీగా రైతుల బాధలను తొలగించడానికి వాళ్లను కాపాడడానికి నిజయితీగా పోరాటం చేస్తే తెలంగాణా రైతులపట్ల ఈ ప్రభుత్వానికి ఎంత అభిమానం వుందో, అన్యాయంగా, అక్రమంగా కేసు పెట్టారు. ఇటువంటి కేసులు వందసార్లు పెట్టినా వందసార్లు జైల్లో పెట్టించినా నేను వెనుకకు పోయేవాడిని కాను. ఎక్కడైనా తప్పుచేస్తే ప్రజాప్రతినిధిగా నిలదీసే అధికారం వుంది. ఈ మంత్రిగారు లేనిపోని అభండాలు వేశారు. డిడిఆర్‌సి మీటింగ్‌లో మంత్రిగారు నిజాయితీగా మాట్లాడుతూవుంటే , ఈ మంత్రిగారు ఇంత నిజాయితీగా మాట్లాడుతున్నారు అవినీతి లేదా అంటే నేను అన్న మాట కాదు , దయకరరెడ్డిగారు వేళ్లు చూపించి ఒకటి కాదు రెండు వందల కోట్ల రూపాయలకు పడగలెత్తారని స్వయంగా చెప్పిన మాట.

(షేమ్, షేమ్ అని కాంగ్రెస్ శాసన సభ్యులు అన్నారు)

శ్రీ పి.అశోకగజపతిరాజు:అధ్యక్షా, తమరు రూలు 284 క్రింద గౌరవ సభ్యునికి మీరు పర్మిషన్ ఇచ్చారు. రూలు 281 క్రింద తమరి అనుమతి లేకుండా దయాకరరెడ్డిగారికి, జనార్దనరెడ్డిగారికి సమయం ఇవ్వవలసివుంటుంది. 281 క్రింద ఇస్తే మళ్లీ ఇంకా ఏదైనా పర్సనల్ అభాండాలు వచ్చాయి అనుకో మళ్లీ 284కు వెళ్లవలసి వుంటుంది.
ఉ.11.20

తమరికి నా మనవి ఏమంటే ఆయన దయాకర్‌పైన, జనార్ధన్‌రెడ్డిపైన ఎలిగేషన్స్ పెట్టారు. They have tobe given an opportunity for explanation. అంతేకాదు, all irrelevant things may kindly be removed from the records. లేకపోతే భావితరాలకు ఇలాంటి లెజిస్లేటర్స్ ఉన్నారని తెలిస్తే మమ్మల్ని క్షమించరు. ఇటువంటి అపోజిషన్ ఉండేదా అని భావితరాల వారికి ఆశ్చర్యం కలుగుతుంది. ఈ విషయంలో వారికి ఏమాత్రం మొహమాటం ఉండదు కనుక దయచేసి అవి కూడా రికార్డ్స్‌నుండి తొలగించాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, అశోకగజపతిరాజు ఈరోజు మాట్లాడిన విషయం నిన్న మాట్లాడితే చాలా బాగుండేది. ఆయన పార్టీకి సంబంధించిన మంత్రులు, ఆయన పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు సభలో లేని మరొక గౌరవసభ్యుని మీద ఎలిగేషన్ చేసేప్పుడు ఈరోజు, ఇంతకుముందు మీతో చెప్పిన మాట నిన్న చెప్పినట్లయితే చాలా బాగుండేది. మేము ఈవిధంగా చెబితే మరలా వారికి అవకాశం ఇవ్వాల్సివస్తుందని, కనుక దయచేసి ఇది చేయవద్దని, భావితరాలు క్షమించవని, ఇటువంటి ప్రభుత్వం ఉండేదా అని భావితరాలకు తెలిస్తే క్షమించరనే విషయం నిన్న వారి సభ్యులకు చెబితే బాగుండేది. మీకొక నీతి మరొకరికి మరొక నీతి ఉండకూడదు కదా? దయచేసి ఈ విషయం గుర్తుంచుకోవాలి.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, నిన్న నోటీస్ వారు చదవి వుంటే బాగుండేది. అది ఇష్యూపైన ఉంది, ఎలక్ట్రికల్ ఇష్యూపైన ఉన్నది. వారే ఆ గౌరవసభ్యుల పేరు చెప్పారు, వారే ఈ సబ్జక్ట్‌ను డైవర్ట్ చేశారు. అయ్యా రాజశేఖరరెడ్డిగారూ, తమకు కోటి దండాలు.

శ్రీ కె. దయాకరరెడ్డి(అమరచింత): సర్, నేను నిన్న కొన్ని విషయాలు సభలో చెప్పిన మాట వాస్తవ ం. సాటి శాసనసభ్యునిగా నాకు సానుభూతి ఉంది. ఆ సానుభూతితోనే ఆయన చేసిన కార్యక్రమాలు ఇట్లా ఉన్నాయని, ఫ్రస్టేషన్‌లో

ఉన్నట్లు ఉన్నారని, ఆలోచించండనే విషయం చెప్పాను, తప్పులేదు. ఈ హౌస్‌లో నేను చెప్పిన విషయం ప్రూవ్ చేయటానికి సిద్ధంగా ఉన్నాను. కొల్లాపూర్, అమరచింత, మహబూబ్‌నగర్‌లలో ఏ డయాస్‌పైన మాట్లాడమన్నా నేను సిద్ధమే, I am prepared. రూ.200 కోట్లు విషయం చెబుతూ జనార్ధనరెడ్డిగారు, దయాకరరెడ్డిగారు అన్నారు. మా ఆస్తుల వివరాలు స్పీకర్‌గారివద్ద ఉన్నాయి. కాని వారి ఆస్తుల వివరాలు మాత్రం ఇవ్వలేదు. మేమంతా ఇన్‌కంటాక్స్ కడుతున్నాము. మేము నిన్న ఏవైతే ఆరోపణలు చేశామో still I am prepared to prove. కొల్లాపూర్, అమరచింత, మహబూబ్‌నగర్ డయాస్‌లలో ఎక్కడైనా సరే సిద్ధంగా ఉన్నాను. వారు కన్‌స్ట్రక్ట్ చేసిన బిల్డింగ్ డిస్‌మాంటిల్ చేయమని ఆర్డర్ వస్తే ఆ ఫైల్ కాల్చేసిన మాట వాస్తవమా, కాదా? అటువంటి వ్యక్తి ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నాడు. ఆ ఫైల్ ఎవరు కాల్చారనే విషయంలో ఎంక్వయిరీ జరుగుతుంటే నా ఇంటికి వచ్చిన మాట వాస్తవమో, కాదో అడగండి సర్. నా ఇంటికి వచ్చి రిక్వెస్ట్ చేసిన మాట వాస్తవమా, కాదా? ఇది ఒక్కటి చాలు. కాదని అనమనండి. ఈ విషయమై మా ఇంటికి రాలేదని, ఆ ఫైల్‌గురించి అడిషనల్ ఎస్పీతో మాట్లాడమని నన్ను అడగలేదనే ఒక్క మాట చెప్పమనండి. This is enough. కాదని చెప్పమనండి. వందమంది ప్రూఫ్ ఉన్నారు, టేప్ అయినది.

శ్రీ జె. కృష్ణారావు: దయాకరరెడ్డి, మంత్రిగారు రెండు మాటలు చెప్పారు. కేసు రిజిస్టర్ చేసినప్పటికీ పర్సనల్ బాండ్‌పైన బెయిల్ తీసుకుని బయటకు రావటానికి అవకాశం ఉన్నప్పటికీ కేవలం రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో పర్సనల్ బాండ్ తీసుకోకుండా జైలుకు పోయారనే ఆరోపణ చేశారు. అధ్యక్షా, వాస్తవంగా పర్సనల్ బాండ్‌పైన బెయిల్ తీసుకోవాలంటే ఒక్క నిమిషం పని. But it is a question of morals, it is a question of ethics, it is a question of values. తప్పు చేయలేదు. మా మొదటి డిమాండ్ ఏమంటే ప్రభుత్వం రైతులకు పంట నష్టం చెల్లించేదాకా పర్సనల్ బాండ్ తీసుకోనని అన్నాను, ఆ మాటకే కట్టుబడి ఉన్నాను. ఇది రాజకీయం కాదు. ఉద్యోగులు రైతులను బజారుకు ఈడ్చి అవమానించారు. ఆ రైతులకు క్షమార్పణ చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. పాలమూరు జిల్లాను ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్నారు. అనంతపురం జిల్లాకు ముఖ్యమంత్రిగారు ఏవిధంగానైతే ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటించారో అదేవిధంగా పాలమూరు జిల్లాకు కూడా రూ.500 కోట్లతో ఒక ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటించి ఈ కరువులో రైతులను ఆదుకునేదాకా, ఈ మూడు డిమాండ్స్ తీర్చేదాకా పర్సనల్ బాండ్‌పై సంతకం పెట్టనన్నాను. అంతేగాని ఇది రాజకీయం కాదు. దయాకరరెడ్డిగారు బిల్డింగ్‌గురించి అప్పు చేశానని అన్నారు. నేను వ్యక్తిగత విషయాల జోలికి పోవటంలేదు. వ్యాపారరీత్యా నేను కాదు, ప్రతిఒక్కరూ అప్పు తెస్తారు. అప్పు చేసింది వాస్తవమే. అప్పు చేశానుగాని అవినీతి చేయలేదు. వీరిని గుండెమీద చేయి వేసుకుని చెప్పమనండి. ఈ రోజు కాదు, ఏ రోజు కూడా నన్ను వేలెత్తి చూపే స్థాయికి వీరు ఎదగలేరు. ఇది వాస్తవం. దయాకరరెడ్డిగారి విలువలగురించి అందరికీ తెలుసు. నేను వ్యక్తిగత విషయాల జోలికి పోకూడదు. కాని పరిస్థితి వచ్చింది కాబట్టి, వేలెత్తి చూపించారు కాబట్టి ఈ విషయం ప్రస్తావిస్తున్నాను. మీ పూర్వం సంగతి అందరికీ తెలుసు. ఆత్మకూరులో క్యాబరే డాన్సులు పెట్టి ఆడించిన విషయం అందరికీ తెలుసు. మునిసిపల్ అధికారి నాగం జనార్ధనరెడ్డిగారి బంధువు, విజిలెన్స్ అధికారి దయాకరరెడ్డిగారి బంధువు. వీరిద్దరూ కలిసి చేశారు. ఈరోజు బి.ఆర్.ఎస్. క్రింద ఎన్నో బిల్డింగ్స్ రెగ్యులరైజ్ చేశారు. 1995లో ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు ఉన్నప్పుడు జూబ్లీహాల్‌లో 2.5 ఎస్.ఎఫ్.టి. ఇస్తామంటే ఆరోజు 12 స్టోరీడ్ బిల్డింగ్ అప్లై చేశాను. ఎయిర్‌లైన్స్ క్లియరెన్స్, ప్రతి క్లియరెన్స్ ఉన్నది. ఆయన రెగ్యులరైజ్ చేసిన బిల్డింగ్. ఒక్క బిల్డింగ్ చూపించమనండి. అన్నీ యాజ్ పర్ రూల్స్ కట్టాను. కేవలం రాజకీయ కక్ష్యతో వాస్తవాన్ని అవాస్తవంగా చిత్రీకరించడం కొరకు వీరు వారి అధికారాలను అడ్డం పెట్టు కుని రాజకీయం చేస్తున్నారు. ''ఇంట గెలవలేక రచ్చ గెలిచినట్లు'' జిల్లాలో గెలవలేక ఇక్కడి వ్యాపారం ఏవిధంగా నష్టంచేయాలో, ఏవిధంగా ఇబ్బందులు కలుగచేయాలనే తలంపుతో తప్పుడు కార్యక్రమాలు చేస్తున్నారు. ఎన్ని చేసినప్పటికీ మేము ప్రజల పక్షాన, రైతుల పక్షాన ఉంటాము. ప్రజల సమస్యలపైన పోరాడటానికి సిద్ధంగా ఉన్నాము. ఈనాడు రాజకీయాల్లోకి వచ్చింది సంపాదించుకోవటానికి కాదు. భగవంతుడు ఇచ్చింది మాకు ఉంది. రాజకీయాల్లోకి సంపాదించుకోవటానికి రాలేదు, కేవలం ప్రజాసేవ చేయటానికే వచ్చాము. వీరు నాపై వేలెత్తి చూపించే స్థాయికి ఎన్నడూ దిగజారను.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నిజం చెప్పాలంటే ఇది ఒక దురదృష్టకరమైన విషయం. ఆయనపైన కొన్ని ఎలిగేషన్స్ వచ్చాయని, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తానని......................

(అంతరాయం)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. సభ టైమ్‌ను సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉన్నది. కౌల్ అండ్ షక్దార్‌లో 413వ రూల్ చూస్తే it is very clear.. I am refering to Para No.2 It says "After the personal explanation has been made, no further questions are allowed on it. If the allegations are denied on the Floor of the House the denial normally accepted by the Member who made the allegations even if the latter is not satisfied with the personal explanation, no further statement is allowed, the idea being not to convert it into a debate.

So, it is very clear. The Hon'ble member has made his point very clear. The request is not to continue the debate.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, what Mr. K.R. Suresh Reddy had stated was a fact and a one hundred per cent correct one. There is no dispute on that. The problem here is, in the name of personal explanation, allegations were raised against two Members.
ఉ.11.30

This is the practical problem. రూల్స్‌కు మనం పరిమితమైతే ఈ సమస్యలే రావు. నాకు తెలుసు. ఎవరికి వారే నేనే కరెక్ట్... నేనే కరెక్ట్ అనుకుంటారు. If the accused says that it is not correct then it goes to the Speaker. అప్పుడు స్పీకర్ గారు తీసుకునే నిర్ణయాన్ని అందరూ పాటించాలి. కాబట్టి పార్లమెంటరీ ప్రొసీజర్‌ను అందరూ పాటించాలని కోరుతున్నాను. Let us give them opportunity and hope that they will behave like parliamentarians.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు దురదృష్టకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గౌ.సభ్యులొకరి మీద పర్సనల్ అలిగేషన్స్ చేశారని దానిపై ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి తమరి పర్మిషన్ తీసుకున్నారు. కాని మళ్లీ నాపై కౌంటర్ అలిగేషన్స్ చేయడం దురదృష్టకరం . నేను ఏమి మాట్లాడానో ఒకసారి చూడమనండి. స్టార్టర్లు తీసుకువెళ్లారని ఏడున ఎస్.ఇ. గారికి ఫోన్ చేస్తే ఆయన ఎనిమిదిన వాటిని ఇప్పిస్తానని చెప్పినప్పటికీ పొద్దున్నే ఆరున్నర గంటలకు తనే సొంతంగా కారు నడుపుకుంటూ వెళ్లి ఏఈని ఆ రైతు బావి దగ్గరకు తీసుకువెళ్లి హ్యుమిలియేట్ చేశాడని ఆ అధికారే కంప్లెయింట్ చేశారు కాని గవర్నమెంటు ఎలాంటి కేసు పెట్టలేదు. ఏఈని తీసుకువెళ్లింది ఆ రైతు వెంకటరెడ్డి బావి దగ్గరకు. కాని ఆ విషయం వారు చెప్పలేదు. ఆ రైతు నాలుగు సంవత్సరాల నుండి రెండు రెండు పంటలు పండించుకున్నప్పటికీ బిల్లులు కట్టడం లేదని చెప్పాను. నేను మాట్లాడింది అది. కాని ఈ రో జున కౌంటర్ అలిగేషన్ చేస్తున్నారు.శాసనసభ్యులు తనపై దౌర్జన్యం చేసినట్లు ఏఈనే పోలీసు కంప్లెయింట్ ఇస్తే దానిపై పోలీసులు అరెస్ట్ చేసిన తరువాత బెయిల్ ఇస్తామన్నా రిజెక్ట్ చేశారు. మేజిస్ట్రేట్ బెయిల్ ఇస్తామన్నా రిజెక్ట్ చేశారు. డీడీఆర్‌సీ మీటింగ్‌లో అందరం కలిసి ఒక అగ్రిమెంటుకు రావడం జరిగింది. దానిపై ఆయన నిర్ణయం కొరకు ఆపాము. మళ్లీ హైదరాబాదు నుంచి ఏమి ఫోను వచ్చిందో ఏమో దాని గురించి ఏమీ చెప్పలేదు. ఈరోజు నాపై అభాండాలు మోపుతున్నారు. రేపు కోర్టులో ఈ విషయానికి సంబంధించి మెజిస్ట్రేట్‌తో చెప్పవలసిన విషయాలను ఇక్కడ సభలో చెబుతున్నారు. ఏ.ఇ.ని హుమిలియేట్ చేశారు కాబట్టి ఆయన కేసు పెట్టారు. దానికి సంబంధించి కోర్టు నిర్ణయం తీసుకుంటుంది. దాన్ని ఇక్కడ సభలో ప్రస్తావించనవసరం లేదు. వారికి కోర్టులంటే గౌరవం లేదు. ఈరోజు కౌంటర్ అలిగేషన్స్ చేస్తున్నారు. జనార్ధన్‌రెడ్డి అంటే ఎటువంటి వాడో రాష్ట్రమంతా తెలుసు . రాజకీయంగా నన్ను ఎదుర్కొనే శక్తి లేక నాపై అభాండాలు మోపి ప్రజలలో నామీద విశ్వాసం పోయేలా

మాట్లాడుతున్నారు. ఈనాడు వారు రైతుల గురించి మాట్లాడుతున్నారు. 1993-94లో వారు అధికారంలో వున్నపుడు ఒక అర్థ గంట కూడా కరెంటు ఇచ్చి పంటలు కాపాడలేకపోయారు. ఇప్పుడు పెండింగు ప్రాజెక్టుల గురించి పాద యాత్రలు చేస్తున్నారు. వారు 1989-90లో అధికారంలో వున్నారు, అప్పుడు వారికి ప్రాజెక్టులు కనబడలేదు. పాద యాత్రలు చేయలేదు. ఈనాడు మా ప్రభుత్వం భీమా మొదటి దశను ప్రారంభించడం జరిగింది. ఏప్రిల్‌లో కల్వకుర్తి కూడా ప్రారంభించడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడి నాయకత్వంలోని ఈ తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు చేయవలసిన సహాయమంతా చేస్తోంది. వారి పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నది. కాని వారికి రైతుల చేలు ఎండిపోతే ఆనందం . తెలుగుదేశం ప్రభుత్వం రైతుల పంట చేలు కాపాడడం చూసి వారికి కళ్లు కుడుతున్నాయి. నా ఆస్తి రెండు వందల కోట్లకు పైగా వుందంటున్నారు. నా ఆస్తుల వివరాలన్నీ స్పీకర్ గారి దగ్గర వున్నాయి. రెండు వందల కోట్లకు పైగా వున్నట్లయితే వాటిని కాంగ్రెస్ వాళ్లంతా కలిసి పంచుకోండి.

**SRI D. SRINIVAS:** I am on a point of order. అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణారావుగారు మీ పర్మిషన్‌తో ఆ సంఘటనకు సంబంధించిన వివరాలను nut-shell గా చెప్పారు. ఈరోజు మంత్రిగారు ఆ విషయాలు చెప్పలేదు, ఈ విషయాలు చెప్పలేదని అంటున్నారు. మీరు అన్ని విషయాలు చెప్పడానికి పర్మిషన్ ఇచ్చి వుంటే ఆయన కూడా మూడు గంటలు తీసుకుని చెప్పి వుండే వాడు. కాని అంత సమయంపాటు ఆ విషయాన్ని చర్చించడానికి సభకు ఆమోదయోగ్యం కాదు. నిన్న దీనికి సంబంధించి మంత్రిగారు మాట్లాడారు. సిఎం గారు జవాబు చెప్పారు. As per Rule, let us close it.

(Interruptions from the Congress benches)

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః** పర్సనల్ అలిగేషన్స్ చేసినందుకు ఆయనకు అవకాశం ఇచ్చాను.

శ్రీ డి. శ్రీనివాస్ః ఆయన గురించి మాట్లాడాడని ఈయన, ఈయన గురించి మాట్లాడాడని ఆయన అనుకుంటూ పోతే there is no end to this. దయచేసి క్లోజ్ చేద్దాం .

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః** దయచేసి సబ్జెక్టుకు కన్‌ఫైన్ కండి, చాలా సబ్జెక్టులున్నాయి

**DR. M. V. MYSOORA REDDY**(Kamalapuram)**:** ÿSir, I am on a point of order. I want to bring it to your notice that " A Member has a right to make personal explanation notwithstanding the fact that the allegations made against him in the House did not relate to him in the capacity as Member of Parliament or otherwise. " I request you to remove it from the records. జరిగిన విషయాల మీద సభ్యుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పారు. అది సభ్యుని హక్కు . సభ్యుడు మాట్లాడిన తర్వాత మినిస్టర్‌గారు ఆవిధంగా మాట్లాడడం భావ్యం కాదు. అది సభా సాంప్రదాయం కూడా కాదు. కాబట్టి ఆయన మాట్లాడిన విషయాలు రికార్డు నుంచి తొలగించండి.

**SRI P. ASHOK GAJAPATHI RAJU:** If one one Member accuses another Member and if both are sticking to their guns saying that they are correct then the matter has to be referred to the Speaker.This can also be referred to the Hon'ble Speaker, she can summon both the Members concerned and she can arrive at some decision. This is what the parliamentary practices demonstrate.
ఉ.11.40

Mr. DEPUTY SPEAKER:- Now 304

డా. ఎస్. అరుణః అధ్యక్షా, ఆరోగ్య విషయంలో ఏటా యాభై లక్షల మంది పసిపిల్లలకు ప్రాణాంతకమైన జబ్బులుగా వున్న ఈ ఆరు వ్యాధులు క్షయ, తట్టుగాని....................

( అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీకు కూడా అవకాశం ఇచ్చాను కదా, దయచేసి కూర్చోండి. దయాకర్‌రెడ్డిగారూ, మీకు కూడా అవకాశం ఇచ్చాను గదా, 304 జరగాలి కదా! దయచేసి కూర్చోండి. దయచేసి సభాసమయాన్ని వృధా చేయకండి. దయాకర్‌రెడ్డిగారూ, దయచేసి కోఆపరేట్ చేయండి.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, దయాకర్‌రెడ్డిగారు నిన్ననే అలిగేషన్స్ చేశారు, మళ్లీ ఈరోజు ఏమిటి?

శ్రీ కె. దయాకర్‌రెడ్డిః అధ్యక్షా, ఇష్యూ మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు సంబంధించినది. ఇష్యూ దాని మీద తీసుకొచ్చారు. జిల్లాపరిషత్ మీటింగులో గాని, డిడిఆర్‌సి లోగాని ఇదే శాసనసభ్యులు ఒక రెజల్యూషన్ పెట్టారు. కాపీ కావాలంటే మీకు పంపిస్తాను. రెజల్యూషన్ ఏమంటే, ఎవరైతే ఖరీఫ్, రబీలలో పంటలు వేసుకున్నారో, ఎవరైతే కరెంటు బిల్లులు కట్టగలరో..........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దయాకర్‌రెడ్డిగారూ, ఇష్యూకు కన్‌ఫైన్ కండి, అలిగేషన్స్ చేయకండి.

శ్రీ కె. దయాకర్‌రెడ్డిః అక్కడ రెజల్యూషన్ వారు కూడా ప్రపోజ్ చేశారు. చిన్నారెడ్డిగారు కూడా ప్రపోజ్ చేశారు. ఎవరైతే డబ్బులు కట్టగలరో వారి దగ్గర బిల్లులు వసూలు చేయవచ్చని ప్రపోజ్ చేశారు. ఆ తర్వాత 28 వ తారీఖున ''కానిస్టిట్యూయన్సీకి రాని కొల్లాపూర్ ఎంఎల్ఏ '' అని పేపర్లలో ఒక ఇష్యూ వచ్చింది. దాంతో వచ్చింది ఈ సమస్యల్లా . అక్కడి నుంచి మొదలైంది విషయం . అందులో క్లియర్‌గా వ్రాశారు, ఎంఎల్ఏ అయిన తర్వాత అందరినీ దూరం చేసుకున్నారు. బంధువులను తప్ప ఎవ్వరినీ పలకరించడం లేదని, రాజకీయ ఎత్తుగడలు వేసి కంటిన్యూ అవుతున్నారని చెప్పి క్లియర్‌గా పేపర్లలో వుంది. దాంతో మొదలైంది సమస్య . కృష్ణారావుగారు మాట్లాడుతూ, దయాకర్‌రెడ్డి పరిస్థితి అందరికీ తెలుసని ఆరోపణ చేశారు. అధ్యక్షా, నేను ఈ సభలో ఛాలెంజ్ వేసి అడుగుతున్నాను. ఇక్కడ వున్న సభ్యుల్లో యాభై శాతం మంది సభ్యులకు తెలుసు, నా ఆస్తిపాస్తులేవి, అత్తగారు ఇచ్చిన ఆస్తిపాస్తులేవో అందరికీ తెలుసు . కాబట్టి దాని జోలికి పోనవసరం లేదు. అయితే వారు ఒక పదం వాడారు. నేను క్యాబరే నడిపించానన్నారు. ఆయనను ప్రూవ్ చేయమనండి. ఒక్క కేసును ప్రూవ్ చేయమనండి. నేను ఆయన మీద చేసిన అలిగేషన్స్ ప్రూవ్ చేస్తాను. మేము రాజకీయాలలోకి రాకముందు వ్యాపారాలు చేసిన మాట వాస్తవమే. అప్పుడు చాలా రకాలైన వ్యాపారాలున్నాయి. ఆ వ్యాపారాలలో నేను కూడా ఒక పార్టనర్‌నే. గవర్నమెంటు వుంది, వాళ్లు లైసెన్స్‌లు ఇచ్చిన ప్రకారం నడుపుకున్నాం, ఒక్క కేసైనా ప్రూవ్ చేయమనండి. దయచేసి ఆయన చేసిన ఆరోపణను విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. ఆయన మీద చేసిన అలిగేషన్స్‌ను రుజువు చేయడానికి నేను రెడీగా వున్నాను. గుమ్మడికాయల దొంగ ఎవరంటే బుజాలు తడుముకుంటున్నారు. మేము వ్యాపారాలు చేస్తున్నపుడు ఆయనగారు ఇక్కడ మెంబర్‌గా వున్నారో లేదో మాకు తెలియదు గాని, ఇక్కడ వున్న చాలా మందికి తెలుసు, ఆ వ్యాపారాలలో నేను భాగస్వామినైనా నా క్యారెక్టర్ ఏమిటో, ఎంత స్ట్రిక్ట్‌గా వ్యవహరించానన్నది చాలా మందికి తెలుసు . పేర్లు చెప్పనక్కర్లేదు. పలు రకాల వ్యాపారాలలో వున్న మాట వాస్తవం, అందులో ఒక బారు కూడా వుంది. కాదనడం లేదు. అయితే 22 ఏళ్ల క్రింద రాజకీయాలలోకి వచ్చినప్పటినుంచి ఏ వ్యాపారంలో వున్నానో చెప్పమనండి. ఆయన తన ఆస్తిపాస్తులను స్పీకర్‌కు సమర్పించారో లేదో తెలియదు గాని నేను ఎంత ట్యాక్స్ కట్టానో, ఎన్ని ఆస్తిపాస్తుల వివరాలు సమర్పించానో అడిగి తెలుసుకోమనండి. ఆయన ఎంత కట్టాడో, ఎంతమందిని ముంచాడో రుజువు చేయడానికి నేను రెడీగా వున్నాను. ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయో, టిక్కెట్ సంపాదించుకోవడానికి ఏ ఫ్లాట్ ఇచ్చాడో, ఎంత డబ్బు ఇచ్చాడో ఆయన నోటితోటే చెప్పిన దినాలున్నాయి. అవన్నీ ఎందుకు సార్. మనం కన్‌ఫైన్ కావలసింది ఆ ఇష్యూకు.

డిడిఆర్‌సిలో మేము అడిగాం, జిల్లాలో ఎంతోమంది శాసన సభ్యులం వున్నాం, అంతమంది మండలాలలో లేనిది ఆయన మండలంలోనే ఎందుకు సమస్య వచ్చిందనే ఉద్దేశ్యంతోనే చెప్పాం . అక్కడ వున్నటువంటి పార్టీ ప్రెసిడెంటు గాని, ఎంఎల్‌ఏ లు గాని ఏదైతే చెప్పారో దానికి కన్‌ఫైన్ అయి అందరికీ రిక్వెస్ట్ చేశాం . ట్రాన్స్‌కో వాళ్లను రిక్వెస్ట్ చేసి విత్‌డ్రా చేశాం . అంతేగాని రాజకీయ ఎత్తుగడలతో, ప్రజల్లో తిరగలేని పరిస్థితుల్లో వుండి ఈరకంగా చేస్తున్నారని పేపర్లలో వచ్చింది, అంతే తప్ప ఇంకేమీ లేదు. హైదరాబాదులో ఇచ్చిన ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయి, ఎన్ని కేసులు బుక్ అయ్యాయి, బిల్డింగ్ డిస్‌మ్యాంటిల్ ఆర్డర్ ఇచ్చిన దయానందరెడ్డిని ఎన్ని తిప్పలు పెట్టాడు, ఎలా ఫైలును కాల్చేశాడో ప్రూవ్ చేయడానికి నేను సిద్ధంగా వున్నాను. క్యాబరే గురించి ఆయన ప్రస్తావించారు, దాన్ని ప్రూవ్ చేస్తే నేను ఇక్కడి నుంచి వెళ్లిపోతాను. నా ప్రాపర్టీ ఎంక్వైరీ చేయండి, ఆయన ప్రాపర్టీ ఎంక్వైరీ చేయండి, మేము దేనికైనా సిద్ధంగా వున్నాం . మీరు జైళుకు ఎందుకెళుతారు, బెయిల్ తీసుకోండంటే ఎందుకు తీసుకోలేదు? రాజకీయ ఎత్తుగడలు వద్దు, పబ్లిక్‌లో తిరగండి. పబ్లిక్‌లో పేరు తెచ్చుకోండి. అంతేగాని ఇంత మందికి లేని సమస్య మీ ఒక్కరికే వుందా? ఆయన ఒక్కరే అధికారి నెత్తిన స్టార్టర్ పెట్టి మోయించి, అధికారి పట్ల ఆవిధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్నే ఖూనీ చేసే విధంగా మాట్లాడారు. అప్పటికీ కూడా మేమెవ్వరూ ఇన్వాల్వ్ కాలేదు. డిడిఆర్‌సి లో తోటి సభ్యులు రెయిజ్ చేస్తే దానికి శోభనాద్రీశ్వరరావుగారు ఇమ్మీడియేట్‌గా స్పందించారు. మేమంతా కూడా రిక్వెస్ట్ చేశాం . తోటి శాసనసభ్యుడు జైళులో వుండడానికి వీలులేదు, జైళుకు మేమంతా కూడా వస్తామన్నాం, కావాలంటే అడగండి. ఆ తర్వాత అందరమూ కూర్చున్నాం, సార్టవుట్ చేశాం, అది తప్పని చెప్పాం . ఈయన కూడా కొంచెం తగ్గించుకోవాలని చెప్పాం . నేను ఈ విషయాలను మాట్లాడిన మాట వాస్తవం . ఎందుకు మాట్లాడానంటే ఇలాంటివన్నీ జరిగాయి కాబట్టి . ఆ frustration లో ఆయన ఈ పొరపాట్లు చేస్తున్నారు. ఒక ఎంఆర్‌ఓ ను అదే రకంగా నిలదీసి ఇబ్బంది పెట్టారు. ఒక డిఎఫ్‌ఓ ను రూములో బంధించి గొడవ చేశారు. వీపనగండ్ల లో ఒక ఎ.ఇ.ను, లైన్‌మేన్‌ను అదేరకంగా చేశారు. అంతమంది శాసనసభ్యులు జిల్లాలో చేయలేని పని ఆయనొక్కరే చేస్తున్నారని ఎందుకనుకుంటున్నారు? ఎందుకంటే నియోజకవర్గానికి వచ్చేది సంవత్సరానికి ఒకటి, రెండు సార్లు . పేపర్లలో దాని గురించి వచ్చింది కాబట్టి కోపానికి వచ్చి frustration లో పొరపాట్లు చేస్తున్నాడని దాన్ని సర్దుబాటు చేయాలని చెప్పాం తప్ప వేరే ఉద్దేశ్యం కాదు. అటువంటి ఇబ్బందులు ఆయనకున్నాయి. ఆయన మీద సానుభూతితో స్పందించడానికి మేమంతా సిద్ధంగా వున్నామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, ఇప్పుడు హౌస్‌లో స్పష్టమైందేమంటే, all Members are sticking to their stands. నేను చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజమని అందరూ, cutting across the parties అంటున్నారు. ఇది జరుగుతున్న విషయం . ఈవిధంగా జరిగేటపుడు ఒక చిక్కు ఎదురవుతోంది. ఏమంటే, ఇప్పుడు మన పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారంగా any Member who has accused another Member and sticks to his guns then it is referred to the Speaker. ఎందుకంటే ఇది ఇక్కడ తేలదు కాబట్టి. ఈరోజు సాయంకాలం వరకు మాట్లాడినా, రేపు మాట్లాడినా, ఎల్లుండి మాట్లాడినా ఇక్కడ తేలదు కాబట్టి. రెండు రకాల ఆరోపణలున్నాయి, వ్యక్తిగత ఆరోపణలున్నాయి, ఇతర ఆరోపణలు కూడా వున్నాయి. Probably, circumstantial problems కూడా వుండవచ్చు. ఇలాంటి సమయంలో , it is necessary that this matter be referred to the Speaker. Please refer it to the Hon'ble Speaker, let us go to the agenda and let us do our business.

ఉ. 11.50

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, నేను నియోజకవర్గానికి వెళ్లలేక నిరాశానిస్పృహలకు గురై ఈ విధంగా చేస్తున్నానని దయాకర్‌రెడ్డిగారు అన్నారు. ఒకసారి వాస్తవాలు గమనిస్తే నేను శాసన సభ్యుడిగా ఎన్నికైన రెండు సంవత్సరాల తరువాత అక్కడ జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగితే మాకు ఎం .ఎల్. ఏ. కోటా లేకున్నా, హౌజెస్ లేకున్నా, ఇంకా ఏమీ లేకున్నా 5 జడ్.పి.టి.సి. లలో 4 జడ్.పి.టి.సి. లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకొన్నది. ఇక పర్సనల్ బాండ్ మీద బెయిల్ తీసుకొని బయటకు వచ్చే అవకాశం

వున్నప్పటికీ రాజకీయ దురుద్దేశంతో ఈ రకంగా చేస్తున్నారు, బయటకు రావడంలేదని అన్నారు. మనుషులలో రకరకాల మనుషులు ఉంటారు. నేను అక్కడ జరిగినవిషయాన్ని స్పష్టంగా చెప్పడం జరిగింది. చట్ట ప్రకారం ఎలాంటి అధికారం లేకున్నా అధికారులు చట్టాన్ని అతిక్రమించి రౌడీలుగా, గూండాలుగా ప్రవర్తించి రైతులను కష్టనష్టాలపాలు చేసారు, అవినీతి కార్యక్రమాలు చేసారు. అలాంటి దానిని నిరోధిస్తూ రైతులకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తే అలాంటి వ్యక్తిని వదలివేసి గౌరవ ముఖ్యమంత్రి చెప్పిన మాటపై కూడా గౌరవం ఉంచకుండా అధికారులు ప్రజాస్వామ్య విలువలను కూడా కాలరాచే పరిస్థితికి వస్తే , ముఖ్యమంత్రిగారి మాటను కూడా గౌరవించని పరిస్థితికి వస్తే మేము ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిన అవసరం ఉంది. ఇక్కడ ఒక వ్యక్తి కాదు, ఇది కృష్ణారావుకు, ట్రాన్స్‌కోకు మధ్య కాదు, రైతులకు, ట్రాన్స్‌కోకు మధ్య జరుగుతున్న విషయం ఇది.

(అంతరాయం)

మొహం పైన ఉమ్మేసినా తుడుచుకొని పోయేవారు కొందరుంటారు, అది నానుంచి కాదు. వాస్తవంగా ఎంతవరకైతే న్యాయం జరగదో , ఎంతవరకైతే రైతులకు పంట నష్టం ఇవ్వరో అంతవరకు ఆందోళన చేస్తాం తప్ప రాజకీయంగా కాదు. వాస్తవంగా రైతులకు మేలు చేసే ఉద్దేశంతో చేసాను. ఇక వారు ఇంకో మాట అన్నారు. వ్యాపార రీత్యా సంపాదన లేదు, ఇవన్నీ చేస్తున్నారు అన్నారు. ఈ వ్యక్తిని ఏవిధంగా లోపలికి చేయవచ్చు అనే పద్ధతిలో ఎంత మంది ఏ రకంగా చేస్తున్నారో రికార్డ్స్ ద్వారానే చూపిస్తాను, మీరు కమిటీని వేసి దానికి రెఫర్ చేయండి, నేను సిద్ధంగా ఉన్నాను. అసలు దీనికంతటికీ మూల కారణం ఇది కాదు, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్.సి. నియోజకవర్గంగా మారబోతున్నది. అందువల్ల జనార్ధన్‌రెడ్డిగారు కొల్లాపూర్ నియోజక వర్గంనుంచి కంటెస్ట్ చేయాలనే ఉద్దేశంతో ఏ విధంగా చేస్తే ఈ వ్యక్తి మీద బురద చల్లవచ్చో, ఏవిధంగా చేస్తే అక్కడ స్థానం దొరుకుతుందన్న తప్పుడు ఉద్దేశంతో తప్పుడు కార్యక్రమాలు చేసి అభాసుపాలు చేస్తున్నారు తప్ప నేను ఎప్పుడూ విలువలకు తిలోదకాలు ఇచ్చే వ్యక్తిని కాదు. నీతికి నిజాయితీకి నిలబడి ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాను, పారిపోయే పరిస్థితి మాత్రం ఇంటా వంటా లేదు. ఎలాంటి ఎంక్వయిరీ వేసినా ఇబ్బంది లేదు. నేను తప్పులు చేసి వుండవచ్చు, తప్పులు ప్రతిఒక్కరూ చేస్తారు..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రూల్ 304 క్రింద పోస్ట్ చేసిన అంశాలను పోస్ట్‌పోన్ చేస్తున్నాను, గవర్నరుగారి అడ్రస్ మీద బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడతారు....

## గవర్నరుగారి ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి) : అధ్యక్షా, రాష్ట్ర నూతన గవర్నర్‌గా ఈ సభలో మొదటి ప్రసంగాన్ని రాష్ట్ర పరిస్థితి గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల మీద అవగాహనతో ఒక రైతు బిడ్డగా బర్నాలాగారు స్పందించిన విధానం హర్షించదగ్గ పరిణామం . ఈరోజున ప్రపంచా వ్యాపితంగా గాని, అదేవిధంగా మన రాష్ట్రంగాని ఎదుర్కొంటున్న అనేక సమస్యలను దృష్టిలో పెట్టుకొని, జరుగుతున్న పరిణామాలను కూడా ఆకళింపు చేసుకొని ఈ ప్రసంగం కొనసాగింది. ముఖ్యంగా నిజాయితీతో కూడుకొని, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలాగానే గవర్నరుగారి ప్రసంగం ఉందని మీకు మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో ప్రతి ఒక్క చిన్న విషయాన్ని కూడా చొప్పించడం సాధ్యమయ్యేది కాదు. కొంతమంది మిత్రులు ప్రతి సామాన్యమైన విషయాన్ని ఇందులో చర్చించలేదని అడగవచ్చు. కాని గవర్నరుగారి ప్రసంగం రాష్ట్ర వ్యాపిత విధి విధానాతలు, పాలసీ నిర్ణయాలు, ప్రయారిటీస్, వాగ్దానాలు, అవి అమలు జరుగుతున్న తీరు, ప్రగతికి అద్దం పట్టేట్టు ఉంటుంది కాని మరొక రకంగా వుండదు, మరొక రకంగా వుండే అవకాశంప లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో నూటికి 70 మందికి ఆలంబనగా వుండే వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులలో ప్రాధాన్యత ఇవ్వాలి. గణనీయమైన శాతాన్ని రెండు

ప్రయారిటీ సెక్టార్లకు కేటాయింపు చేసినట్టు గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. వ్యవసాయ రంగంపైన ఆధారపడి వున్న రైతులు, రైతు కూలీలను దుర్భర పరిస్థితులనుంచి గట్టెక్కించడం కోసం ఈరోజు బడ్జెట్‌లో సమూలమైన మార్పులు తేవడం జరిగింది. వ్యవసాయానికి నీరు అవసరం గనక, సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసుకోవాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుకోవడం ముదావహం . సాగునీటి రంగానికి కేటాయింపుల విషయానికి వస్తే మనకూ, కొన్ని రాష్ట్రాలకూ మధ్య చాలా తేడా వున్న విషయాన్ని ఒకసారి గమనంలోకి తీసుకోవాలి. మన రాష్ట్రంలో విభిన్న ప్రాంతాలు కూడా వెనుకబడి వుండడంవల్ల అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేయాలని అనేక ప్రాజెక్టులను మనం చేపట్టడం జరిగింది కాని వాటన్నింటినీ వేగంగా పూర్తి చేసుకోలేకపోతున్న పరిస్థితులను ఒకసారి మనం గమనంలోకి తీసుకోవాలి.

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కొన్ని రాష్ట్రాలలో నీటి సౌకర్యాలు లేవు. ఈవేళ తమిళనాడు వంటి రాష్ట్రాన్ని తీసుకొంటే ఇరిగేషన్ మీద పెట్టేది ఏమీ వుండకపోవచ్చు, కాని మన రాష్ట్రంలో అనేక ప్రయారిటీస్ ఉన్నాయి. ఒకవైపు సంక్షేమం, మరొకవైపు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌గాని, గ్రామాలకు రహదారి సౌకర్యాలుగాని, విద్య, వైద్య సౌకర్యాలుగాని పెంచుకోవాలి, ఇక వున్న వాటిని కూడా సద్వినియోగం చేసుకొనే పరిస్థితిలో ఉన్నాం . ఈరోజున మనం అప్పులు చేస్తున్న మాట యాథార్థమే. ప్రపంచంలో ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా అప్పులు తెచ్చే అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడ కూడా మన అవసరాల నిమిత్తం అప్పులు తెచ్చి వివిధ కార్యక్రమాలను చేస్తున్నాం . కాని ఒక ప్రాజెక్టును నిర్మించాలన్నా, ఒక కర్మాగారాన్ని నెలకొల్పాలన్నా ......

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి): ఏ ప్రాజెక్టు కట్టావు?.....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : దివాకర్‌రెడ్డిగారు చాలా బస్సులు కొంటారు, చాలా లారీలు కొంటారు. అయితే వాటన్నింటినీ జేబులోనుంచి డబ్బులు పెట్టే కొంటున్నారా, లేక ఫైనాన్స్ తెచ్చి కొంటున్నారో చెపితే నేను కూడా సమాధానం చెపుతాను....

శ్రీ జె.సి దివాకర్‌రెడ్డి : కట్టలేదన్నదే మా బాధ .....

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : నన్ను చెప్పనివ్వండి, నన్ను డిస్టర్బ్ చేయకుండా నేను చెప్పవలసిందంతా చెప్పిన తరువాత ఆఖరుకు మీరు ఏం అడిగినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఈరోజున మనం తెచ్చే ప్రతి పైసా కూడా అభివృద్ధి కొరకు ఖర్చు పెడుతున్నాం . ఈరోజున ప్రపంచ వ్యాపితంగా ఇదే విధానం కొనసాగుతోంది . అభివృద్ధి చెందిన దేశాలతో సహా , అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలతో సహా అప్పులు తెచ్చి కార్యక్రమాలను చేస్తున్నాయి. నేను మనవిచేసేది ఈరోజు మనం వేస్తున్న రోడ్స్ అప్పుప తెచ్చి వేస్తున్నవి కావచ్చు, అప్పులు తెచ్చి అనేక ప్రాజెక్టులు కడుతున్నాం, వైద్య శాలల్నీ కూడా అప్పులు తెచ్చి కడుతున్న మాట మరచిపోవద్దు. ఇవన్నీ స్థిరాస్థులు అనే విషయాన్ని దయచేసి మరచిపోవద్దు . తెచ్చిన అప్పులను అభివృద్ధి కొరకు ఖర్చు పెడుతున్నారు కాని అప్పులు దుర్వినియోగం కావడంలేదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

మ. 12.00

ఈ రోజు వ్యవసాయ రంగానికి, మానవ వనరుల అభివృద్ధికి, సాంకేతిక విజ్ఞానాన్ని జోడించి, ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం ఏ రకంగా కృషి చేస్తున్నదో గవర్నరు గారి ప్రసంగంలో చెప్పారు. ప్రపంచమంతా ఒక వైపుకు పోతుంటే, మనం వెనుకబడి ఉండలేము. అందుకే టెక్నాలజీని ఉపయోగించుకుని, శాస్త్ర ప్రగతిని జోడించాలి. ఆ లైన్‌లో మనం చాలా అగ్రగామిగా ఉన్నాము. ప్రపంచంలోని అన్ని దేశాలు హైదరాబాదు అనే ప్రదేశం ఉందనీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అది రాజధాని అనీ గమనించాలని, ఈ రాష్ట్రం ప్రగతి పథంలో

ముందుకు పోవాలని ఆలోచించి, ఆ వైపుగా అడుగులు వేస్తున్న విషయం గమనంలోనికి తీసుకోవాలి. ఏదయినా ఒక ఫలం సాధించాలంటే మొక్క పెట్టిన తరువాత కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఆ చెట్టు ప్రూనయి ఫలాలు మనం వాడుకోడానికి కనీసం అయిదారు సంవత్సరాలు పడుతుంది. కొబ్బరి చెట్టు కానీ మామిడి చెట్టు కానీ సపోటా చెట్టు కానీ ఏది పెట్టినా, ఆ మాత్రం సమయం తీసుకుంటుంది. అదే రకంగా సత్ఫలితాలు సామాన్య ప్రజలకు అందడానికి కనీస సమయం ఇచ్చే అవసరం లేదా అని ప్రతిపక్షాలను అడుగుతున్నాను. ఆ ఫలితాలు వచ్చే వరకూ వేచి చూడండి. అప్పులు తెచ్చారు, ఖర్చు చేస్తున్నారు, అప్పుల పాలవుతున్నారు అనడం సరైన విషయం కాదు. మనం అప్పులు చేస్తాము, సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము. సర్వీస్ ఛార్జిల ద్వారా అప్పులు వడ్డీతో సహా తీర్చుకునే విధానం కేంద్ర ప్రభుత్వం కానీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, కమ్యూనిస్ట్ ప్రభుత్వాలు కానీ మనలాగే అమలు చేస్తున్న విషయం దయచేసి దృష్టిలో పెట్టుకోవాలని ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. గత మూడు సంవత్సరాలుగా చూస్తున్నాము. కరవు కాటకాలతో నీటి వనరులు ఎండిపోతున్న పరిస్థితి చూస్తున్నాము. ఒకటే మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందు నుంచీ కార్యక్రమాలు తీసుకుని ముందు చూపుతో వ్యవహరించడం వల్ల అనేక సత్ఫలితాలు సాధించడం జరిగింది. ఆ నాడు ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే, ఈ నాడు ఈ పాటయినా త్రాగడానికి చుక్క నీరు కూడా ఉండేది కాదు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. వాటర్ షెడ్, నీరు–మీరు, జన్మభూమి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసుకుంటున్నాము. ఫలితాలు చూస్తున్నాము. వివిధ ప్రాజెక్టుల క్రింద తీసుకున్న కార్యకమాలను గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. ముందు చూపుతో ఆలోచించి, అందుబాటులో ఉన్న వనరులను ఆధారంగా చేసుకుని ప్రాధాన్యతా క్రమంలో పథకాలు చేపట్టి ఫలితాలు సాధిస్తున్నాము. అందువల్లనే ఈ రోజు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోతున్నది. అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధినే ధ్యేయంగా పెట్టుకుని వెనుకబడిన ప్రాంతాలలో సరైన నిర్ణయాలు తీసుకుని ముందుకు పోతున్నాము. అభివృద్ధినీ, సంక్షేమాన్ని సమతూకంగా పెట్టుకుని ముందుకు తీసుకుపోతున్నాము. ఏదయినా కానీ అభివృద్ధి ఫలితాలు రావాలి. క్యాపిటల్ అసిస్టెన్స్ పెరగాలి. దాని ఫలితాలు సామాన్య మానవులకు అందుబాటులోకి రావాలి. దీర్ఘకాలిక రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని కొన్ని తాత్కాలిక అవసరాలను త్యాగం చెయ్యక తప్పదు. ప్రజలను వోట్ల కోసం ప్రేరేపించవచ్చు కానీ వాస్తవ దృక్పథంతో నడిపించాలి. వారిలో చైతన్యం నింపి, ఈ రాష్ట్రంలో అందరం కలసికట్టుగా ముందుకు పోవాల్సిన బాధ్యత వారికి చెప్పవలసిన అవసరం ఉంది. హక్కులే కాదు, బాధ్యతలు కూడా ఉన్నాయని తెలియచెప్పవలసిన అవసరం ఉంది. రిఫార్మ్స్ వస్తున్నాయి. ప్రపంచమంతా వస్తున్నాయి. దేశవ్యాప్తంగా వస్తున్నాయి. మనం కాస్త ముందుగా వెడుతున్నాము. మనం తీసుకునే వాటి ఫలితాలు సామాన్య మానవుడికి కష్టం రాకుండా ఉండాలి. ఎప్పటికప్పుడు బేరీజు వేసుకుంటూ, ఆలోచిస్తూ ముందుకు పోవాలి. ప్రజల కోసం మానవతా విలువలతో కూడుకుని ఉండాలి. ఆ విధంగా ముందుకు పోతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. అందుకే మనం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా కొనియాడబడుతున్నాయి. చిన్న ఉదాహరణ. జనాభాను అదుపులోకి తీసుకున్న విషయంలో వచ్చిన ఫలితాలు చూస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ రోజున మన విధానాలను ప్రశంసించి, మోడల్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను చూడాలని అన్న పరిస్థితిని తెచ్చుకోగలిగాము. ఒక నాడు కేరళను జనాభా అదుపు విషయంలో కానీ, లిటరసీ పెంపులో కానీ చూసి అబ్బురపడ్డాము. ఆ రాష్ట్రం వాటిలో అగ్రగామిగా నిలిచింది. చిన్న రాష్ట్రం. కమ్యూనిస్ట్ నాయకత్వంలో ప్రగతి పథాన్ని సాధించింది. దానిని అధిగమించాలని మనం కేవలం 7, 10 సంవత్సరాల కాలంలో సాధించి ముందుకు పోతున్నాము. జన్మభూమి ఒక కార్యక్రమంగా, ఒక ఆయుధంగా చేసుకుని నడుపుతున్నాము. ప్రజలలో చైతన్యం తెచ్చి, ప్రజల భాగస్వామ్యంతో చెయ్యడానికి, ప్రజల యొక్క చేయి కూడా ప్రజల కార్యక్రమాలలో ఉండాలని లక్ష్యం పెట్టుకున్నాము. ప్రభుత్వం అంటే ఎక్కడ నుంచో ఊడిపడింది కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. ప్రజల ఆశీస్సులతో వచ్చే ప్రభుత్వం. ప్రజల యొక్క నిధులు ఖర్చు చేసే ప్రభుత్వం. ప్రజలను కూడా భాగస్వాములుగా తీసుకుని ముందుకు పోవాలి. గత విధానాలను మరచి, ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి కార్యక్రమాలను తీసుకున్నాము. మనం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇన్నాళ్లూ కేవలం అధికారుల, కాంట్రాక్టర్ల ధారాదత్తం అవుతున్న విధానాన్ని మార్చి, ప్రజల భాగస్వామ్యం ఉండాలని, ఆ రకంగా ముందుకు పోతున్నాము. 1997 నుంచీ 18 విడతలుగా జన్మభూమి కార్యక్రమాలు చేసుకున్నాము. సమాజ పునర్నిర్మాణానికి ఉపయోగపడే త్యాగనిరతి, నిరంతర కృషి, కష్టపడి పని చేసే సమానత్వం, పారదర్శకతతో ,

జవాబుదారీతనంతో జన్మభూమి కార్యక్రమానికిప్రాధాన్యత ఇచ్చాము. ఎవరయినా సరే, వచ్చి ప్రశ్నించి, అడిగి, తమ హక్కులను సాధించుకునే చైతన్యం జన్యభూమి కార్యక్రమం వల్ల వచ్చింది. నాసి రకంగా పని చేస్తే, ప్రజలు ఇదేమిటి, మా డబ్బుతో ఈ విధంగా చెయ్యడం సరైనది కాదని ప్రశ్నించే పరిస్థితి జన్మభూమి కార్యక్రమం వల్ల వచ్చింది. జన్మభూమి సభలకు అధికారులు వెళ్లి, ప్రజలకు జవాబుదారీగా వ్యవహంచే విధానం వచ్చింది. గతంలో కేవలం ప్రజలు ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా సమాధానం చెప్పే పరిస్థితి లేదు. కానీ ఈ రోజున అన్ని శాఖల అధికారులు వెళ్లి పని చెయ్యలేకపోతే ఎందుకు చెయ్యలేకపోయారన్న విషయం, చెయ్యాలంటే సకాలంలో చేసేలా కార్యక్రమాలు వచ్చాయి. 18 విడతలుగా రు. 2000 కోట్ల ఎస్టిమేషన్‌తో 1,50,000 సామాజిక పనులు చేసుకోవడం జరిగింది. భారత దేశానికే ఇది ఆదర్శప్రాయంగా ఉంది. అన్ని రాష్ట్రాలు జన్మభూమి కార్యక్రమాన్ని ఆసరాగా తీసుకుని వారి రాష్ట్రాలలో ప్రవేశపెడుతున్న విషయం గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. 66 లక్షల అవసరాల విజ్ఞప్తులు వస్తే, వాటిలో 60 లక్షల వరకూ పరిష్కారం చేశాము. ఏదయినా చెయ్యలేకపోతే కారణాలు కూడా గ్రామ సభలలో చెప్పడం జరుగుతోంది. అన్నీ కూడా ఇంటర్‌నెట్‌లో పెట్టి, ఎక్కడయినా అధికారులు జవాబుదారీతనంగా వ్యవహరించకపోతే, ఎందుకని రాష్ట్రప్రభుత్వం కానీ రాష్ట్ర అధినేత కానీ అడిగే విధానం రూపకల్పన చేశాము. ఈ గ్రామ సభ లలో ఒక చైతన్యం వచ్చింది. ఊకదంపుడు ఉపన్యాసాలకు చెప్పడమా గ్రామ సభలలో అంటారు. అది కాదు. అధికారులకు బాధ్యత ఉంది. ప్రజా ప్రతినిధులకు బాధ్యత ఉంది. దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత కాలమయినా తగిన అభివృద్ధి ఫలితాలు అందించలేకపోయాము. లిటరసీ రేటు పెంచలేకపోయాము. ఈ నాటికీ 61 శాతమే లిటరసీ రేటు ఉండడం దురదృష్టం. కనుకనే అందరిలో చైతన్యం తేవడానికి, ఆడపిల్లలను కూడా పాఠశాలలకు పంపడానికి, ఎయిడ్స్ మహమ్మారిని చూపడానికి, ఈ జన్మభూమి కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాము. ఈ రోజున 10 లక్షల మంది అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ అవసరాన్ని గురించి చెప్పడం, వారిని ఆ వైపుకు ప్రోత్సహించడం జరిగింది. 4 లక్షల ఆరోగ్య శిబిరాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి 287 లక్షల మందికి పరీక్షలు చేయించి, తగిన వైద్య సదుపాయం చెయ్యడానికి కార్యాచరణ చేశాము. 9 లక్షల మందికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాము. రాబోయే రోగాలకు పరిష్కారం కోసం కార్యాచ రణ చేశాము. ఎయిడ్స్ నివారణ కోసం 3,60,000 శిబిరాలు ఏర్పాటు చేసి, ఎయిడ్స్ బారిన పడకుండా దూరంగా ఉంచడానికి ప్రజలను చైతన్యం చేశాము. ఎయిడ్స్ వ్యాధి గల వారి పట్ల జాలి చూపి, తగిన రక్షణ కల్పించేలా కార్యాచరణ ఏర్పాటు కల్పించాము. 12 వేల దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, 4 లక్షల మంది పిల్లలకు చికిత్స ఏర్పాటు చేశాము. 1,70,000 క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి, తగిన విధంగా వైద్య సౌకర్యం కల్పించడానికి కార్యాచరణ చేస్తున్నాము. 9 లక్షల మంది కంటి జబ్బులున్న వారిని జన్మభూమి కార్యక్రమంలో గుర్తించి, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాము. పచ్చదనం కాపాడడానికి 11 వందల లక్షల మొక్కలు నాటాము. 15 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసుకున్నాము. జన్మభూమి సిద్ధాంతాలు ఏ విధంగా సత్ఫలితాలు ఇస్తున్నాయో ఒకసారి ఆలోచించాలి.

మ. 12.10

అన్ని పార్టీల వారూ రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమాయత్తం చేసి, క్రమశిక్షణతో ముందుకు పోవాలి. అందుకు జన్మభూమిని ఆయుధంగా వాడుకున్నాము. దాని ఫలితాలు ఈ రోజున అనుభవిస్తున్నాము. ప్రభుత్వం యొక్క విధివిధానాలను గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. అనేక సంవత్సరాలుగా నెగ్లెట్ చేయబడి, మనకు గల సహజ వనరులను వృధా చేసుకున్నాము. జల సంరక్షణ మీద శ్రద్ధ లేకుండా పోయింది. ఉన్న చిన్న తరహా నీటి వనరులను వృధా చేసి,కాలువల పూడికలు కూడా తియ్యకుండా వదిలేస్తే, దాని ఫలితాలు చూస్తున్నాము. కనుకనే నీరు–మీరు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంది. మొత్తం భూభాగంలో 275 లక్షల హెక్టార్ల భూమి ఉంది. దానిలో 42 శాతం అంటే 115 లక్షల హెక్టార్ల భూమి ఉపయోగంలో లేదు. దానిని ఉపయోగించడానికి, వర్షం నీటిని సద్వినియోగం చెయ్యాలనే లక్ష్యంతో 8,630 టి.ఎంసిలలో, 81 శాతం వృధాగా పోతూ, 19 శాతం మాత్రమే భూగర్భ జలంగా కానీ, తేమగా కానీ ఉపయోగిస్తోంది. దానిని మార్చడానికి నీరు–మీరు కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో చేపట్టడం జరిగింది. 2001 ఏప్రిల్ నుంచీ 2002 మే వరకూ రు. 1202.69 కోట్లతో నాలుగు దశలలో,

23,20,606 నీటి ప్రాజెక్టులు, కట్టడాలు నిర్మించి, 2,235 ఘనపు మీటర్ల నీరు నిలువ ఉండేలా ఏర్పాటు చేసుకున్నాము. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా చెయ్యలేనిది మనం అమలు చేసి , ప్రజలను భాగస్వాములను చేసి, నీటిని ఉపయోగించుకునే విధానం తెచ్చాము. అందు వల్లనే కొన్ని వెనుకబడిన జిల్లాలు, మహబూబ్‌నగర్ జిల్లా, అనంతపూర్ జిల్లా వంటివి కరవు కాటకాలకు నిలయమైన వాటిలో కూడా నీటి వనరులను సద్వినియోగం చేసుకోగలిగాము. వారికి మంచి ఫలితాలు సాధించగలిగాము. ఈ రోజున ఆ జిల్లాలలో మార్పులు శాటిలైట్ ద్వారా వీక్షించి, దాని ఫలితాలు చూసుకోవడం జరిగింది. ఒక చట్టం తెచ్చుకున్నాము. నీరు, భూమి, చెట్టు చట్టం తెచ్చి నీటి పరిరక్షణ, హరిత వనాలు పెంపొందించుకోవడం కోసం, భూగర్భ జలాలు విచక్షణారహితంగా వాడుకోకుండా ఇక్కడ అందరం సమిష్టిగా నిర్ణయం తీసుకుని చట్టం తెచ్చాము. భూసార పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణకు చట్టం తెచ్చాము. ఇవన్నీ చిన్న విషయాలు కాదు. ఏ రాష్ట్ర ప్రభుత్వాలూ చెయ్యడం లేదు. ముందు చూపుతో విజన్-2020 లక్ష్యంతో ఈ కార్యక్రమాలు అమలు చేశాము. నీరు-మీరు కు సంబంధించి దురదృష్టవశాత్తు పార్లమెంటులో ఒక కాంగ్రెస్ ఎం.పి రద్దు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. రాజశేఖర రెడ్డిగారు ఉన్నారు. వారికి ఎటువంటి ఆలోచన ఉందో? ఆ రకంగా మన రాష్ట్ర ఎం.పి నీరు-మీరు కార్యక్రమం రద్దు చెయ్యాలని చెప్పారు. వారి పార్టీలో ఒకసారి చర్చించి, ఇటువంటి తప్పుడు సంకేతాలు దేశానికి వెళ్లకుండా చెయ్యాలి. లోటుపాట్లు ఉంటే సరిచేసే ప్రయత్నం చెయ్యండి.

(ఇంటరప్షన్)

నోట్ వచ్చింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వారు గవర్నర్ ఎడ్రస్‌కు ఇనీషియేట్ చెయ్యాలి. వారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పాలి. వారే ప్రపోజ్ చేస్తారు. ఈ రోజు లేదా రేపు నాకు అవకాశం వస్తే చెబుతాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః ఒక విధి విధానాన్ని ఈ చట్ట సభలో చాలా సార్లు చర్చించాము. ఏ విధంగా భూసార పరిరక్షణ చెయ్యాలి, నీరు పొదుపుగా వాడుకోవాలి అనేక సార్లు చర్చించాము. చట్టాలు తెచ్చాము. సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతుంటే, తప్పుడు సంకేతాలు దేశానికి పంపడం సరైన విధానం కాదని స్పష్టం చేస్తున్నాను. ప్రక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులేమో ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చుకుంటున్నారు. కర్నాటక ముఖ్యమంత్రి కృష్ణగారు కానీ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగారు కానీ ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రులు ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చుకుంటూ ముందుకు పోతున్నారు. ఎస్.ఎం. కృష్ణ గారు చెప్పారు. వారి అధికారుల సమావేశంలో చెప్పారు. కేంద్రం నుంచి నిధులు ముందుగా తెచ్చుకోవడంలో చంద్రబాబునాయుడుగారిని ఆదర్శంగా పెట్టుకోవాలని, ఆయన కేంద్రాన్ని ఒప్పించి, కేంద్ర పథకాలను తీసుకుని బాగా ఉపయోగించుకుంటున్నారని, అనేక పథకాలు ఆ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, ఆ పంథాలో పోవాలని వారికి చెప్పిన విషయం ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను.

వాటర్‌షెడ్ ప్రోగ్రాం ఉంది. బంజరు భూములను అభివృద్ధి చెయ్యడానికి అమలు చేశాము. 7 సంవత్సరాలలో 7,034 వాటర్‌షెడ్ పథకాలను ఏర్పాటు చేసి, 33.60 లక్షల హెక్టార్లలో చెక్‌డ్యాంలను అభివృద్ధి చేశాము. 940.25 కోట్ల ఖర్చుతో ఈ కార్యక్రమం చేశామనేది, నిధులు ఎట్లా సమకూర్చామనేది ఆలోచించాలి. అన్ని రాష్ట్రాలకూ ఆర్థిక సమస్యలున్నాయి. దేశానికే ఆర్థిక సమస్యలున్నాయి. అయినా కూడా నిధులు విడుదల ఏ రకంగా చేశామనేది ఆలోచించాలి. అదే పని వేరే రాష్ట్రాల వారు ఎందుకు చెయ్యలేకపోతున్నారు అనేది ఆలోచించాలి. డి.పి.ఎ.పి క్రింది 2,996 లక్షలు, డి.డి.పి క్రింద 441 లక్షలు, ఐ.డబ్ల్యు.డి.పి క్రింద 788 లక్షలు, ఉపాధి హామీ పథకం క్రింద 1884 లక్షలు, ఎ.పి. హెచ్.ఎం క్రింద 100 లక్షలు, ఆర్.ఐ.డి.ఎఫ్ – 6 క్రింద 1284 లక్షలు, డబ్ల్యు.డి.ఎఫ్ క్రింద 1244 లక్షలు, డబ్ల్యు.డి క్రింద 15 లక్షలు, ఆర్.ఐ.డి.ఎఫ్-8 క్రింద 17.7 లక్షలు – ఈ విధంగా

వాటర్ షెడ్ కోసం రు. 940.25 కోట్లు ఖర్చు చేసి, వాటర్ షెడ్ మేనేజిమెంట్‌ను అభివృద్ధి చేసి, చక్కగా కార్యక్రమాలను చెయ్యడం జరిగింది.

ఈ రోజు రిఫార్మ్స్‌ను గమనించాలి. అన్ని రాష్ట్రాలలోను జరుగుతున్నాయి. పవర్ సెక్టార్‌ను ప్రాధాన్యత కలిగిన సెక్టార్‌గా అన్ని దేశాలు గుర్తించాయి. ఆ దేశ ప్రగతికి ఇది ప్రధానమని గమనించారు కనుకనే, అవసరమని గుర్తించారు కనుకనే అన్ని రాష్ట్రాలు దాని వైపు దృష్టి సారించాయి. చిన్న వారు కూడా జవాబుదారీతనం లేకుండా ఖర్చు చెయ్యడాన్ని, పొంతన లేకుండా సాగిపోతున్న విధానాన్ని మార్చాలని, ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా, ప్రతి పైసా సద్వినియోగం కావాలంటే, రాష్ట్రాలు ప్రగతి పథంలోకి పోవాలంటే, ప్రజా చైతన్యంతో పెను మార్పులు రావాలంటే, తప్పనిసరి పరిస్థితులలో విద్యుత్ సంస్కరణలు తెచ్చాము. బోర్డులు దివాలా తీసి, విద్యుత్ ఇవ్వలేని పరిస్థితి రాకుండా చెయ్యడం కోసం పెను మార్పులు తీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చి, అన్ని రాష్ట్రాలలో అమలు చెయ్యడం జరుగుతోంది. మనం ఒక అడుగు ముందుగా వేశాము. పవర్ సెక్టార్‌లో మార్పులు తెచ్చాము. జవాబుదారీతనం తెచ్చేలా చెయ్యడం జరుగుతోంది. దొంగ కరెంటు వాడకుండా అదుపు చెయ్యడం, లైన్ లాస్ లేకుండా చెయ్యడం చేసి, ఎలక్ట్రిసిటీ బోర్డు నిలబడేలా, సరైన విద్యుత్ అందేలా మనం ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది. కండక్టర్స్ కానీ, ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ, సబ్‌స్టేషన్స్ కానీ సరైన విధానం లేకుండా, ఎంతో కరెంటు వృధాగా పోతుంటే, సహజ వనరులు వృధా కాకుండా, మార్పులు తెచ్చాము. ఇదే సమస్య సభలో చాలా సార్లు చర్చించాము. గతంలో హైడల్ పవర్ ఉండేది. అది నామమాత్రం అయింది. వినియోగం పెరిగిపోయి, థర్మల్ పవర్, గ్యాస్ బేస్డ్ పవర్ మీద ఆధారపడవలసి వస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ కానీ, కోల్ రేటు కానీ, గ్యాస్ రేటు కానీ పెరగడం వల్ల, విద్యుచ్ఛక్తి రేటు పెరిగిన విషయం గమనంలోకి తీసుకోవాలి. పెరిగిన ధర రాబట్టడానికి ప్రయత్నం చెయ్యకపోతే, రేపు ఇవన్నీ దివాలా తీస్తే, చివరకు అంధకారం మిగులుతుంది. ఇప్పటికేఅనేక రాష్ట్రాలలో మనం చూస్తున్నాము. కనీసం రాత్రి పూట కూడా రెండు, మూడు గంటలు కరెంటు ఇవ్వలేని పరిస్థితి చూస్తున్నాము. ఆ విధానం మార్చి, సరైన విధానలో మనం ముందుకు పోతున్నాము. పవర్ సెక్టార్‌లో చాలా డబ్బు ఖర్చు చేస్తున్నాము. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ మన రాష్ట్రంలో 31.3.95 వరకూ కూడా 1,31,654 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవి. 31.3.95 నుంచీ నేటి వరకూ 9,983 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసుకున్నాము. ఇది 78.39 శాతం అని మనవి చేస్తున్నాను. 1995కు ముందు సబ్‌స్టేషన్స్ 1539 ఉంటే ఇప్పటి వరకూ 2250 సబ్‌స్టేషన్స్ ఏర్పాటు చేసుకున్నాము. ఇది ఈ తెలుగుదేశ ప్రభుత్వ ఘనత. 46.2 శాతం పెరుగుదల. కేవలం 1995 తరువాతనే ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్స్ ఇంప్రూవ్ చేశాము. మేలయిన కరెంటు సరఫరా చెయ్యడానికి కార్యాచరణతో ముందుకు పోతున్నాము. అదే విధంగా 84,81,890 సర్వీస్ కనె క్షన్స్‌కి అదనంగా 69,08,184 సర్వీస్ కనెక్షన్స్ అదనంగా ఇచ్చాము. కేవలం 5 సంవత్సరాల కాలంలో ఇచ్చాము. 70.84 శాతం. ఈ రకంగా సర్వీస్‌లను ఇంప్రూవ్ చేసి, మారుమూల కుగ్రామాలకు కూడా కరెంటు ఇచ్చి, ముందుకు పోతున్నాము. 1989-94 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఉండగా కెపాసిటీ ఎడిషన్ ప్రతి సంవత్సరం 286 మెగావాట్లు ఉంటే, 1995-02 మధ్యన 469 మెగావాట్లు ప్రతి సంవత్సరం యాడ్ చేస్తూ, పవర్ సెక్టార్‌లో గణనీయంగా ప్రగతి సాధించాము.
మ .12.20

అదే విధంగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కూడా పవర్ సెక్టార్‌కు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో రు.686 కోట్లు మాత్రమే పర్ ఇయర్ ఖర్చు పెడితే 1995-2002 వచ్చేసరికి తెలుగు దేశం ప్రభుత్వం రు.1311 కోట్లు చొప్పున సాలీనా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద ఖర్చు పెట్టడం జరిగింది. ఇది 91.11 శాతం అని మనవి చేస్తున్నాను. అదే విధంగా పర్ క్యాపిటా కన్జంప్షన్ కూడా ఈ రోజున ఏ విధంగా ఇంప్రూవ్ అయిందో ఆలోచించండి. గతంలో 364 కె.డబ్ల్యు.హెచ్ ఉంటే ఈ రోజున అది 505 కె.డబ్ల్యు.హెచ్ కి వెళ్లింది. అంటే తలసరి వాడకంలో మొత్తం రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ముందుకు వెళుతోంది. వినియోగం పెరుగుతోంది. మనం సాగిస్తున్న జనరేషన్ సరిపోని పరిస్థితులలో ముందుకు వెళుతున్నాము. ముందు చూపుతో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి మనం కార్యాచరణతో ముందుకు వెళుతున్నాము.

హైడల్ ప్రాజెక్టు వట్టిపోయినా కూడా వివిధ మార్గాల ద్వారా విద్యుచ్ఛక్తిని సంపాదించి ఈ రాష్ట్రం ప్రగతి పథాన ముందుకు వెళుతోంది. మీకు తెలుసు. అనేక రాష్ట్రాలలో కనీసం 4 గంటలు కూడా వ్యవసాయ రంగానికి కరెంటు ఇవ్వని పరిస్థితి ఉంది. మనం 9 గంటలు స్థిరమైన కరెంటు ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నాము. అప్పుడప్పుడు చిన్న చిన్న అవాంతరాలు రావచ్చు కానీ కేంద్ర ప్రతిపాదిత ప్రాజెక్టులు మూల పడుతున్నందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరా లేని సమయంలో అప్పుడప్పుడు బ్రేక్ రావచ్చు కాని 9 గంటలు వ్యవసాయానికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసి ఈ రోజు పంటలు కాపాడుతున్న విధానం చూడాలి.

అదే విధంగా వ్యవసాయ రంగానికి సంబంధించి ఎక్కడా లేనన్ని అగ్రికల్చర్ కనెక్షన్లు ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్నాయి. 23 లక్షల వ్యవసాయ కనెక్షన్స్ మన రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి ఇచ్చాము. ఇంత తక్కువ రేటుతో ఇస్తున్నాము. ఒకవైపు అగ్రికల్చర్ ట్యారిఫ్ మీకు తెలుసు. గత సంవత్సరంలో ఎన్ని రాష్ట్రాలలో పెరిగిందో ఆలోచించండి. కర్నాటక కెడబ్ల్యుహెచ్‌కి రు.38.08 వసూలు చేస్తున్నారు అగ్రికల్చర్ సెక్టార్‌లో. కేరళ లో రు. 67.01 లు, మహారాష్ట్రలో రు.82.28 లు. కేరళ, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న విషయం మనం గమనంలోకి తీసుకోవాలి. రాజస్థాన్ రు. 46.33 లు, బెంగాల్‌లో రు.91.86లు. బెంగాల్‌కి సంబంధించి అక్కడ వ్యవసాయ కనెక్షన్స్ 2 లక్షలు కూడా ఉండవు. గంగా ప్రవాహం ద్వారా సాగు నీరు అందిస్తున్నది. ఈ పరిస్థితిలో తక్కువ కనెక్షన్స్ ఉన్నా ఎక్కువ రేటు పెట్టడం జరిగింది. ఆల్ ఇండియా లో 41.54 శాతం. అదే ఏ.పి లో కేవలం 31 పైసలు మాత్రమే వ్యవసాయ రైతుకు కరెంటు ఇస్తున్న విషయం దృష్టిలో పెట్టుకోండి అని మా మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజున మిత్రులు ఉచితంగా కరెంటు ఇస్తామని చెబుతున్నారు. బహుశా అన్నీ ఉచితంగా ఇవ్వవచ్చు. ఎందుకంటే అధికారమే పరమావధిగా ఏదో ప్రకటనులు చేస్తే సరిపోతుందని వారి భావన కావచ్చు. గతంలోనే మేము మీకు పంజాబును ఉదాహరణగా తీసుకోమని చెప్పడం జరిగింది. పంజాబులో రిఫారమ్స్ పెట్టే ముందు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పి అకాలీ ప్రభుత్వాన్ని తప్పించి వారు అధికారంలోకి రావడం జరిగింది. ఉచితంగా కరెంటు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మూడవ రోజునే చుట్ట చుట్టి భాక్రానంగల్ ప్రాజెక్టులో పడేశారు. ఏ విధంగా ఈరాష్ట్రంలో ఉచిత కరెంటు ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను. వారు ఒక్కటే చెబుతారు. మీరు ఎటు తిరిగీ రు.2100 కోట్లు సబ్సిడీ ఇస్తున్నారు కదా --

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు):- గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్న విషయాల గురించి చెప్పండి.

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- పాలసీ మ్యాటర్స్. రాష్ట్ర ప్రజలలో చైతన్యం రావాలి. మీరు చేసే మోసపూరిత ప్రకటనలు ప్రజలకు తెలియాలి. అధికారంలోకి వస్తే అన్నీ ఉచితంగానే ఇస్తారు. తిరుపతి క్షురం ఉచితం. అన్నీ ఉచితం. ఇళ్లు కడితే డబ్బు కట్టక్కర్లేదు. బ్యాంకులు అప్పు ఇస్తే బ్యాంకులకు కట్టక్కర్లేదు. మీరు చేయబోయే వాగ్దానాలు అవే కదా? కావాలంటే రాష్ట్రాన్ని రాసిస్తా - రాజశేఖర రెడ్డి గారు ఏదైనా చెబుతారు. కాకపోతే రాజశేఖర రెడ్డి గారికి ఒక మనవి ఏమంటే - వారు నాకంటే వయసులో చిన్న వారు. రాజకీయాలలో నాకన్నా 5 సంవత్సరాలు సీనియర్. మీరు ఎన్ని వాగ్దానాలు చేసినా మిమ్ములను ముందుకు రానివ్వరు. పంచ పట్టుకుని లాగడానికి 100 మంది నీ వెనకాల ఉన్నారు. ఏమీ ఫర్వాలేదు. నీవు ధైర్యంగా ముందుకు రాలేవు కనుక వాగ్దానాలు ఎన్నయినా చేయవచ్చు. పొరపాటున ఎప్పుడైనా వస్తే, గిస్తే పచ్చి అబద్ధాల కోరుగా చరిత్రలో మిగిలి పోయే అవకాశం ఉంటుంది. అమలు చేయలేరు కనుక, దయచేసి అమలు కాని వాగ్దానాలు చేయవద్దని మాత్రం ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇందాకే చెప్పాను. 70 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయం మీద మన రాష్ట్రంలో ఆధార పడ్డారు. అనేక వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. గ్రామాలలో మీకు తెలుసు. స్వతంత్రం వచ్చిన తరువాత 40 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ విలువలను వదిలేసింది. ప్రజా సమస్యలను గాలికి వదిలేసింది. అధికారం కోసం వెంపర్లాట, కొట్టుకోవడం ఇదే ధ్యేయంగా ఉన్నారు కాని ఈ ఫలితాలు సామాన్య మానవుడికి అందాలని ఏనాడు ఆలోచించలేదు. ఆనాడే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రోజులలోనే ఇందూరులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య గారు చెప్పారు. స్వతంత్ర విధానాలు అన్నీ పోయాయి. మన నాయకులు అధికారంలోకి వచ్చి కోట్లు సంపాదించడం, రాజభవనాలు నిర్మించుకోవడం, కర్మాగారాలు నిర్మించుకోవడం, దోచుకోవడం నేర్చుకున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని తెలుగు దేశం పుట్టక ముందే ఎన్నో సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ విధానాల గురించి దామోదరం సంజీవయ్య గారు 1963 జులై 31 న ఇందూరులో వారు మాట్లాడుతూ చెప్పారు. 1947 లోని నిరుపేద కాంగ్రెస్ వాదులు ఈ రోజు లక్షాధికారులు, కోటీశ్వరులు అయ్యారని, రాజభవనాలకు, ఫ్యాక్టరీలకు యజమానులు అయ్యారని అంటూ కాంగ్రెస్ నాయకులకు పట్టిన దుర్గతిని వివరిస్తూ వాపోయారు. 1987 లో కూడా రాజీవ్ గాంధీ గారు చెప్పారు. మన కాంగ్రెస్ ప్రభుత్వాలు రూపాయి ఖర్చు చేస్తే పది పైసలు కూడా సామాన్య మానవుడికి వెళ్లడం లేదు, మన ప్రభుత్వాల పరిస్థితి పని తీరు ఈ విధంగా ఉన్నాయని అన్నారు. ఈ పార్టీ అసలు కాంగ్రెస్ పార్టీ కాదు. గాంధీ గారి బొమ్మ, నెహ్రూ గారి బొమ్మ లు పెట్టుకుంటారు కాని ఏ సిద్ధాంతాలు లేవు. నేను కోరేది ఒక్కటే. సిద్ధాంత బద్ధంగా ఆలోచించండి. ఏ పార్టీకైనా సిద్ధాంతం కావాలి. తెలుకు దేశం పార్టీకి ఒక సిద్ధాంతం ఉంది. 1982 లో ఎన్.టి. రామారావు గారు పార్టీ పెట్టిన రోజు సిద్ధాంత పరంగా ప్రచారం చేసి అధికారంలోకి రావడం జరిగింది. అమలు చేయడానికి చిట్టచివరి వరకు పోరాడుతూనే ఉన్నారు. ఈ రోజు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ కూడా విధానాల రూపకల్పన చేసి విధాన పరంగా కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాము. నీరు–మీరు చేసినా, వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ చేసిన , జన్మభూమి చేసినా ఏదైనా సరే విధివిధానాలను నిర్ణయించి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నాము కాని అసాధ్యమైన వాగ్దానాలు చేయడం లేదు. ఏదైనా లోపం వస్తే అవన్ని సరిచేసుకువడానికి సిద్ధంగా ఉన్నాము. ప్రతిపక్ష పార్టీ నాయకులు నిర్మాణాత్మకమైన సూచనల ద్వారా వారి పాత్ర సక్రమంగా నిర్వహించమని మాత్రం నేను వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండు, మూడు సంవత్సరాలుగా కరవు కాటకాలకు నిలయంగా మారిపోయింది. ఒక ప్రాంతంలో వర్షం వస్తే మరో ప్రాంతంలో వర్షం రావడం లేదు. ఒకే గ్రామంలో ఒక వైపు వర్షం పడితే మరో వైపు వర్షం కురవడం లేదు. ఈ కరవు కాటకాల వల్ల రైతాంగం తల్లడిల్లిపోతున్నారు. పంటలు లేక నష్టపోతున్న దానిని మనం గమనంలోకి తీసుకుని మనం నిర్ణయం చేస్తున్నాము. మరో వైపు నీటి సమస్యలు. పూర్వం నుంచీ నీటి యుద్ధాలు ఉండేవి. నీటి కోసం రాజులు యుద్ధాలు జరిపి ఆ భూములను నీటి వనరులను స్వాధీనం చేసుకున్న పరిస్థితి మళ్లీ వస్తుందేమో అనిపిస్తున్నది. తమిళనాడు చూస్తున్నాము. కావేరీ జలాల విషయంలో తమిళనాడు, కర్నాటక కు ఏ విధమైన వైరుధ్యాలు వచ్చాయో ఏ విధంగా మైసూరు లో కాని, బెంగుళూరులో కాని తమిళనాడులో కాని తన్నుకుని పోరాటాలు, కుమ్ములాటలు జరిగాయో ఒకసారి ఆలోచించమని మీ అందరినీ కోరుతున్నాను. మన పరిస్థితీ అలాగే తయారయింది. అప్పర్ కృష్ణా లో ప్రాజెక్టులు వచ్చాయి. కర్నాటక, మహారాష్ట్రలు కృష్ణా దిగువన ప్రాజెక్టులు కట్టిన ఫలితం మనకు ఈ రోజున కష్టదాయకంగా తయారయింది. శ్రీశైలం కాని, శ్రీశైలాన్ని ఆధారం చేసుకుని రాయలసీమలో సాగునీటి, తాగునీటి అవసరాల కోసం వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో మనం చేపట్టిన ప్రాజెక్టులు కూడా తేలని పరిస్థితిలో ఉన్నాము. ఈనాడు అక్కడ కడుతున్న ప్రాజెక్టుల వల్ల నీరు అందని పరిస్థితి ఉంది. ఆల్‌మట్టి డ్యామ్ విషయంలో మనం కోర్టు ద్వారా పోరాటం చేస్తున్నాము.

మ.12.30

మన రాష్ట్ర హక్కుల కోసం పోరాటం చేస్తున్నాము. కానీ ఎగువ భాగంలో వున్నందువల్ల వారు దీనినీ లెక్క చేయకుండా ప్రాజెక్టులను కట్టి అధిక నీటిని నిల్వ చేయడం వల్ల శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో నీరు లేని పరిస్థితి ఏర్పడింది. మరొక వైపు మన రాష్ట్రంలో రాజకీయ విబేధాల కారణంగా నీటి కోసం చేసే పోరాటంలో ఒకే త్రాటిపై నిలబడడంలో , ఒకే మాటపై నిలబడడంలో విఫలమైనాము. తెలంగాణా వారు తమ ప్రాంతంలో ఏ ప్రాజెక్టులు రావడానికి వీలులేదంటారు. కర్నాటక వారు ఆవిధంగా అనుకుంటే మహబూబ్‌నగర్, కర్నూల్ జిల్లాలకు ప్రాజెక్టులు వస్తాయా అని అడుగుతున్నాను. మనమంతా విశాల హృదయంతో ఆలోచించి మన రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టులను సంపాదించుకోవాలి. మన తప్పుడు విధానాల వల్ల వారికి పెనులుబాటు కలుగకూడదని మనవి చేస్తున్నాను. అదేవిధంగా మనం సాగునీటికి ప్రాధాన్యత యిచ్చి ముందుకు పోతున్నాము. ఈనాడు మన బడ్జెట్‌లో సాగునీటివనరులకు , యిరిగేషన్‌కు కలిపి మొత్తం బడ్జెట్‌లో 40 శాతం వరకు కేటాయిస్తున్నాము. ఇప్పటికే అనేక ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందించడం కోసం చర్యలు తీసుకోవడం, అందువల్ల సత్ఫలితాలు కలగడం చూస్తున్నాము. నీటి సంరక్షణ కోసం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం వాటర్ షెడ్ కార్యక్రమాలు, నీరు – మీరు, మొదలైనవి చేపట్టిన విషయం గవర్నర్‌గారు తమ ప్రసంగంలో చెప్పారు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం రు. 226 కోట్లు ఖర్చు చేసి సుమారు 5000 చిన్న తరహా చెరువులను పునరుద్ధరణ చేసింది. రు. 16 కోట్లు ఖర్చు చేసి వరదగట్లు, డ్రెయిన్స్ నిర్మాణం పూర్తి చేసింది. 16 పెద్ద తరహా ప్రాజెక్టుల ద్వారా 7.65 లక్షల ఎకరాల ఆయకట్ ఏర్పాటు చేసి నాబార్డ్ రుణం తీసుకొని స్థిరీకరించడం జరిగింది. రు. 900 కోట్లు పైబడిన పెట్టుబడితో వాటర్ షెడ్ కార్యక్రమాలను అభివృద్ధి పరచి 36.5 లక్షల హెక్టార్లకు ప్రయోజనం కలిగించాము. రు. 1656 కోట్లతో నీరు– మీరు కార్యక్రమం చేసి భూగర్భ నీటి మట్టాన్ని పెంచగలిగాము. రు. 1200 కోట్ల అంచనాతో ఆంధ్రప్రదేశ్ మైక్రో యిరిగేషన్ ప్రాజెక్ట్‌ను మనం తీసుకు వచ్చాము. దీనివల్ల 2.5 లక్షల ఎకరాలకు డ్రిప్ యిరిగేషన్ ద్వారా నీరు లభ్యం అవుతోంది. నీటి వనరులు తగ్గుతున్న చోట డ్రిప్ యిరిగేషన్ ద్వారా నీటిని పొదుపుగా వాడుకొని సత్ఫలితాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నాము. 1995–96లో 116.64 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి వుండగా 2000–01 సంవత్సరంలో 37 శాతం వృద్ధితో , ఆహార ధాన్యాల ఉత్పత్తిని 160.27 లక్షల టన్నులకు ఉత్పత్తిని పెంచగలిగాము. రాష్ట్రప్రభుత్వ కార్యాచరణ ప్రణాళిక వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగింది. బియ్యం ఉత్పత్తి 90.14 లక్షల టన్నుల నుండి 124.58 లక్షల టన్స్‌కు పెంచుకోగలిగాము. ఈమాత్రమైనా కరువు కాలంలో నిలదొక్కుకోగలిగామంటే ఈ సత్ఫలితాలే కారణం . అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడం కోసం 70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని యఫ్‌సిఐ ద్వారా కొనుగోలు చేయించింది. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన పోరాటం అందరికీ తెలుసు. కేంద్రప్రభుత్వం దగ్గరకు వెళ్లి ప్రధానమంత్రిగారిని ఒప్పించి , యఫ్‌సిఐ ద్వారా కొనిపించి రైతాంగానికి గిట్టుబాటు ధర లభించే విధంగా చేయగలిగాము. దీనికి కారణం మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ . రైతాంగానికి మేలు కలగడం కోసం 1995లో రు. 2500 కోట్లు వున్న వ్యవసాయ రుణాలను బ్యాంకింగ్ రంగం ద్వారా రు. 10 వేల కోట్లకు పెంచగలిగాము. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత స్కీమ్‌గా కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రవేశపెట్టడం జరిగింది. భారత దేశం మొత్తం మీద ఒక ఎత్తు కాగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 37 లక్షలమంది వ్యవసాయదారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ యిప్పించి వారికి పరపతి లభించే విధానం చేయగలిగాము. ఈ రకంగా సిద్ధాంతపరంగా ముందుకుపోతున్నాము కనుకనే యిదంతా సాధ్యమవుతోందని మనవి చేస్తున్నాను. 1994– 2001 మధ్యకాలంలో రు. 7399 కోట్లు ఖర్చు చేసి మనం 7.317 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగింది. ఆవిధంగా 14.50 లక్షల ఎకరాల పాత ఆయకట్‌ను స్థిరీకరించాము. మరొక విషయం, వ్యవసాయ రంగం మీద ఏమి ఖర్చు చేశారని అడుగుతున్నారు. నీటివనరులు కూడా వ్యవసాయ రంగానికి అనుబంధమేనన్నది మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను. నీటి వనరుల మీద ఖర్చు చేసిందంతా పరోక్షంగా వ్యవసాయ రంగానికి దోహదపడుతుందనే విషయం మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అప్పులు తెచ్చారని అంటున్నారు. దేనికి తెచ్చామో ఆలోచించండి. ప్రపంచబ్యాంక్ నుండిఎపి–3, శ్రీరాంసాగర్ మొదటి దశ నిర్మాణం కొరకు రు. 672 కోట్లు తెచ్చి వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలోని వారికి నీటివనరులు ఏర్పాటు చేయడం జరుగుతోంది. శ్రీశైలం కుడి కాల్వ కోసం రు. 609 కోట్లు మనం ఖర్చు చేయడం జరుగుతోంది. ఆయకట్ రహదార్ల కోసం రు.

7.47 కోట్లు, ఎన్‌హెచ్‌బి పథకం క్రింద రు. 39.23 కోట్లు , ఎపి ఆర్థిక పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద రు. 777. 75 కోట్లు, ఎపిహెచ్‌యం –ఇసిఆర్ క్రింద రు. 173.75 కోట్లు, జెబిఐసి క్రింద రు. 555 కోట్లు, ఎఐబిపి క్రింద రు. 794.46 కోట్లు, నాబార్డ్ నుండి రు. 1004.76 లక్షలు , యిరిగేషన్ కొరకు రు. 307 కోట్లు మనం సాధించుకోవడం జరిగింది. ఇవన్నీ దేనికి ఖర్చు చేస్తున్నామని అడుగుతున్నాను. వెనుకబడిన ప్రాంతాలలో నీటి వనరులను పెంచడం కోసం , అభివృద్ధి కార్యక్రమాల కోసం యివన్నీ తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలను మనం చేస్తున్నామన్న విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

తెలంగాణా విషయంలో వారికి వున్న శ్రద్ధ ఏమిటో మొన్న చూశాము. గవర్నర్ గారి ప్రసంగం సందర్భంగా తెలంగాణా కాంగ్రెస్, రాయలసీమ కాంగ్రెస్, ఆంధ్ర కాంగ్రెస్ అని మూడు రకాల బేడ్జెస్ పెట్టుకొని రావడం మనం చూశాము. అసలు కాంగ్రెస్ అనేది ఏనాడో పోయింది. ఇవి తరువాత రకరకాలుగా పుట్టుకు వచ్చిన కాంగ్రెస్‌లు. వారంతా అధికారంలో వున్నప్పుడు ఏమి చేశారని అడుగుతున్నాను. బ్యాడ్జెస్ పెట్టుకొని వచ్చిన మిత్రులకు ఒక మనవి. 1989 – 94 మధ్య కాలంలో రు. 835 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 54,700 ఎకరాలు మాత్రమే సాగులోకి తెచ్చారు. ఎంత ఘనంగా ప్రగతి సాధించారో చూడండి. కేవలం రు. 835 కోట్లు ఖర్చు చేసి 54,700 ఎకరాల సాగు భూమిని మీరు తెలంగాణాకు అందిస్తే , 1994 నుండి నేటివరకు తెలుగుదేశం ప్రభుత్వం రు. 3100 కోట్లు ఖర్చు చేసి 2లక్షల 282 ఎకరాల భూమికి సాగునీరు అందించడం జరిగింది. 9 లక్షల 473 ఎకరాల పాత ఆయకట్ స్థిరీకరించడం జరిగింది. ఇది ప్రగతి కాదా, ఆలోచించండి మిత్రులారా. వీరికి అధికారంలో వున్నప్పుడు ఏదీ గుర్తు రాదు అధ్యక్షా. ఎసి రూమ్స్, సంపాదనలు, పెద్ద పెద్ద కార్లు, పదువులే వీరి పరమావధి . పదవులు పోయాక వారికి ప్రాంతీయ సమస్యలు గుర్తుకు వస్తాయి అధ్యక్షా. అధికారంలో వున్నప్పుడు ఏమి చేశారని అడుగుతున్నాను. కొంతమంది మిత్రులు మాట్లాడుతూ వుంటే నవ్వాలో, ఏడవాలో తెలియని దౌర్భాగ్య పరిస్థిత ఏర్పడుతుంది. పదవులు పోయాక ప్రాంతీయ అసమానతల పేరుతో మొసలి కన్నీరు కార్చే ఈ నాయకులు అధికారంలో వున్నప్పుడు తమ జిల్లాలో కనీసం ఒక్క మంచినీటి చెరువు బాగుచేయించుకోలేని దౌర్భాగ్య స్థితిలో వుండడం శోచనీయం .

(అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ )

వారే యిప్పుడు ప్రాంతాలను గురించి మాట్లాడడం యిబ్బందికరంగా వుంది. రాయలసీమలో తెలుగుదేశం ప్రభుత్వం 1994 నుండి రు. 2350 కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాల ఎడారి భూమిని సాగులోకి తేవడం జరిగింది. అయితే రాయలసీమలో యింకా సమస్యలు వున్న మాట యదార్థం . అక్కడి ప్రాజెక్టులను యింకా ముందుగా పూర్తి చేసుకోవాలి. ఎందుకు చెబుతున్నానంటే అన్ని ప్రాజెక్టుల మీద ఒకేసారి నిధులను వెచ్చించడం వల్ల ప్రయోజనం లేదు . వివాదాన్ని లేపింది వారు. రాజశేఖర రెడ్డిగారికి తెలుసు. మైసూరారెడ్డిగారు సభలో లేరు. నికర జలాలు, మిగులు జలాలు అంటూ వివాదాన్ని రేపి , వివాదాన్ని కర్నాటక చేతిలో పెట్టి , మనం ఎట్లా నష్టపోయామో అందరికీ తెలుసు. ఏది ఏమయినప్పటికీ తరువాత వారు అధికారంలోకి వచ్చారు. ఐదేళ్లు వారు అధికారంలో వున్నా తెలుగుగంగ, గాలేరు – నగరి, హంద్రీ –నీవా, వేటి గురించి కూడా పట్టించుకోలేదు. ఐదేళ్లు అధికారంలో వున్నప్పుడు ఒక్కసారి కూడా గుర్తుకు రాలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట, అధికారంలో లేనప్పుడు ఒకమాట మాట్లాడుతున్నారు. సాగునీటి పంపకంలో రైతులను భాగస్వాములను చేయడం కోసం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి చెరువుల పూడికలు, కాల్వల పూడికల కార్యక్రమాన్ని మనం అమలుచేయగలిగాము.
మ.12.40

ఈ విధంగా రైతాంగానికి సంబంధించి సాగునీటి వనరులన్నింటిని అభివృద్ధి చేసుకొంటూ ముందుకు పోతున్నాం .

ఇక రోడ్ల విషయానికి వస్తే, మొత్తం భారతదేశంలో ఈ రోజున బ్రహ్మాండమైన రోడ్ నెట్‌వర్క్ కల్గిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఒకనాడు ఆంధ్రప్రదేశ్ నుండి అటు కర్ణాటక రాష్ట్రానికి కాని, ఇటు తమిళనాడు రాష్ట్రానికి గాని, తిరుపతి నుండి మద్రాస్ బార్డర్ దాటగానే చక్కటి నిద్ర పోయేవారు. ఆ విధంగా గతంలో మన రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా గుంటలతో నిండి ఉండేవి. అయితే ఈ ఏడు సంవత్సరాల్లో రోడ్లకు బ్రహ్మరథం పట్టించిన ఘనకీర్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కిందని తెలియచేసుకొంటున్నాను. మొత్తం రోడ్డు వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి ఈ ఏడు సంవత్సరాల్లో రూ.6380 కోట్లు ఖర్చు పెట్టి, బి.టి. రోడ్ల రెన్యూవల్ గాని, రహదార్ల నిర్మాణం కాని మనం చేసుకోగలిగాం . 1995-96 సంవత్సరంలో మొత్తం రోడ్ నెట్ వర్క్ 45, 454 కి.మీ.లుంటే, ఈ రోజున అది 64,638 కి.మీ.లకు పెంచుకోవడం జరిగింది. ఈ రోజు రాష్ట్ర రహదార్ల పరిస్థితి మెరుగైంది. మారుమూల ప్రాంతాల రోడ్ నెట్‌వర్క్‌ను కూడ పెంచుకోగలిగాం . గత అయిదారు సంవత్సరాల్లో గణనీయమైన ప్రగతితో ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. 1998 నుండి 2003 వరకు 30,412 కి.మీ.ల మేర బి.టి. రోడ్లను రెన్యూవల్ చేయడం జరిగింది. ఒకనాడు 10,000 కి.మీ.ల మేరకు రోడ్లు దయనీయ స్థితిలో ఉంటే, ఈ రోజున 30,412 కి.మీ.ల మేరకు బి.టి. రెన్యూవల్ చేసుకోవడం జరిగింది. అదే విధంగా 531 కల్వర్టులను కూడ వెడల్పు చేసుకోవడం జరిగింది. ప్రమాదాల మూలంగా అనేకమంది మరణిస్తూ ఉంటే, వాటిని తప్పించడం కోసం ప్రధాన రహదార్లోని కల్వర్టులను వెడల్పు చేయడం జరిగింది. 1994-95 లో 133 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి 9415 కి.మీ. మేరకు రోడ్లను అభివృద్ధి చేయడమయింది. 95-96 లో 264, 96-97 లో 264 కోట్లు, 99-2000 లో 495 కోట్లు, 2001-02 లో 336. 95 కోట్లు, 02-03 లో 398 కోట్లు రూ.లు ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో 10,800 కి.మీ. మేర రహదార్లను హై ట్రాఫిక్ జోన్స్‌గా గుర్తించడం జరిగింది. ఇప్పటికే 5405 కి.మీ. రహదార్లను డబుల్ లేన్ రోడ్లుగా మార్చడం జరిగింది. రోడ్ బాండ్స్ ద్వారా 408 కోట్ల రూ.లు సేకరించడం జరిగింది. మన రాష్ట్రానికి క్రెడిబిలిటీ ఉంది కాబట్టే మనం 408 కోట్ల రూ.లు తెచ్చుకోగలిగాం . మొత్తం నెట్‌వర్క్ 142 శాతం అదనంగా పెంచుకోగలిగాం . పంచాయితీరాజ్ రోడ్లను కూడ ఆర్ అండ్ బి పరిధిలోకి తీసుకొని వచ్చి వెడల్పు చేసుకొనే కార్యక్రమాన్ని మనం చేపట్టడం జరిగింది. నిధుల సమస్యను అధిగమించడం కోసం బిఓటి క్రింద 266 కోట్ల రూ.లతో 19 స్కీమ్స్ మనం అమోదించి వారికి అప్పజెప్పడం జరిగింది. ఆ రోడ్లను కూడ పటిష్టంగా చేసుకొంటూ ముందుకు వెళ్లుతున్నాం .

ఈ రోజున ఏ దేశమైనా ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలంటే, ఆ దేశంలో రహదార్లు, కమ్యూనికేషన్, ఏయిర్‌పోర్టులు, పోర్టులు అవసరం . కనుకనే వాటిని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో మనం ముందుకు వెళ్లుతున్నాం . హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ఏయిర్‌పోర్ట్‌ను విస్తృతం చేసుకోవడమే కాకుండా, షంషాబాద్‌లో ఒక ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్‌ను, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, పరిమితులు ఉన్నప్పటికీ, ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో , అందులో భాగంగా భూసేకరణ చేసి, బిఓటి క్రింద దానిని అభివృద్ధి చేసి, అటు యూరప్ దేశాలకు ఇటు ఆసియా దేశాలకు అనుసంధానంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఇప్పటికే భూసేకరణ పూర్తి చేయడం జరిగింది. మీకు తెలుసు మన రాష్ట్ర ప్రభుత్వం ఇమ్మిడియేట్‌గా తీసుకొన్న నిర్ణయం వల్ల ఇప్పటికే హైదరాబాద్‌కు ఇంటర్నేషనల్ ఫ్లైయిట్స్ పెరిగాయి. హంకాంగ్, సింగపూర్, దుబాయ్, థాయిలాండ్ దేశాలకు ఏయిర్‌లైన్స్ పెంచుకోవడం జరిగింది. విదేశాలకు హైదరాబాద్‌ను హబ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే అనేక దేశాల చూపు హైదరాబాద్ వైపు పడింది. కాబట్టి ఈ హైదరాబాద్ నెట్‌వర్క్‌ను పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లుతున్నది. అదే విధంగా పోర్ట్ సిటీ అయిన విశాఖపట్టణాన్ని కూడ అనుసంధానం చేయాలనే ఉద్దేశ్యంతో విశాఖ పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ పోర్టు ఓవర్‌లోడ్ అవుతున్న దృష్ట్యా విశాఖ హార్బర్‌కు అనుబంధంగా గంగవరం పోర్టును అభివృద్ధి చేయాలని చెప్పి ఒక కార్యక్రమం తీసుకొని ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ఇప్పటికే దీనికి ప్లేస్‌మెంట్ కూడ ఇవ్వడం జరిగింది. త్వరలోనే ఆ కార్యక్రమం మొదలవుతుంది. విశాఖ పోర్టు తోబాటు, గంగవరం పోర్టు , కాకినాడ పోర్టులను అభివృద్ధి చేస్తూ అద్వితీయమైన ప్రగతి పథంలో

ముందుకు సాగుతూ ఈ రాష్ట్ర ప్రగతికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి దోహదపడుతున్నాయని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

ఇక గృహనిర్మాణ విషయానికి వస్తే.......మా మిత్రులు గృహనిర్మాణం జరగడం లేదు, అసలు కార్యాచరణే లేదని అంటున్నారు. బయట వారేమో వారి వారి నియోజకవర్గాల్లో కోటా ప్రకారం బాగా ఇళ్లు కేటాయించుకుంటున్నారు. నా నియోజకవర్గంలో బాగా ఇళ్లు కేటాయించుకొన్నానని బయట చెపుతారు, ఇక్కడకు వచ్చేసరికి అసలు గృహ నిర్మాణమే జరగడం లేదని అంటున్నారు. కాంగ్రెస్ హయాంలో పాపం వాళ్లు చాల కష్టపడి 1984కు ముందు 500,1000 రూ.ల సబ్సిడిలతో సెమీ పర్మనెంట్, పర్మినెంట్ హౌజింగ్ స్కీమ్ క్రింద 51,560 ఇళ్లు కట్టారు. అవి ఆ తరువాత గాలిలో, ధూళిలో కలిసిపోయానుకోండి. అయితే ఈ రోజున దేశం మొత్తం మీద 70 లక్షల ఇళ్లు కడితే, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో నే 42,89,129 గృహాలను ఈనాటి వరకు నిర్మించడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడ సాధించలేని ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వం సాధించి, పేద, బడుగు వర్గాల వారికి నీడను కల్పించడమే ధ్యేయంగా పెట్టుకుంటూ ముందుకు పోతున్నది.......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఈ లెక్కలన్నీ నేను చెపుతున్నవీ కాదు. ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వం అందిస్తున్న లెక్కలే ఇవి. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ మనం అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్నాం . మనకు నిధుల కొరత ఉన్న మాట యధార్థమే. రాష్ట్ర ప్రభుత్వం కాని, మీరు గాని, నేను గాని గమనించేది యథార్థం . అయినా గాని మూడు సంవత్సరాల లెక్కలు చెపుతాను. 1995-96 లో 3,34,589 ఇళ్లు, 96-97 లో 3,54,453, 1997-98 సంవత్సరంలో 3,64,231, 98-99 లో 3,74,523, 1999-2000 లో 2,61,443, 2000-01 లో 1,43,606, 2001-02 లో 2,12,050, 2002-03 లో జనవరి 31 వరకు 2,59,594 ఇళ్లు కట్టించడం జరిగింది. ఈ సంవత్సరం ర్యాంప్ హౌసెస్‌తో కలిపి 4లక్షల ఇళ్లను కట్టాలనే లక్ష్యంతో ముందుకు ప్రభుత్వం సాగుతున్నది. దానికి గాను నిధులను కూడ రిలీజ్ చేయడం జరిగింది . మీకు తెలుసు మన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు అనేక సంవత్సరాలుగా బహుమతులు లభిస్తున్నాయి. నాణ్యతమైన ఇళ్లను నిర్మించడంలోనూ, ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలోనూ గృహ నిర్మాణ సంస్థ అద్వితీయమైన ప్రగతితో ముందుకు సాగుతున్న విషయాన్ని దయచేసి మీరందరూ గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ సంస్థకు ఆరు సంవత్సరాలుగా అత్యుత్తమ ఉత్పాదక సామర్థ్యం గల సంస్థగా గుర్తింపు పొందింది. అంటే మనం తీసుకుంటున్న కార్యక్రమాల వల్లే ఆ విధంగా ఉందని మనం భావించవలసిన అవసరం ఉంది.

ఇక వైద్య రంగానికి సంబంధించి మీ అందరికీ తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1991-94 మధ్య కాలంలో వైద్య ఆరోగ్య రంగం మీద 1649 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు. అదే తెలుగుదేశం ప్రభుత్వం 1994 నుండి 1999 వరకు 3515.80 కోట్లరూ.లు ఖర్చు పెట్టింది. దాదాపు రెట్టింపు నిధులను ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టి సామాన్య పేద ప్రజానీకానికి కూడ గణనీయమైన వైద్య సేవలు అందించగల్గుతున్నది. మారుమూల ప్రాంతాల్లో కూడ వైద్య సేవలను సక్రమంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కాని, జిల్లా ఆసుపత్రులను కాని అభివృద్ధి చేసుకొంటూ ముందుకు పోతున్నది. ఈ ఒక్క సంవత్సరమే, 1549 కోట్ల రూ.లు వైద్య రంగం మీద ఖర్చు పెడుతున్నది.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక దృక్పథంతో, ఒక విధానంతో ముందుకు వెళ్లగల్గుతున్నది . వైద్య సేవల్ని బాగా విస్తృతపరచి, తద్వారా వాటిని ప్రజల అందుబాటులోకి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఒక కార్యక్రమం తీసుకోవడం జరుగుతున్నది. మీకు తెలుసు, జనాభా అదుపులో భారతదేశంలోనే మనం అగ్రగామిగా నిలబడ్డాం . 1981-91 మధ్య కాలంలో జనాభా

పెరుగుదల రేట ఆల్ ఇండియా యావరేజ్ 24.3 శాతం ఉంటే, ఈ రోజున 23.9 శాతంగా ఉంది. అదే విధంగా 1991–2001 మధ్య కాలంలో 21.4 శాతం ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 13.9 శాతానికి తగ్గించగలిగాము. కేరళలో యావరేజ్‌గా 19.4 శాతం ఉంది. ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న విధానం వల్ల 20 శాతం పైన ఒక జిల్లా ఉండగా, 15 నుండి 20 శాతం మధ్యన ఉన్న జిల్లాల సంఖ్య 6 , 9.4 శాతం నుండి 15 శాతం మధ్యన ఉన్న జిల్లాల సంఖ్య 11. 9.4 శాతం కంటే లోపు ఉన్న జిల్లాలు అయిదు ఉన్నాయి. ఇంకా రాష్ట్రంలో జనాభా పెరుగుదేల రేటును గణనీయంగా తగ్గించడానికి గాను డ్వాక్రా గ్రూపులు, స్వయం సహాయక సంఘాలను కూడ మనం వేదికగా చేసుకొంటున్నాం .

మ.12.50

జన్మ భూమిని ఆయుధంగా చేసుకుని జనాభాని అదుపు చేయడానికై జనాలలో చైతన్యం రగిలించడం కోసం ప్రోత్సహించడమే గాక , జనాభాను అదుపు చేస్తూ ముందుకు వెళుతున్నాము. ఫలితంగా మనం జనాభా అదుపులో మంచి ఫలితాలను సాధించాము. జనాభా నియంత్రణలో మన రాష్ట్రం మోడల్ స్టేట్‌గా కేంద్ర ప్రభుత్వంచే ఇతర రాష్ట్రాలకు చూపబడింది. వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయమై తీసుకున్న విధానాలను ఆదర్శంగా తీసుకోవలసిందిగా, ఆ విధానాలను ఇతర రాష్ట్రాల వారిని అమలు చేయవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఆ విధానాల వల్ల మంచి సత్ఫలితాలున్నాయని తెలియజేస్తున్నాను. కాకపోతే దీనికి కూడా వక్ర భాష్యం చెప్పే వారున్నారు. ఇందాక రాజశేఖర్ రెడ్డి గారు 'ఆంధ్ర ప్రదేశ్‌లో బలవంతపు ఆపరేషన్స్ ' అన్న ప్రచారం చేయడం మొదలు పెట్టారు. ఎక్కడో, ఎప్పుడో ఒకసారి పొరపాటు జరిగితే మొత్తం రాష్ట్రంలో పొరపాట్లు జరుగుతున్నాయని , మొత్తం కార్యక్రమం తప్పుల తడక అని ఇతర రాష్ట్రాల వారికి తెలియజేసే విధానం సరైంది కాదు. దయచేసి మనం మన రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని చాటుకుందాము. లోటుపాట్లుంటే వాటిని ఇక్కడ చర్చించుకుందాము. తప్పులు సవరించుకోవాలని మనవి చేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్ర ఎ.పి.హెల్త్ రెఫరల్ ప్రాజెక్ట్ కింద రూ. 620 కోట్లతో హాస్పటల్ భవన నిర్మాణాలు చేయడంగానీ, ఎక్విప్‌మెంట్ సమకూర్చడం గానీ చేయడం జరిగింది. ఫలితంగా 203 హాస్పటల్స్‌ను అప్ గ్రేడ్ చేయడం, 160 హాస్పటల్ భవనాలను పూర్తి చేయడం జరిగింది. అదే విధంగా ఎపిఆర్‌పి కింద రూ.349 కోట్లతో పిహెచ్‌సిల అభివృద్ధి, 627 పిహెచ్‌సిల నిర్మాణం చేయడం , ఆధునికీకరణ చేయడం, 717 పిహెచ్‌సిలను రిపేర్ చేయడం జరిగింది.

నేను ఒక విషయం అడుగుతాను. అభివృద్ధి అంటే ఏమిటి? 533 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను మనం భర్తీ చేసుకున్నాము. మరో 344 పోస్టుల భర్తీకై అభ్యర్థులను పిలిపించడం జరిగింది. ఆ పోస్టులను కూడా భర్తీ చేయడం జరుగుతుంది. పేరా మెడికల్ సిబ్బంది హాస్పటల్స్‌లో ఇదివరలో కనీసం ఒకరిద్దరు కూడా ఉండేవారు కాదు. ప్రస్తుతం మనం 1263 మంది పేరా మెడికల్ సిబ్బందిని నియామకం చేయడం జరిగింది. మళ్లీ ఈ రోజు 2600 మందిని నియమించాలన్న కార్యాచరణ పథకం తయారు చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలో వైద్య కళాశాలలను పెంచడం జరిగింది. 9 మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు ఉన్నాయి. ప్రైయివేట్‌లో కూడా వాటిని ప్రారంభించడం జరిగింది. సీట్లను కూడా పెంచడం జరిగింది. మరో 29 కాలేజీల ఏర్పాటుకు అనుమతించడం కొరకు కార్యాచరణతో మనం ముందుకు సాగుతున్నాము. అలాగే మరో 30 డెంటల్ కాలేజీలను కూడా పెట్టాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానిని అమలు చేస్తున్నాము. 127 పారా మెడికల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్ వున్నాయి. మరో 74 ను ప్రారంభించాలనే కార్యాచరణతో ముందుకు పోతున్నాము. మందుల విషయానికి వచ్చినట్లైతే బడ్జెటును రూ. 81 కోట్లు పెంచడానికి, డైయిట్ విత్ చార్జీల పెంచి రోగులకు సరైన ఆహారం లభించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాము. కడు పేదల కోసం ఎ.పి. ఇల్‌నెస్ సస్పెన్షన్ ఫండ్ కింద వారికి ఆధునిక వైద్య పరికరాలతో ట్రీట్‌మెంట్ ఇచ్చేందుకుగాను రూ. 15 కోట్లు పెట్టుకుని ముందుకు పోతున్నాము.

ఎయిడ్స్ విషయానికి వచ్చినట్లైతే ప్రపంచంలో ఎయిడ్స్ వ్యాధి కలిగిన దేశాలలో భారత దేశం రెండవ స్థానంలో ఉంది. బాధితులు పెరుగుతున్నారు. అందువల్ల ఈ వ్యాధి మీద పోరాటం సాగించాలంటే బాగా ప్రచారం చేయాలి. అంతకు మించి మార్గం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగు విధానాలను సమీకరించి గ్రామ సభలలో, జన్మభూమి సభలలో ప్రచారం చేయడం ద్వారా జనులను చైతన్యవంతులను చేయాలి. దానికై తగు శ్రద్ధ తీసుకోవాల్సి వుంది. బ్లడ్ బ్యాంకులను ఆధునికీకరించాలి. ఎయిడ్స్ వ్యాధి నిరోధించడం పట్ల ముందుకు పోవాల్సి వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా పోలియో వ్యాధి రహిత సమాజంగా సృష్టించాలన్న ఉద్దేశ్యంతో జన్మభూమిని వేదికగా ఎప్పటికప్పుడు పోలియో క్యాంపులు నిర్వహించడం జరుగుతోంది. ఇంటెన్సివ్ పల్స్ పోలియో ఇమ్యునిజేషన్ కార్యక్రమం మన రాష్ట్రంలో అమలు చేసి, కొత్త పోలియో కేసులు లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో తగు చర్యలు తీసుకున్నాము. దానికి మన ప్రభుత్వం తీసుకున్న సమర్థవంతమైన చర్యలు దృష్టాంతాలని మనవి చేస్తున్నాము.

ప్రభుత్వం విద్యా రంగంలో తాను తెచ్చిన ప్రతి పైసనూ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోతున్నది. విద్యా రంగంలో రాష్ట్రం గణనీయమైన ప్రగతిని సాధించింది. మన విద్యార్థులు విద్య కొరకు ఇతర ప్రాంతాలకు పోయి అష్టకష్టాలు పడకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైయివేటు రంగంలో గానీ, ప్రభుత్వ రంగంలో గానీ కొత్త కళాశాలలు ఏర్పాటు చేసి పుష్కలమైన మానవ వనరులను సద్వినియోగం చేసి, వాటిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో విజ్ఞాన సమాజం రూపొందించాలన్న కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. అక్షరాస్యతను పెంపొందించడానికి , సాంకేతిక విద్యను ప్రోత్సహించడం, విద్యావకాశాలను విస్తరింప జేయడం ద్వారా కార్యాచరణ తీసుకుని ప్రతి కిలో మీటరు దూరంలో ఒక ఎలిమెంటరీ పాఠశాలను, ప్రతి 3 కి.మీ.కూ ఒక ప్రాథమికోన్నత పాఠశాలను, ప్రతి 5 కి.మీ.కూ ఒక ఉన్నత పాఠశాలను , ప్రతి మండలంలో ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం అనే విధానం అమలు చేయడం జరిగింది.

1989-94 సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించలేదు. ఈ రోజు తెలుగు దేశం ప్రభుత్వం 36 వేల పాఠశాల భవనాలను నిర్మించడం జరిగింది. రెండు లక్షల మంది ఉపాధ్యాయులను నియామకం చేసి ప్రాథమిక, మాధ్యమిక విద్యకు ప్రాతినిధ్యం కల్పించి, సంపూర్ణ అక్షరాశ్యతను సాధించడంలో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోవడం జరిగింది. 1994-95 వ సంవత్సరంలో 63,502 పాఠశాలు వుంటే ఇప్పుడు 87,400 పాఠశాలలకు పెంచడం జరిగింది. ఆనాడు 1,627 జూనియర్ కాలేజీలు వుంటే ఇప్పుడు మరో 1152 కాలేజీలను ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం 2,779 జూనియర్ కాలేజీలుగా మార్చడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాలలో మనం ట్రస్ట్ పెట్టి , వెనుకబడిన ప్రాంతాలలో కూడా విద్యా అవకాశాలను పెంచాలన్న ఉద్దేశ్యంతో గత సంవత్సరం 7,315 ప్రాథమిక పాఠశాలలు, 4,352 ప్రాథమిక ఉన్నత పాఠశాలలను , 40 నివాస పాఠశాలలు, 16,458 ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రాథమిక విద్యా రంగంలో ఏటా రూ . 1500 కోట్ల ఖర్చు పెట్టి 2005 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాశ్యతను సాధించేలా ముందుకు సాగుతున్నామని మనవి చేస్తున్నాము. అనేక కార్యక్రమాలను ప్రభుత్వం ఇచ్చింది. వాటిని సక్రమంగా అమలు చేయడం కొరకు ప్రజా ప్రతినిధులను, ప్రజలను సమీకరించడం జరిగింది. అందుకోసం ' చదువుకుందువు రా ' , ' మళ్లీ బడికి పోదాము ', ' అక్షర సంక్రాంతి ' , ' చదువుల పండుగ ' వగైరా కార్యక్రమాలను చేసి 1991 సంవత్సరంలో 44.09 శాతం అక్షరాశ్యతా శాతం వుంటే, 2001 సంవత్సరం నాటికి 61.11 శాతానికి పెరిగింది. 10 సంవత్సరాల కాలంలో 17 శాతం అక్షరాశ్యత పెరుగుదల మొత్తం దేశంలోనే రికార్డు. మరే ఇతర రాష్ట్రంలోనూ ఈ విధంగా అధిక అక్షరాశ్యతను సాధించలేదు. ఇంకా సాధించవలసిన ఆవశ్యకత వుంది. కాబట్టి మనం అందరం రాజకీయాలకు అతీతంగా కృషి చేయవలసి వుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా శాస్త్ర సాంకేతిక విద్యలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న రూపేణా రాష్ట్రాన్ని నాలెడ్జ్‌డ్ స్టేట్‌గా మార్పు చేయాలి అన్న ఉద్దేశ్యంతో కార్యాచరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందుకుగాను 60 వేల ఇంజనీరింగ్ సీట్లు, 2,300 డెంటల్ వైద్య సీట్లను పెంచడం జరిగింది. ఎమ్‌బిఎ సీట్స్ 20 వేలు పెంచడం జరిగింది.

పాలిటెక్నిక్ సీట్లు పెంచడం జరిగింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ గానీ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను కూడా హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో పెరిగే స్థాయికి చేరేందుకుగాను కార్యాచరణ పథకాలతో ముందుకు పోతున్నాము. ఈ నాడు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు మన దేశంలోని విద్యార్థులకు హైయ్యర్ ఎడ్యుకేషన్ కొరకు సహాయం చేస్తున్నారు. కారణం విద్యను వ్యాపారంగా చేసి ఇన్‌స్టిట్యూషన్స్ నడపడానికై మన విద్యార్థులను ఆకర్షించడానికి వారు ఆ కార్యక్రమాలను తీసుకున్నారు. మనకు వున్న సహజ వనరులు, మానవ వనరులను సద్వినియోగం చేయడానికి మనం ఇటువంటి కార్యక్రమాలను తీసుకుని మన రాష్ట్రంలో కూడా కళాశాలలను బాగా పెంచుకుని విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు కార్యాచరణ కార్యక్రమాలను తీసుకుని ముందుకు సాగుతున్నాము. ఈ విధానం ఇప్పటికే సత్ఫలితాలను సాధించడం జరిగింది. విద్యా రంగంలో వెనుకబడకుండా, ఇతర రాష్ట్రాలకన్నా వెనుకబడి వుండటాన్ని తగ్గించుకుంటూ, గతంలో వున్న లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీని, ప్రతి డివిజనులో ఇంజనీరింగ్ కాలేజీ వచ్చే విధంగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నాము. తత్ఫలితంగా ఈ రోజు 1996 లో 753 వున్న డిగ్రీ కాలేజీలను 1187 కళాశాలలకు పెంచడం జరిగింది. అదే విధంగా ఇంజనీరింగ్ కాలేజీలు 217కు పెంచడం జరిగింది. ఎమ్‌బిఎ కళాశాలలు 48 వుండేవి ఇప్పుడు 159కి పెంచడం జరిగింది. ఎమ్‌సిఎ కాలేజీలు 40 నుంచి 263కి పెరిగాయి. మెడికల్ కళాశాలలు 10 నుంచి 18 కి పెరిగాయి. విద్యార్థుల సంఖ్యా పెరిగింది. ఎప్పుడైతే ఎక్కువ సీట్లు వచ్చాయో అప్పటి నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు సీట్లు అందుబాటులోకి వచ్చే విధంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది. దీని మూలంగా విద్యారంగాన్ని పటిష్టపరచడంతోబాటు మనం ముందుకు సాగుతున్నాము. సత్ఫలితాలు కలుగుతున్నాయి. యూనివర్శిటీలలో ప్రక్షాళన చేసి అటానమస్‌గా మార్చి విద్యా ప్రమాణాలను పెంచే విధంగా కార్యాచరణ సాగిస్తున్నాము. అలాగే మారు మూల పాఠశాలలకు కూడా దృశ్య విజ్ఞానాన్ని బోధించడానికి కార్యాచరణతో సాగుతున్నాము. ఇంటర్నెట్‌తో అనుసంధించి వారికి మంచి కార్యక్రమాలను అందించే విధానం అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాము. ఈ రోజు మానవ వనరులను వినియోగంలోకి తీసుకుంటున్నాము. కేవలం వంటింటికే పరిమితమైన మహిళలను ముందుకు తీసుకుని రావడంతోబాటు, వారికి ఆర్థిక ప్రగతిని కల్పించాలని , వారిలో చైతన్యం తీసుకు వచ్చినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత సాధించవచ్చునని,అక్షరాస్యత లేకపోతే ఆర్థికప్రగతిని సాధించలేమనీ, వారు ఆర్థిక ప్రగతినిసాధించగలరన్న భావనతో డ్వాక్రా ,డాక్వా తదితర గ్రూపులను బాగా స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడే విధంగా తెలుగు దేశం ప్రభుత్వం కృషి చేసింది.

మ 1 .00

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరుపేద ప్రజలను సంఘటిత పరిచి, చైతన్యవంతులను చేసి స్వయం సహాయక పొదుపు ద్వారా ప్రగతి సాధించేవిధంగా చే యాలని నిర్ణయం తీసుకున్నాము . ఫలితంగా 7 సంవత్సరాలలో 36 లక్షల డ్వాక్రా గ్రూపులు ఏర్పాటై రు 15 వందల కోట్లు పొదుపు చేశారు . ప్రపంచంలోని ఏ దేశంలో కూడా ఇంత తక్కువ సమయంలో ఈ విధంగా జరిగిన రాష్ట్రం మరేదీ లేదు . 450 రకాల ఉత్పత్తులు చేసేదానికి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్‌తో వారిని ప్రోత్సహించే విధంగా వెసులుబాటు కలిగించే విధంగా , ప్రోత్సాహక పథకాలు అమలుచేసి ముందుకు సాగుతుంది . పర్యవసానంగా 40 లక్షల మంది అక్షర సంక్రాంతి ద్వారా అక్షరాస్యులు అయ్యారు . ఇది రాష్ట్రప్రభుత్వం సాధించిన ప్రగతి . రాష్ట్రప్రభుత్వం ఎంతో ఉత్సాహంతో, పేద బడుగు బలహీన వర్గాలు కూడా వారు చదువుకొని, చైతన్యవంతులు కావాలని భావించినదానితో పాటు మహిళలలో కూడా చదువుకోవాలనే ఆలోచన వచ్చింది . ఫలితంగా తమ బిడ్డలను బడికి పంపుతున్నారు కనుక పాఠశాలలకు వచ్చే విద్యార్థుల

సంఖ్య పెరిగిందని మీద్వారా మనవిచేస్తున్నాను . స్వయం సహాయక సంఘాలు కూడా రాష్ట్రప్రభుత్వం కార్య క్రమాలను ప్రజలలోకి తీసుకుని వెళ్లి పురోగతి సాధించడం కోసం ఎక్కడికక్కడ తగిన నిఘా ఉండేందుకు అనేక సంఘాలు ఏర్పాటు చేశాము . యువశక్తి నిర్వీర్యం కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురుచూడకుండా తమ కాళ్ల మీద నిలబడడం కోసం సిఎంఇవై సంఘాలు ఏర్పాటుచేసి పొదుపు చేసుకుని, తద్వారా జీవనోపాధి లభించేవిధంగా ట్రైనింగ్ ఇచ్చి వారికి ఆర్థిక స్వావలంబన కలిగించడం జరుగుతున్నది . సాగునీరు సక్రమంగా వినియోగించడం కోసం, నీరు వృధా కాకుండా చూడడం కోసం తగిన నిఘా ఉండే విధంగా సాగునీటి సంఘాలు ఏర్పాటు చేశాము . పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు అక్కడ లేకుండా, సక్రమంగా పాఠశాలకు రానివారిని, సక్రమంగా లేని పాఠశాల లను సరిచేయడం కోసం , పాఠశాలలు అన్నివిధాల సక్రమంగా నడవడం కోసం పాఠశాలల పనితీరు మెరుగయ్యే విధంగా విద్యాకమిటీ లను ఏర్పాటు చేశాము . ప్రకృతి సమతుల్యత కాపాడడం కోసం , వనాలను సద్వినియోగం చేయడం కోసం వన సంరక్షణ సమితులను ఏర్పాటుచేసి పేదవారికి ఈ పథకం ఉపయోగపడి వారికి జీవనభృతి కలిగించే విధంగా ఏర్పాటుచేశాము . వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుచేశాము . స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశాము . అంగన్‌వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా తల్లుల కమిటీ లను ఏర్పాటు చేసిన తరువాత మంచి ఫలితాలు వస్తున్నాయి . అంతర్జాతీయ ప్రశంసలు కూడా పొందేవిధంగా ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతున్నది అని ఇతర దేశాల ప్రముఖులు మన రాష్ట్రాన్ని సందర్శించి మెచ్చుకోవడం జరుగుతున్నది . విజన్ 2020 ఏర్పాటుచేసుకుని ఈ సభలో మనం చర్చించాము . ఏ దేశానికయినా, ఏ ప్రభుత్వానికయినా ముందుచూపు అవసరం . అది లేకపోతే జరిగిన నష్టం మనం చూశాము . ముందుచూపుతో అనేక కార్యాచరణ పథకాలు చేస్తున్నాము . టూరిజం అనేది ప్రపంచంలో అత్యంత విలువైన విధానంగా వచ్చింది . అనేక దేశాలు ఈ టూరిజంను ఆసరాగా చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించడం జరుగుతున్నది . కోట్ల రూపాయలు దీనిపై వెచ్చించి దీనిని ఎంకరేజ్ చేసి తద్వారా పరోక్ష ఉద్యోగావకాశాలు కలిగిస్తున్నారు . మన రాష్ట్రప్రభుత్వం టూరిజంకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే కార్యాచరణ తీసుకున్నది . ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ వలన రాష్ట్రానికి వస్తున్న పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరిగింది . ముఖ్యంగా హైదరాబాదులో నిర్లక్ష్యం చేయబడ్డ వాటిని తీర్చిదిద్ది చార్మినార్ నుండి గోల్కొండ ఖిల్లా వంటి పురాతన సంపదను అద్వితీయంగా తీర్చిదిద్దడంతో టూరిస్టుల సంఖ్య పెరిగింది . మన రాష్ట్రంలో , కోస్తాప్రాంతంలో ఉండే విశాఖపట్టణం గానీ, విజయవాడ కృష్ణాబ్యారేజి, ధవళేశ్వరం బ్యారేజి గానీ అనేక ప్రాంతాలు ఎక్కువ టూరిజం స్పాట్లుగా ఉన్నాయి . ఇన్నాళ్లు నిర్లక్ష్యం చేయబడ్డ ఈ రంగం రాష్ట్రప్రభుత్వం చేపట్టి భారీనిధులు సమీకరించినందున 520 లక్షల మంది పర్యాటకులు మన రాష్ట్రానికి వచ్చారు . ఉత్తరప్రదేశ్ తరువాత, అక్కడకు ఢిల్లీ దగ్గరగా వుండడం, తాజ్‌మహల్ ఉండడం వలన చాలామంది టూరిస్టులు వస్తారు . ఒకప్పుడు ఆఖరుస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఈనాడు రెండవస్థానంలో ఉండేస్థాయికి వచ్చింది . కేంద్రప్రభుత్వం ప్రకటించిన టూరిజ ం ప్రమోషన్లలో రాషప్రభుత్వానికి అనేక బహుమతులు వచ్చాయి . టూరిస్టులను రాబట్టడం కోసం ఎయిర్ ట్రాఫిక్‌ను పెంచడం కోసం దుబాయ్ షోలో పార్టిసిపేట్ చేశాము . ఇది కాక గ్రేట్ మాల్ ఆఫ్ హైదరాబాద్, విశాఖ ఉత్సవ్, విజయవాడ ఉత్సవ్, అమరావతి ఉత్సవ్ వంటివాటిని ఏర్పాటుచేసి మంచి కార్యచరణతో ముందుకు సాగింది . ఫలితంగా టూరిజం రాష్ట్రంలో మనం వూహించినంతగా ముందుకు సాగుతున్నది . అనేక సంస్థలతో సంప్రదించి, అనేక టూరిస్ట్ కేంద్రాలను అనుసంధానం చేసి రాష్ట్రంలో టూరిజ ం ముందుకు తీసుకుని వెళుతున్నది . ఇది కాక క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్రప్రభుత్వం దృష్టి పెట్టింది . ఇన్నేళ్లుగా మన రాష్ట్రం ఆఖరుస్థానంలో ఉండి సరైన ప్రోత్సాహం లేక వెనుకబడి 96-97 లో రు 2 కోట్ల 75 లక్షలు ఖర్చుచేయగా, 2002-2003 లో రు 53 కోట్ల 54 లక్షలకు పెంచి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేసి మన రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయక్రీడలు నిర్వహించాము . మొత్తం అంతర్జాతీయస్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటుచేశాము . క్రీడలకు ప్రయారిటీ కల్పించి క్రీడారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాము . శా రీరక దారుడ్యం పెంచుకుని తద్వారా ఈ దేశం గానీ, జాతిగాని పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో వారికి స్ఫూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో గెలిచిన వారికి ఇండ్లస్థలాలు వంటి ప్రోత్సాహలు, ఉద్యోగులకు వారి సంస్థలో ప్రమోషన్లు ఇచ్చి భారతదేశానికి ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడారంగానికి భారీఎత్తున నిధులు పెంచి ఒక మంచి కార్య క్రమం చేసి

క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్నది . విజన్ 2020లో చెప్పిన విధంగా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారు . ఇంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు కూడా మన రాష్ట్రం తరఫున ఆడేందుకు మనం ప్రోత్సహిస్తున్నాము . ఈ విధంగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలనే లక్ష్యంతో పారిశ్రామిక రంగానికి సంబంధించి ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది . మన ముఖ్యమంత్రిగారు ముందుచూపుతో జరిగిన ప్రగతి ఆలోచించండి .

( ఇంటరప్షన్ )

ముఖ్యమంత్రిగారి కోసం కాదు . రాష్ట్రప్రభుత్వం కోసం, మీ కోసం . మనం 1995 లో ఎక్కడ వున్నాము . పారిశ్రామిక పెట్టుబడులలో 22వ స్థానంలో వున్నాము . దీనిని మార్చడం కోసం పారిశ్రామికవేత్తలను రప్పించి మంచి వాతావరణం కలిగించడం కోసం మనం ప్రయత్నం చేస్తున్నాము .
మ.1.10

మీకు తెలుసు, ఈ రోజున రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ఏ దేశంలో అయినా, ఏ రాష్ట్రంలో అయినా పెట్టుబడులు రావాలంటే, అక్కడ పరిస్థితులు సక్రమంగా వుండవలసిన అవసరం వుంది. మీకు తెలుసు, మన రాష్ట్రంలో తీవ్రవాదం, ఫాక్షనిజమ్, మతతత్వం, రౌడీయిజమ్ గతంలో విపరీతంగా వుండేవి. ఈ రోజున వాటినన్నిటినీ అదుపు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణతో ముందుకు వెళుతోంది.

ఎవరికైనా ముందు నమ్మకం కలిగించాలి. నమ్మకం కలగాలంటే అక్కడ ముఖ్యంగా వుండవలసింది శాంతభద్రతల పరిరక్షణ. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో ఈ రోజున తీవ్రవాదం బాగా ప్రబలి రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పరిస్థితి తీవ్రంగా వుండడంవల్ల బయట నుంచి వచ్చేవారు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారు. అదే విధంగా ప్రాంతీయ వాదాలతో మనలని మనం కించపరుచుకుంటే, ఈ రాష్ట్రం ఏ విధంగా వుంటుందో, వీరిలో ఎవరు ముఠాలుగా, ప్రాంతాలుగా విడిపోయి కొట్టుకుంటారో, అక్కడ పెట్టుబడి పెడితే మాకు ఏమి వస్తుంది అనే భావన వారిలో కలిగించడం, కలిగేలా పరిస్థితులను వుంచడం సరియైంది కాదు.

ఒకప్పుడు భాషా ప్రయుక్త రాష్ట్రాలు వచ్చాయి. అమర జీవి పొట్టి శ్రీరాములు గారి కృషితో ఆ రోజున భాషా ప్రయుక్త రాష్ట్రాలు వచ్చిన ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటైంది. కొంతమంది కుహనా నాయకుల స్వార్థం వల్ల, ప్రాంతీయ విభేదాలు పెచ్చు పెరిగి రాష్ట్ర విభజన వస్తుందనే భావన కల్పించేదాకా కార్యాచరణ రావడం వల్ల మనం దాదాపుగా 15 సంవత్సరాలు వెనుకకు పోయాము. అక్షర క్రమంలో ముందర వుండి, అభివృద్ధి పంథాలో వెనుక వుండడం సరియైనది కాదు, ఈ రాష్ట్రం సమగ్రంగా వుంటుంది, ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు వుంటాయి, పారిశ్రామిక వాతావరణం శాంతియుతంగా వుంటుందని నమ్మకం కలిగించినపుడు మనకు పరిశ్రమలు వస్తాయి.

అందుకనే, రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా శాంతిభద్రతలను కాపాడాలని, తీవ్రవాదాన్ని, ఫాక్షనిజాన్ని, మతతత్వం, రౌడీయిజమ్‌ను అరికట్టాలని గట్టిగా కృషి చేస్తోంది. ఒకవైపు కేంద్రం యొక్క సహాయం తీసుకుని తీవ్ర వాదాన్ని ఆపాలని, ఏవైనా ప్రాంతాలు వెనుకబాటుతనంతో వుండి, అక్కడ తీవ్రవాదం వుంటే, ఆ ప్రాంతాలను వెనుకబాటు తనానికి దూరంగా వుంచాలనే కార్యక్రమంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. అదే విధంగా రౌడీయిజమ్‌ను ఉక్కు పాదంతో అణచివేయాలని కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది.

విజయవాడ ఒకప్పుడు ముఠా కార్యక్రమాలతో ఏ విధంగా వుండేదో మనకు తెలుసు. ముఠా నాయకులు తన్నుకుంటూ వుంటే ప్రజలకు ప్రాణ సంకటంగా వుండేది. ఫాక్షనిజమ్ వల్ల రాయలసీమ ఏ విధంగా వెనుకబడి పోయింది, అందువల్ల ఎంతమంది మరణించారో ఒకసారి ఆలోచించాలి. కాబట్టి ఫాక్షనిజమ్‌ను పూర్తిగా అరికట్టాలనే ఉద్దేశ్యంతో గత 2, 3 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా, కర్నూలు, కడప లాంటి జిల్లాలలో కూడా ఫాక్షనిజమ్ తగ్గుముఖం పట్టింది.

ఇక్కడ వున్న మా సోదరులు చెబుతున్నారు. మేము అదృష్టవంతులము, ఫ్యాక్షనిజమ్‌లో వున్న వారిని యంత్రాంగం కఠినంగా అణచివేస్తోంది, మాకు హాయిగా వుంది అని కాంగ్రెస్ పార్టీ వారే చెబుతున్నారు. పార్టీలకు అతీతంగా పోలీసు యంత్రాంగం వ్యవహరించడం వల్ల శాంతి భద్రతలు నెలకొని, ప్రజలకు ఊరట కలిగే పరిస్థితులు రావడం జరిగింది. గతంలో అధికార మార్పిడి కోసం పాతబస్తీలో మత కలహాలు సృష్టిస్తే, ఎంతమంది మరణించే వారో మనకు తెలుసు. ప్రతి నిత్యమూ ఎప్పుడు కర్ఫ్యూ వస్తుందో, ఏ రోజున గొడవలు జరుగుతాయో, అనే పరిస్థితులలో ప్రజలు వుంటే, వాటిని మార్చి, పాతబస్తీలో ప్రశాంతమైన వాతావరణం కల్పించింది తెలుగు దేశం ప్రభుత్వమే. కర్ఫ్యూలు, మత కలహాలు లేని పట్టణంగా హైదరాబాదును చేసుకోగలిగాము. అందుకనే శాంతియుత పరిస్థితులు నెలకొంటున్నాయి. చక్కటి పారిశ్రామిక వాతావరణం వస్తోంది.

ఇప్పటికే మనం పారిశ్రామిక పెట్టుబడులు సాధించడంలో రెండవ స్థానంలోకి వచ్చాము. గుజరాత్ తరువాత మంచి వాతావరణం వున్న రాష్ట్రంగా, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కాని, విదేశీ సంస్థలు కాని పేర్కొనే, పెట్టుబడులు పెట్టడానికి అనువైన రాష్ట్రంగా మన రాష్ట్రం గుర్తించబడింది. అందుకనే మనం రెండవ స్థానంలోకి వచ్చాము. 1989-94 మధ్య కాలంలో రు.18,071 కోట్ల పెట్టుబడితో 683 భారీ, మధ్య తరహా పరిశ్రమలు వచ్చాయి. 1995-2001 వచ్చేసరికి రు.26,971 పెట్టుబడితో 2079 పరిశ్రమలు ఏర్పడ్డాయి. ఇప్పటికే అనేక ఎం.ఒ.యు.లను కుదుర్చుకోవడం జరిగింది, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటవుతోంది. తప్పకుండా మన రాష్ట్రానికి ప్రథమ స్థానానికి ఎదగడానికి అవకాశం వస్తుంది.

దేశానికి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో మన రాష్ట్రానికి అత్యధిక శాతం వాటా వస్తోంది. దీనిపట్ల అనేక రాష్ట్రాలు జెలసీ ఫీల్ అవుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనంగా వాటినన్నిటినీ తెచ్చుకోగలుగుతున్నాడు అని వారు అనుకుంటున్నారు.

అప్పుడప్పుడు మా వారు ఎకసెక్కాలు చేస్తారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో రు.6 కోట్లుగా వున్న ఎగుమతుల నుంచి ఈ రోజున రు.3,548 కోట్లకు పెరిగాము. ఒకప్పుడు మనకంటే చాలా అడ్వాన్స్‌గా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు వుంటే, స్వల్ప కాలంలోనే మన ఎగుమతులను పెంచుకోగలిగాము. ఇప్పటికే 80% ఐ.టి.లో ఎగుమతులను పెంచుకోగలిగాము. 2000-01లో రు.2,171 కోట్ల సాఫ్ట్‌వేర్ ఎగుమతులు జరిగితే, 2001-02 లో రు.3,545 కోట్ల ఎగుమతులను మనం సాధించుకోవడం జరిగింది. అయితే అవి ఇంకా పెరిగే అవకాశాలు వున్నాయి. ఇప్పుడిప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్ అవుతోంది.

అనేక సాఫ్ట్‌వేర్ పార్క్‌లు డవలప్ అవడం, అనేక విదేశీ సంస్థలు ఇక్కడకు రావడంవల్ల ఈ విధమైన ప్రగతిని సాధించుకోగలిగాము. అదే విధంగా ఉక్కు రంగంలో కూడా 166% పెరుగుదలను మన రాష్ట్రం సాధించింది. ఈ రాష్ట్రం నుంచి ఎగుమతులు కూడా పెరిగాయి. సిమెంట్ రంగంలో కూడా మనం అగ్రగామిగా వున్నాము. అదే విధంగా కొన్ని మౌలిక సమస్యలను కూడా మనం తప్పకుండా చర్చించాలి. అలాగే మన స్వదేశీ సంస్థలను కాపాడుకోవలసిన అవసరం కూడా వుంది. కొన్ని మార్పులు జరుగుతున్నపుడు ఇక్కడ వున్న చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడకుండా చూసుకోవలసిన అవసరం కూడా వుంది.

భారీ పరిశ్రమలు మెకనైజ్ అయ్యేటపుడు, జనాభా అదుపు లేకుండా వున్న పరిస్థితులలో, విస్తృతంగా పెరిగిన ఈ జనాభాకు సరియైన అవకాశాలను కల్పించవలసిన అవసరం వుంది. వారి వారి వృత్తులు పోకుండా చూడవలసిన అవసరం వుంది. పారిశ్రామిక పెరుగుదలలో భాగంగానే సామాన్య మానవుడికి నష్టం కలుగకుండా కార్యాచరణ తీసుకోవాలి.

అదే విధంగా ఈ రాష్ట్రంలో ఇ–గవర్నెన్స్‌ను కూడా మనం పెంచుకోగలుగుతున్నాము. అందుకు అనేక ప్రాజెక్ట్‌లు – ఇ–సేవ, ఎ.పి.స్వాన్, 'కార్డ్' వంటి, ప్రాజెక్ట్‌లను ఇ–గవర్నెన్స్ కోసం ఏర్పాటు చేసుకున్నాము. బెస్ట్ ఇ–గవర్నెన్స్ రాష్ట్రాలుగా కర్నాటక, ఆంధ్ర రాష్ట్రాలకు గుర్తింపు వచ్చింది. ఆ దిశగా ఈ రెండు రాష్ట్రాలు ముందుకు వెళుతున్నాయి.

అదే విధంగా ఆర్థికాభివృద్ధిని చూస్తే, రాష్ట్రం అప్పుల పాలైపోయింది, ఇంకేమీ లేదని కొంతమంది చెబుతున్నారు. 1995–2000 మధ్య రాష్ట్రం యొక్క సాలీనా అభివృద్ధి రేటు 5.2 %. ఆ మధ్య కాలంలో 1, 2 సార్లు కరువు వచ్చిన పరిస్థితులు వున్నా, తలసరి ఆదాయ అభివృద్ధి రేటు 3.9%. 2000–01లో దేశం మొత్తం మీద తలసరి రేటు 3.5% అయితే, మన రాష్ట్రంలో తలసరి రేటు 5.72%. ఇది అభివృద్ధి రేటు ప్రామాణికం కాదా అని అడుగుతున్నాను.

ఎన్ని ఇబ్బందులు వున్నా, కరువు కాటకాలు వున్నా ఈ ప్రగతిని మనం సాధించుకోగలుగుతున్నాము. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం సరియైన విధానాలతో ముందుకు సాగుతోంది, మంచి ప్రగతితో ముందుగు సాగుతోందని మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అనేక ఆర్థిక ఇబ్బందులు వున్న ఈ రాష్ట్రంలో కరువు కాటకాల నుంచి ప్రజానీకాన్ని గట్టెక్కించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు గారు కేంద్రంలో తనకున్న పలుకుబడిని ఉపయోగించి వెనుకబడ్డ ప్రాంతాలలోని, కరువు ప్రాంతాలలోని సామాన్య జనాన్ని ఆదుకోవాలని 'పనికి ఆహారం పథకం' క్రింద దాదాపు 31.50 లక్షల టన్నుల బియ్యాన్ని మన రాష్ట్రానికి తెచ్చుకోవడం జరిగింది.

ఏ రాష్ట్రం కూడా మొదలు పెట్టని ఈ కార్యక్రమాన్ని ముందుగానే మేల్కొని మన రాష్ట్రానికి తెచ్చి కరువు పరిస్థితుల దృష్ట్యా గ్రామ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడం, తద్వారా వారికి ఆహారాన్ని సమకూర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అమలుచేయడం జరిగింది. ఈ పథకం క్రింద ఇప్పటివరకూ 5.98 లక్షల పనులు మంజూరు కాగా, 5.50 లక్షల పనులు ప్రారంభించబడడం, అందులో 5.27 లక్షల పనులు పూర్తి చేయబడడం జరిగింది. ఈ పనుల వల్ల 36.89 కోట్ల పని దినాలను సృష్టించడం జరిగింది. గ్రామీణ పేదలకు పనులను కల్పించడం, ఆహారాన్ని సమకూర్చడంతోపాటు రాష్ట్రంలో అతి ముఖ్యమైన ఆస్థులను సమకూర్చుకోవాలనే లక్ష్యంతో కార్యక్రమాలను మనం తీసుకున్నాము.

ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలూ పాలు పంచుకున్నాయి, అందరు నాయకులూ కూడా తమ గ్రామాలలో, తమ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. చిన్న చిన్న లోటు పాట్లు వున్నాయి. ఇంత పెద్ద ఎత్తున దాదాపుగా రు.3,000 కోట్ల పనులు అమలు జరుగుతున్నపుడు, విస్తృతమైన ప్రాతిపదిక మీద వెళుతున్నపుడు, కొంతమంది స్వార్థపరులు, కొంతమంది సంఘ విద్రోహులు ఇందులో మమేకమై ప్రయోజనం పొందాలని ప్రయత్నించిన మాట వాస్తవం. అంత మాత్రాన ఇంటిలో ఎలుక పడిందని ఇంటినే తగులబెట్టుకోలేము కదా.

మ.1.20

అదే విధంగాలోపాలను సరిదిద్దుకొంటూ, ముందుకుసాగాలి. ఒక బేసిక్ సమస్య వస్తే, అది దాచేస్తే దాగేది కాదు. కొన్ని చోట్ల యంత్రాలు వాడడం, కొన్ని చోట్ల కూలీలు డబ్బు అడగడం వల్ల, ఆ బియ్యాన్ని మరొకరికి ఇచ్చి, డబ్బు ఇచ్చే సమయంలో

కొన్ని ఆరోపణలు వచ్చాయి. ఈ బియ్యమంతా మార్కెటులోకి వెళుతోందనే భావన వచ్చే విధంగా వారు (కాంగ్రెస్) ప్రచారం చేయడం చాలా దురదృష్టక రం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విధానంలో లోటుపాట్లు ఉంటే, సరి చేసుకోవాల్సింగా చెప్పాల్సిందిపోయి, ఈ రాష్ట్రానికి బియ్యం రాకుండా చేయాలని కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా వ్యవహరించారో ఒకసారి చూసుకోవాలి. పనికి ఆహారం పథకం క్రింద వచ్చే బియ్యాన్ని అపేయమని, రాష్ట్రానికి బియ్యం ఇవ్వ వద్దని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఏ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ వి.హనుమంతరావు గారు ఢిల్లీ వెళ్లి 14.8.02 న కేంద్ర మంత్రికి బియ్యం విడుదల చేయవద్దని, విడుదల చేస్తే తెలుగుదేశం పార్టీ వారు తినేస్తున్నారని వినతిపత్రాన్ని అందించారు. 10.6.2002న రోశయ్య గారు కేంద్ర పాలిత......

(అంతరాయం)

మీకు ఉత్తరాలు కావాలంటే ఇస్తాను. ఈనాడు పేపర్లో 14.8.02న హనుమంతరావు గారు వెళ్లి అక్కడ ధర్నా చేస్తామని అన్నారు.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- మీరు తిన్నది నిజం కాదా.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:- మీ నియోజకవర్గంలో మీ తల్లిగారు కూడా ఆ కార్యక్రమాలు చేయించారు. మీ ఎమ్.ఎల్.ఏ.లు, జడ్.పి.టి.సి.లు, ఎమ్.పి.టి.సి.లు అందరూ, తెలుగుదేశం వారు అన్ని నియోజకవర్గాల్లో ఎట్లా చేశారో మీ నియోజకవర్గాలో కూడా సేమ్ గానే చేశారు. ఒక ఇంఛ్ కూడా మారులేదు. మీ వారు బియ్యం అమ్మితే మా వారు బియ్యం అమ్మారేమో.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మీరు అధికారంలో ఉన్నారు. మాకు సంబంధించిన వారు తప్పు చేసి ఉంటే కేసులు పెట్టుకోవాల్సిన ఖర్మ మీది. కేసులు పెట్టడం కూడా చేత కాదా. చేయలేరా.

శ్రీ బుచ్చయ్య చౌదరి:- విజిలెన్స్ వారు పెట్టిన కేసుల గురించి ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. డాటా ఇవ్వమంటే ఇస్తాను. ఎవరెవరిపై చర్యలు తీసుకొంది, ఎవరెవర్ని సస్పెండ్ చేసింది ఆయన స్పష్టంగా చెప్పారు. ఏదైనా చిన్న చిన్న లోపాలు జరిగితే జరిగి ఉండవచ్చు. అందరి నియోజకవర్గాల్లో అన్ని పార్టీలు చేసినట్లే సేమ్ జరిగింది. బియ్యం మిల్స్‌కి అమ్మితే, కాంగ్రెస్ పార్టీ వారు అమ్మారు, తెలుగుదేశం వారు అమ్మితే అమ్మి ఉండవచ్చు. ఆ డబ్బుని కూలీలకు ఇచ్చి ఉండవచ్చు. టెక్నికల్‌గా ఉన్న ఇబ్బందిని గమనంలోకి తీసుకొని దానిని మీరు ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి ప్రయత్నం చేశారు మిత్రులారా, అంతకంటే వేరేమీ లేదు. రేపు పొరపాటున మీరు ముఖ్యమంత్రి అయినా ఒప్పుకొనే విధానం ఇదే. మీరు అవుతారో లేదో తెలియదు కానీ......

(అంతరాయం)

రేపంటే రేపు..... నిన్న ఒక ఐటమ్ చూశాను. రాజశేఖరరెడ్డి గారు 60వ ఏట రిటైరౌతానని అంటున్నారు. అందువల్ల ఆయన ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదు. 80వ ఏట వరకు రిటైరౌతానని ఆయన ప్రకటిస్తే అప్పటికి ఏమైనా అవకాశం వస్తుందేమో, ఎందుకంటే, మరో 20 సంవత్సరాలు తెలుగుదెశం పార్టీనే గ్యారెంటీగా అధికారంలోఉంటుంది. చంద్రబాబునాయుడు గారే ముఖ్యమంత్రి గా ఉంటారు. ఆయన తరువాత అవకాశం వస్తుందో ఏమో, అందుకని 80 సంవత్సరాలకు రిటైర్ అవుతానని నిర్ణయం మార్చుకోండి.

(అంతరాయం)

అప్పటికి మా పార్టీ వారే అధికారంలో ఉంటారు. చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి గార్లు మిత్రులు కనుక అప్పుడప్పుడూ

వేదాంతాలు చెపుతున్నారు. వైరాగ్యం పుట్టి ఒకవేళ చంద్రబాబునాయుడు నాకు పదవి వద్దంటే, మరలా ఈ ప్రక్కనుండే ఎవరో ఒకరు ముఖ్యమంత్రి గా వస్తారే కానీ, మీకు మాత్రం అవకాశం లేదు.

(అంతరాయం)

రేపంటే రేపు..... నిన్న ఒక ఐటమ్ చూశాను. రాజశేఖరరెడ్డి గారు 60వ ఏట రిటైరౌతానని అంటున్నారు. అందువల్ల ఆయన ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదు. 80వ ఏట వరకు రిటైరౌతానని ఆయన ప్రకటిస్తే అప్పటికి ఏమైనా అవకాశం వస్తుందేమో, ఎందుకంటే, మరో 20 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీనే గ్యారెంటీగా అధికారంలోఉంటుంది. చంద్రబాబునాయుడు గారే ముఖ్యమంత్రి గా ఉంటారు. ఆయన తరువాత అవకాశం వస్తుందో ఏమో, అందుకని 80 సంవత్సరాలకు రిటైర్ అవుతానని నిర్ణయం మార్చుకోండి. (అంతరాయం)

అప్పటికి మా పార్టీ వారే అధికారంలో ఉంటారు. చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి గార్లు మిత్రులు కనుక అప్పుడప్పుడూ వేదాంతాలు చెపుతున్నారు. వైరాగ్యం పుట్టి ఒకవేళ చంద్రబాబునాయుడు నాకు పదవి వద్దంటే, మరలా ఈ ప్రక్కనుండే ఎవరో ఒకరు ముఖ్యమంత్రి గా వస్తారే కానీ, మీకు మాత్రం అవకాశం లేదు.

రేపంటే రేపు..... నిన్న ఒక ఐటమ్ చూశాను. రాజశేఖరరెడ్డి గారు 60వ ఏట రిటైరౌతానని అంటున్నారు. అందువల్ల ఆయన ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదు. 80వ ఏట వరకు రిటైరౌతానని ఆయన ప్రకటిస్తే అప్పటికి ఏమైనా అవకాశం వస్తుందేమో, ఎందుకంటే, మరో 20 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీనే గ్యారెంటీగా అధికారంలోఉంటుంది. చంద్రబాబునాయుడు గారే ముఖ్యమంత్రి గా ఉంటారు. ఆయన తరువాత అవకాశం వస్తుందో ఏమో, అందుకని 80 సంవత్సరాలకు రిటైర్ అవుతానని నిర్ణయం మార్చుకోండి. (అంతరాయం)

అప్పటికి మా పార్టీ వారే అధికారంలో ఉంటారు. చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి గార్లు మిత్రులు కనుక అప్పుడప్పుడూ వేదాంతాలు చెపుతున్నారు. వైరాగ్యం పుట్టి ఒకవేళ చంద్రబాబునాయుడు నాకు పదవి వద్దంటే, మరలా ఈ ప్రక్కనుండే ఎవరో ఒకరు ముఖ్యమంత్రి గా వస్తారే కానీ, మీకు మాత్రం అవకాశం లేదు.

(అంతరాయం)

అప్పటికి మా పార్టీ వారే అధికారంలో ఉంటారు. చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి గార్లు మిత్రులు కనుక అప్పుడప్పుడూ వేదాంతాలు చెపుతున్నారు. వైరాగ్యం పుట్టి ఒకవేళ చంద్రబాబునాయుడు నాకు పదవి వద్దంటే, మరలా ఈ ప్రక్కనుండే ఎవరో ఒకరు ముఖ్యమంత్రి గా వస్తారే కానీ, మీకు మాత్రం అవకాశం లేదు.

అప్పటికి మా పార్టీ వారే అధికారంలో ఉంటారు. చంద్రబాబునాయుడు, రాజశేఖరరెడ్డి గార్లు మిత్రులు కనుక అప్పుడప్పుడూ వేదాంతాలు చెపుతున్నారు. వైరాగ్యం పుట్టి ఒకవేళ చంద్రబాబునాయుడు నాకు పదవి వద్దంటే, మరలా ఈ ప్రక్కనుండే ఎవరో ఒకరు ముఖ్యమంత్రి గా వస్తారే కానీ, మీకు మాత్రం అవకాశం లేదు.

హనుమంతరావు గారు స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్రానికి రిప్రజంటేషన్ ఇచ్చారు. 5.8.02న ఆహార శాఖ మంత్రి ఇంటి ముందు ఆంధ్రప్రదేశ్‌కి ఈ బియ్యం అందించడాన్ని ఆపుతారా లేదా అని ధర్నా చేశారు. ఈ రాష్ట్రం కరువు కాటకాలతో ఉంటే, పేదరికంతో కొట్టుమిట్టాడుతుంటే, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే, వచ్చిన బియ్యాన్ని సక్రమంగా ఉపయోగించుకొనె ప్రయత్నం చేయాలి. అంతే కానీ, ఈ విధంగా వారు చేయడం సరైన పద్ధతి కాదు. రోశయ్య గారు చాలా సినియర్ నాయకుడు. ఒకప్పుడు కరెంటు ఇవ్వలేక ఉరితాడును శాసనసభకి తెచ్చుకొన్నాడు. ఆయనకు ఆ చరిత్ర ఉంది. 10.6.02న కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులందరికి ఉత్తరాలు వ్రాశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇన్ని లక్షల టన్నులు చంద్రబాబునాయుడు తీసుకువెళ్లి పనులు చేయిస్తుంటే మీరు నిద్రపోతున్నారా, ఏమి చేస్తున్నారని అశోక్ గెహ్లాట్ గార్కి, చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి గార్కి లేఖలు వ్రాశారు.

ఆ తరువాత మన రాష్ట్రానికి కష్టాలు ప్రారంభమయ్యాయి. మన రాష్ట్రానికి ఇస్తామన్న లక్షలాది టన్నుల బియ్యాన్ని ఆపేశారు. రాజస్థాన్‌కి 20 లక్షల టన్నులు, చత్తీస్‌ఘడ్‌కి మరో కొన్ని లక్షల టన్నులు ఇచ్చారు. మన రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ఉపయోగపడే బియ్యాన్ని రానీయకుండా చేసిన ఘనమైన ఘనత కాంగ్రెస్ పార్టీది. ఆ పాపం మీదే అని చెప్పడానికి నేను వెనకాడడం లేదు. ఇటువంటి విధానాలు పాటించడం మంచిది కాదు.

(అంతరాయం)

మీరు మంచిని మంచిగా చెప్పండి, చెడు ఏమైనా ఉంటే మంచి చెడులను చెప్పినప్పుడు చెడుని ఖండిద్దాం. కానీ ఈ విధంగా వారు చేయడం సరైన పద్ధతి కాదని తెలియజేస్తున్నాను. వాస్తవాలు వినడానికి మీకు కష్టమౌతోందా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

ఈ ప్రభుత్వం సమర్ధవంతమైన నాయకత్వం క్రింద, రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని అన్ని రంగాల్లో, ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని, పేదరికాన్ని తొలగించాలని ముందుకు వెళుతోంది. పేదరికాన్ని తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల ఆల్ ఇండియా లెవల్లో 1999-00 సంవత్సరంలో ఆల్ ఇండియా రేటు 27.9% అయితే, గుజరాత్ తక్కువ అనుకొంటే 13.17శాతం, కర్నాటకలో 17.35శాతం, మహారాష్ట్రలో 23.72శాతం, తమిళనాడులో 20.55శాతం, ఆంధ్ర ప్రదేశ్‌లో పేదల సంఖ్య 11.5 శాతానికి తగ్గింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు సామాన్యపేద ప్రజానీకానికి అందాయి కనుకనే పేదరికం తొలగింది. ఈ రోజు తీసుకొన్న చర్యలు రాబోయే కాలంలో సత్ఫలితాలు ఇచ్చి వారందర్నీ ముందుకు తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు వెళుతోంది. నేను కోరేది ఒక్కటే. ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయడానికి గాను అందరం కలిసి కృషి చేద్దాం. మీ స్వార్థం కోసం మీ అవసరాల కోసం రాష్ట్రాన్ని చిన్నాభిన్నమయ్యేట్లు ప్రవర్తించడం సరైంది కాదు. రాష్ట్రాన్ని సమగ్రంగా ముందుకు తీసకువెళ్లడానికి ఎందరో మహానుభావులు కృషి చేశారు. రాష్ట్రాన్ని ఐక్యవేదికగా మలచడానికి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. కనుక, ఈ రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన పంథాలో ముందుకు వెళుతోంది. భారత దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రం ఈ-గవర్నెన్స్‌లో లేక ఆర్థిక పురోగతి విషయంలో తీసుకొన్న నిర్ణయాల విషయంలో కొంత మంది పెద్దలు ఏ విధంగా స్పందించారో మనవి చేస్తాను.

రాష్ట్ర ఆర్థికవ్యవస్థ పునర్నిర్మాణానికి మీ ప్రభుత్వం తీసుకొంటున్న చారిత్రాత్మక నిర్ణయాలకి మిమ్మల్ని అభినందిస్తున్నాను. -- జేమ్స్ డి. వొల్ఫెన్‌సన్.
మ.1.30

రాష్ట్ర ఆర్థికవ్యవస్థ పునర్నిర్మాణానికి మీ ప్రభుత్వం తీసుకొంటున్న చారిత్రాత్మక నిర్ణయాలకి మిమ్మల్ని అభినందిస్తున్నాను. -- జేమ్స్ డి. వొల్ఫెన్‌సన్.
మ.1.30

ఆ గొప్ప మార్గదర్శక స్ఫూర్తికి నా ప్రతి సమావేశంలోను మరీ ముగ్ధుడనౌతుంటాను -- ఎస్.ఐ.గూచ్, హై కమిషనర్, కెనడా.

ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించడం రాష్ట్రాభివృద్ధికి ఏ విధంగా దోహదం చేయగలదో చూడటం అబ్బురపరచింది -- మైఖేల్ జే.సినన్, కన్సల్ జనరల్, యునైటెడ్ స్టేట్స్.

ఆంధ్రప్రదేశ్ ఆమోదనీయం, కాబట్టి మన లిస్టులో ప్రథమ స్థానంలో చేర్చమని మా వాళ్లకు చెప్పాను -- బిల్ గేట్స్, ఛైర్మన్ అండ్ సి.ఇ. మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్.

మీ అనూహ్యమైన రాజకీయ అనుభవం, యువచైతన్యం, మార్గదర్శకత్వం పట్ల పూర్తి అవగాహనపై మేము ఆకర్షితులమైనాము. దీని ద్వారా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాక ఇండియాకి కూడా మార్గదర్శకులౌతారు -- యు.జి.కి. కాకు, కన్సల్ జనరల్, జపాన్.

గతంలో చాలామంది భారతీయ రాజకీయవేత్తలను కలుసుకున్నాను కాని, ఆచరణాత్మకమైన, దృఢమైన, పారదర్శక కార్యక్రమాలను కలిగిన మీలాంటి వారిని కలుసుకోవడం నూతనోత్తేజం – కెన్నెత్ బేకర్, మెంబర్, హౌస్ ఆఫ్ లార్డ్స్, యు.కె.

మీ రాజకీయానుభవం, చతురత, నిర్వహణ పరిజ్ఞానం, మీ లక్ష్య సాధనకు దోహదపడతాయి. భారత జాతికి మార్గదర్శకులుగానే కాక మిత్ర దేశాల స్నేహసంబంధాలకు దోహదపడే సమర్థవంతమైన భారత ప్రధానమంత్రి కాగల నేతని మీలో చూస్తున్నాం -- రవి కరుణనాయకే. మెంబర్ ఆఫ్ పార్లమెంట్, శ్రీలంక.

ఇలా ఈ రాష్ట్రం యొక్క విజన్‌ని ఈ రాష్ట్రం యొక్క దృక్పథాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్నారు కనకనే వారిలా చెప్పారు. ఈ ఇతరదేశస్థులు ఏ సన్మానాలు చేస్తేనో, సంబరాలు చేస్తేనో చెప్పేవారు కారు. నేను కోరేది ఒక్కటే. ఈ రాష్ట్రంలో సమస్యలు లేవని కాదు. ప్రాంతీయ వాదాలను రెచ్చగొట్టడం సరైనది కాదు. ఎక్కడి కక్కడ అసంతృప్తులను రెచ్చగొట్టి, తాత్కాలికంగా పబ్బం గడుపు కోవచ్చేమో గాని, తర్వాత ప్రజలు నిజం గ్రహిస్తారు. ఆ తర్వాత తిరస్కరిస్తారు. మీరు అనవసరమైన ఉచిత విద్యుత్తు లాంటివి, ఉచిత తిరుక్షవరం లాంటివి వాగ్దానం చేయవద్దని మనవి చేస్తున్నాను. మీ వల్ల కాదు. ఇతర రాష్ట్రాలనుంచి నేర్చుకోండి. మధ్యప్రదేశ్, కర్ణాటక ల నుంచి నేర్చుకోండి. మనకంటే ముందు ఎన్నికలు రాబోయే కొన్ని రాష్ట్రాలలో గుణపాఠాలు చూద్దురు గాని. మహరాష్ట్రలో కాంగ్రెసు పాలిత రాష్ట్రాలలో చూసి, ఒకసారి మీ విజన్‌ను మార్చుకోవాలని మనవి చేస్తూ, మరొకసారి గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశం కల్పించిన రాష్ట్ర నేత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ రాష్ట్రం ప్రగతి పంథాలో ముందుకుసాగుతుందని, ఎట్టి పరిస్థితులలో ఈ వేగాన్ని ఆపలేరని, కష్టాలు తీరతాయని, ఈ కరువు శాశ్వతం కాదని, మనోధైర్యంతో శక్తియుతంగా ప్రజలతో కలిసికట్టుగా ముందుకు సాగి ఈ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు పోతుందని తెలియజేస్తూ అందరి వద్ద సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN : The House is adjourned to meet at 8.30 AM tomorrow.

(Then the House adjourned at 1.33 PM to meet again at 8.30 AM on, Thursday, the 20th Feb.2003.)